ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 01-04-2024 | సంపుటి: 17 | సంచిక: 22 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ శోభకృతు నామ సంవత్సరం, ఉత్తరాయనం, వసంత ఋతువు, మాఘ బహుళ షష్టి శుక్రవారము మొదలు ఫాల్గుణ బహుళ షష్టి ఆదివారము వరకు ఇంథలి తిథులు, నక్షత్రముల అంత్యములు, వర్జ్యం ఆద్యంతములను గంటలు, నిమిషములలో తెలుపును (శాలివాహన శకం 1945 , విక్రమ శకం 2080).

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## పెరిగిన టోల్ ఫీజులు.. నేటినుంచి అమల్లోకి



వాహనదారులకు బిగ్ షాక్ తగిలింది. నేటినుంచి టోల్ ప్లాజా ఫీజులు పెరగనున్నాయి. ఈ మేరకు రోడ్డు విస్తరణ కాంట్రాక్ట్ సంస్థ జీఎమ్మార్ ప్రకటించింది. ఈ క్రమంలో హైదరాబాద్-విజయవాడ నేషనల్ హైవే నెం. 65 లోని మిగతా 2లో..

## తెలంగాణలో పార్లమెంట్ స్థానాలకు కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌ల నియామకం



వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా టీ-కాంగ్రెస్ కసరత్తు మొదలుపెట్టింది. రాష్ట్రం లోని 17 ఎంపీ స్థానాల్లోనూ విజయకేతనం ఎగురవేస్తామని రాష్ట్ర అధికార పార్టీ ధీమా వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రం లోని మొత్తం 17 పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జ్‌లును ఏఐసీసీ నియమించింది. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల మిగతా 2లో..



## లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ

# మ్యాచ్ ఫిక్సింగ్..

## మ్యాచ్ ఫిక్సింగ్ లేకుండా 400 సీట్లు సాధ్యమా..?

ధనిక మిత్రులతో కలిసి మోదీ నిర్ణయం

బీజేపీపై రాహుల్ గాంధీ ఆరోపణలు

దేశంలో బీజేపీ నియంత పాలన

బీజేపీ ఆరెస్సెస్ విషం లాంటివి

బీజేపీకి ఓటు వేస్తే ప్రాణలమీదకి తెచ్చుకున్నట్లే

మల్లికార్జున ఖర్గే ఘాటు వ్యాఖ్యలు

### కేజ్రీవాల్ అరెస్ట్ కు నిరసనగా కూటమి ర్యాలీ



ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ కు నిరసనగా విపక్ష ఇండియా కూటమి మెగా ర్యాలీని నిర్వహించింది. బీజేపీ, దాని మాతృ సంస్థ ఆరెస్సెస్ పై కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఘాటు వ్యాఖ్యలు చేశారు. దేశంలో బీజేపీ నియంత పాలన కొనసాగిస్తోందన్నారు. బీజేపీ ఆరెస్సెస్ విషం లాంటివని.. దాన్ని రుచి చేస్తే చచ్చిపోతారని ప్రజలను హెచ్చరించారు. అలాంటి బీజేపీకి ఓటు వేస్తే ప్రాణలమీదకి తెచ్చుకున్నట్లే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, కాంగ్రెస్ కీలక నేత రాహుల్ గాంధీ, మహారాష్ట్ర మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే, శివసేన ఎంపీ సంజయ్ రౌత్, ఎన్ సీపీ చీఫ్ శరద్ పవార్ వంటి కీలక నేతలు ఈ 'లోక్‌తంత్ర బచావో ర్యాలీ'లో పాల్గొన్నారు. వీరితో పాటుగా కేజ్రీవాల్ సతీమణి సునీతా కేజ్రీవాల్ సహా భారత కూటమికి చెందిన నేతలంతా పాల్గొన్నారు. ఈ మెగా ర్యాలీలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే మండిపడ్డారు. రాంలీలా మైదానంలో మాట్లాడిన ఆయన భిన్నత్వంలో భిన్నత్వంలో ఏకత్వానికి మిగతా 12లో..

కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పలు విమర్శలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజకీయాలు చేసే సమయం ఉందికానీ.. రైతులకు రైతు బంధు వేసే తీరక లేదని మండిపడ్డారు. కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వం సెట్ కావడానికి కాస్త సమయం ఇచ్చామని.. ప్రస్తుతం 4 నెలల సమయం అయినందునే ప్రశ్నిస్తున్నామని అన్నారు.



## కాంగ్రెస్ పార్టీ వొచ్చే..

# కరువు తెచ్చే..

### ఏమి చేయాలే ఎట్ల బతుకాలే

మీ హయాంలో పదేండ్ల కాలం బంగారమొలే బతికినం..

మా జీవితాలు ఇట్లయితాయనీ ఎన్నడూ అనుకోలే

కెసిఆర్ ముందు గోడు వెళ్ళబోసుకున్న రైతులు

నీళ్లు లేక ఎండిపోయిన పొలాలను పరిశీలించిన కేసీఆర్

అధైర్య పడొద్దు.. బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

రైతులకు భరోసా కల్పించిన మాజీ సీఎం

రైతుల కోసం సర్కారుపై యుద్ధం

110 రోజుల్లోనే ఇంత దుర్భరమైన పరిస్థితి

రైతులకు పంట నష్టపరిహారం అందించాలి

పరిహారం అందే వరకు బీఆర్ఎస్ విశ్రమించేదిలేదు

ప్రతి ఎకరాకు రూ.25 వేల నష్టపరిహారం ఇవ్వాల్సిందే

కాంగ్రెస్ ప్రభుత్వంపై కేసీఆర్ విమర్శలు

### జనగామ,సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో కేసీఆర్ పొలంబాట

జనగామ,సూర్యాపేట, నల్గొండ, తుంగతుర్తి మార్చి 31 (ప్రజా జ్యోతి)

బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రజాక్షేత్రంలోకి వచ్చారు. దేశానికి పట్టేడన్నం పెట్టే అన్నదాతకు అండగా నిలిచేందుకు నడుంబిగించారు. నీళ్లు లేక పంటలు ఎండిపోయి రైతుల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రైతన్నకు బాసటగా నిలిచేందుకు కాంగ్రెస్ పాలనలో అన్నదాతలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకు కేసీఆర్ నేరుగా రైతుల వద్దకే వచ్చారు. ఇందులో భాగంగా మిగతా 2లో..

## అద్వానీకి భారతరత్న ప్రదానం..

### ఇంటికి వెళ్లి అందించిన రాష్ట్రపతి ముర్ము

బీజేపీ సీనియర్ నేత, మాజీ డిప్యూటీ పీఎం ఎల్ కే అద్వానీకి భారత రత్న అవార్డును రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రదానం చేశారు. ఆయన ఇంటికి వెళ్లి ఈ పురస్కారం అందించారు. ఎల్‌కే అద్వాణీ 1927 నవంబర్ 8న కరాచీలో జన్మించారు. ఆయన 14 ఏళ్ల వయస్సులో ఆర్ఎస్ఎస్‌లో చేరారు. 20 ఏళ్ల వయస్సులో ఆర్ఎస్ఎస్ కరాచీ వింగ్ కార్యదర్శిగా వ్యవహరించారు. ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉన్న మిగతా 2లో..



## కాంగ్రెస్‌కు ఐటీ మరో నోటీసు..

### రూ. 1,745 కోట్లు కట్టాలని సమన్లు

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. ఎన్డీఏ కూటమిని ఓడించేందుకు ఇండియా కూటమి వ్యూహాలు రచిస్తోంది. ఈ తరుణంలో కాంగ్రెస్ పార్టీని బీజేపీ ప్రభుత్వం కష్టాల ఊబిలోకి నెట్టేలా చేస్తోంది. కాంగ్రెస్ పార్టీకి తాజాగా ఐటీ శాఖ మరోసారి నోటీసులు జారీ చేసింది. 1,745 కోట్లు కట్టాలని సూచిస్తూ మరోసారి సమన్లు జారీ చేయడం హాట్ మిగతా 12లో..

## హస్తం పార్టీలో చేరిన

# కడియం

### దీపాదాస్ మున్షీ, సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో చేరిక

తెలంగాణలోని బీఆర్ఎస్ నుంచి వలసలు కంటిన్యూ అవుతున్నాయి. రోజుకో నేత అధికార కాంగ్రెస్‌లోకి చేరిపోతున్నారు. తాజాగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదివారం ఉదయం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో ఆయన పార్టీ కండువాను కప్పుకున్నారు. కడియం శ్రీహరితోపాటు ఆయన కూతురు కావ్య కూడా ఉన్నారు. రీసెంట్‌గా కావ్యకు బీఆర్ఎస్ నుంచి వరంగల్ లోక్‌సభ టికెట్ ఇచ్చింది. అయితే తెలంగాణలో మారుతున్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఆ పార్టీ కష్టమనే భావనకు వచ్చేశారు ఎమ్మెల్యే కడియం శ్రీహరి. ఈ విషయమై కాంగ్రెస్ పెద్దలతో పలుమార్లు మంతనాలు జరిపారు. అటు స్టేషన్ ఘన్‌పూర్ వెళ్లి కార్యకర్తలతో పలుమార్లు భేటీ మిగతా 12లో..



## అమెరికా నుంచి వస్తున్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ..!

### ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు వేగవంతం

తెలంగాణలో సంచలనంగా మారిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు వేగంగా జరుగుతోంది. ఈ కేసులో స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో.. ఎస్ఐబీ మిగతా 12లో..

## ఖమ్మం జిల్లాలో పోడు భూముల

# వివాదం..

### పోలీసులపై కర్రలతో దాడి

పోడు భూముల వివాదంలో పోలీసులని ఉరికిచ్చి కొట్టిన ఘటన ఖమ్మం జిల్లాలో జరిగింది. సత్తుపల్లి మండలం బుగ్గపాడు గ్రామ శివారు లోని చంద్రాయపాలెం గ్రామంలో పోడు భూముల వ్యవహారంలో అక్కడ ఉన్న రెండు గిరిజన వర్గాల మధ్య వివాదం నెలకొంది. ఈ నేపథ్యంలో గిరిజనుల మధ్య జరుగుతున్న ఘర్షణను ఆపేందుకు సత్తుపల్లి నుంచి పోలీసులు చేరుకున్నారు. మిగతా 2లో..

## నేడు రైతు సమస్యలపై బండి సంజయ్ దీక్ష

### రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై 'రైతు దీక్ష'

రైతుల కోసం బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ మరోమారు జంగ్ సైరన్ మోగించారు. అకాల వర్షాలతో పంట నష్టపోయినా ఇప్పటి వరకు రైతులకు పరిహారం అందించకపోవడం, ప్రభుత్వ వైఫల్యంవల్ల సాగు నీరందక పంటలు ఎండిపోతున్నా పట్టించుకోకపోవడం%ా% పంటల బీమా పథకాన్ని అమలు చేయకపోవడం, ఎన్నికల్లో రైతులకిచ్చిన ఏ ఒక్క హామీలని ఇప్పటి వరకు అమలు చేయని నేపథ్యంలో 'రైతు దీక్ష' పేరుతో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు సిద్ధమయ్యారు. అందులో మిగతా 12లో..



# జైన్‌చర్చ్‌లో ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు



**రామకృష్ణాపూర్, మార్చి 31, ప్రజా జ్యోతి** రామకృష్ణాపూర్ పట్టణంలోని జైన్ చర్చ్ ఇండియా మిషన్ సంఘంలో ఈస్టర్ పండుగను చర్చి సెక్రటరీ జి దేవయ్య ఆద్వర్యంలో ఆదివారం ఘనంగా జరుపుకొన్నారు. ఉదయకాలం ప్రారంభమైన ఆరాధన స్థానిక సంఘ కాపరి రవి రఘుయేల్ దైవ ఆరాధన చేస్తూ, ప్రజల పాపాల నుంచి విముక్తి కలిగించడం కోసం యేసు ప్రభువు శిలువ వేయబడ్డాడని, ఆరోజుని గుడ్ ఫ్రైడేగా జరుపుకుంటారని తెలిపారు.మూడో రోజున తాను సమాధి నుంచి పునరుత్థానుడిగా తిరిగి వస్తానని చెప్పి యేసు తిరిగి లేచిన రోజును ఈస్టర్ గా ఆదివారం రోజున జరుపుకుంటారని అన్నారు. సంఘ సభ్యులు అంత చర్చిలో తమ తమ పాపాలను క్షమించమని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. మృత్యువుని జయించిన యేసుని కొనియాడుతూ స్తుతి గీతాలు ఆలపించి, పిల్లలు పెద్దవారు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చర్చి ట్రెజరర్ ఎం సంతోష్ కుమార్, కమిటీ సభ్యులు జి దావీద్, ఆర్ కరుణాకర్, వి ప్రవీణ్ కుమార్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా ఈస్టర్ వేడుకలు







**మందమర్రి , మార్చి 31(ప్రజాజ్యోతి)** మందమర్రి పట్టణంలోని ఆయా చర్చిల్లో ఈస్టర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈస్టర్ డే సందర్భంగా బేతెస్ద మినిస్ట్రీస్ మందమర్రి పాస్టర్ జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సంఘంలో ఉన్న విశ్వాసులందరితో కలిసి మందమర్రి పట్టణ పుర వీధుల్లో ర్యాలీగా వెళ్లి ఈస్టర్ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ దేవుని స్తుతించారు. ఈ సందర్భంగా పాస్టర్ జయపాల్ రెడ్డి మాట్లాడుతూ.. యేసుక్రీస్తు సమాది నుంచి లేచి వచ్చిన శుభ వేళనే ఈస్టర్ పండుగగా జరుపుకుంటున్నామని, ఇది విశ్వాస పండుగ అని అన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేసి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కోసం ఐక్యంగా కృషి చేద్దాం

### – టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు దేగ సత్యం



**రామకృష్ణాపూర్, మార్చి 31, ( ప్రజా జ్యోతి ):** మంచిర్యాల జిల్లాలోని జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి టియుడబ్ల్యూజే (ఐ జె యు) అందర్నీ కలుపుకొని ఐక్యంగా పోరాటం చేస్తుందని మంచిర్యాల యూనియన్ జిల్లా అధ్యక్షుడు దేగ సత్యం అన్నారు. స్థానిక శ్రీహర్ష డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన జిల్లా యూనియన్ ద్వితీయ కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ, జిల్లాలో యూనియన్ పరంగా అనేక సమస్యలు పరిష్కారానికి జర్నలిస్టుల కోసం ఎప్పటికప్పుడు పనిచేస్తున్నట్లు వివరించారు. రానున్న విద్యా సంవత్సరంలో జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల విషయంలో అధికారులతో సంప్రదించి రాయితీ కోసం కృషి చేయడం జరుగుతుందని అన్నారు.అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి పింగళి సంపత్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, ఇళ్లస్థలాల విషయంలో రాష్ట్ర కార్యవర్గం పిలుపుమేరకు ప్రత్యేక కార్యాచారణ చేపట్టి సాధించుకునే దిశగా ప్రయత్నం చేయడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా జన్నారం ప్రాంత ఉపాధ్యక్షునిగా నరసయ్య, చెన్నూరు ప్రాంత ఉపాధ్యక్షుడిగా మధునయ్య దండేపల్లి ప్రాంత సంయుక్త కార్యదర్శిగా ఎనగందుల సత్యంలను సభ్యుల నిర్ణయం మేరకు నియమించడమైనదని తెలిపారు.ఈ సమావేశంలో యూనియన్ జిల్లా కోశాధికారి కెశెట్టి వంశీకృష్ణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రూపిరెడ్డి ప్రకాష్ రెడ్డి, ఎలెక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు బిజ్జురి శ్రీనివాస్, వివిధ ఏరియాల జిల్లా ఉపాధ్యక్షులు టి.రవిరాజ్, మద్దెల సంజీవ్, రాజేష్, సంయుక్త కార్యదర్శులు, కార్యనిర్వాహక కార్యదర్శులు, ఈసీ మెంబర్లు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి డాక్టర్ ఈసవేని మనోజ్ యాదవ్ రాజీనామా



**నిర్మల్ మార్చి 31( ప్రజా జ్యోతి )** నిర్మల్ పట్టణానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు డాక్టర్ ఈసవేని మనోజ్ యాదవ్ ఆదివారం ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని విద్యార్థులతో అనేక కార్యక్రమాలు చేపట్టి తెలంగాణ ఏర్పాటు లో క్రియాశీల పాత్ర పోషించిన తనను బి ఆర్ ఎస్ పార్టీ తగు విధంగా గుర్తించనందున బి ఆర్ ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు డాక్టర్ ఈసవేని మనోజ్ యాదవ్ గారు ఒక ప్రకటనలో తెలిపారు.

## టోల్ ప్లాజా కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

### – సిఐటియు జిల్లా కార్యదర్శి అన్నమోల్లా కిరణ్



**నేరడిగొండ మార్చి 31 (ప్రజా జ్యోతి):** రోల్ మామడ టోల్ ప్లాజా లో పనిచేస్తున్న కార్మికుల జనరల్ బాడీ సమావేశాన్ని ఆదివారం సిఐటియు కార్యాలయంలో నిర్వహించారని నక్క లక్ష్మణ్ పేర్కొన్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి అన్నమూళ్ళ కిరణ్ కుమార్ హాజరై మాట్లాడుతూ టోల్ ప్లాజా లో పనిచేస్తున్న కార్మికులను కేంద్ర ప్రభుత్వం వెంటనే నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఉద్యోగుల గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, కార్మికులను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాకే టి ఓ టి (టోల్ ఆపరేటర్ ట్రాన్స్ఫర్) పద్ధతిని అమలు చేయాలని సిబ్బందికి కనీస వేతనాలు 26000 వేలు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు, టోల్ ప్లాజా కార్మికుల మాసభలను ఏప్రిల్ 8న నిర్వహించినట్లు ఈ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దర్శనాల మల్లేష్ టోల్ ప్లాజా యూనియన్ అధ్యక్షులు నక్క లక్ష్మణ్,నాయకులు పవర్ జితేందర్, గోవన్ సింగ్, ఎస్కే హమ్మద్,చంద్రశేఖర్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు

## ఏసుక్రీస్తు పునరుద్ధరణ పొందిన పవిత్రమైన రోజు 'ఈస్టర్: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, మార్చి 31, (ప్రజాజ్యోతి):** ఏసుక్రీస్తు పునరుద్ధరణ పొందిన పవిత్రమైన రోజు 'ఈస్టర్' పండుగ అని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన , గౌతంనగర్ డివి జన్ పరిధిలోని హిల్ టాప్ కాలనీలో గల బాప్టిస్ట్ చర్చి తుకారాంగేట్, కార్మెల్ హిల్ టాప్ బాప్టిస్ట్ చర్చిలలో ఈస్టర్ పండుగ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా పేదలకు దుస్తులు పంపి ణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏసు క్రీస్తు బోధనలు అను సరణీయమన్నారు. క్రైస్తవ సోదర సోదరీ మణులకు ఈస్టర్ పండు గ శు భాకాంక్షలు తెలిపా రు. మల్కాజిగిరి లోక్ సభ బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి మాట్లా డుతూ..శాంతి, సామర స్యతకు ప్రతీకగా క్రైస్తవ సోదరుల సేవలు ఉంటా యని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన క్రైస్తవులకి ఈస్టర్ పండు గ శు భాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, చర్చ్ చైర్మన్ రాబిన్ బోస్ , స్పీకర్ సంపత్ కుమార్, పాస్టర్ పూర్ణ చందర్, లియో నార్డ్, క్రైస్తవ సోదరి సోద రులు, బిఆర్ఎస్ నాయ కులు, కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరిలో కాంగ్రెస్ అభ్యర్థిని పట్నం సునీత మహేందర్ రెడ్డి విజయంఖాయం

### – మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు








**మౌలాలి, మార్చి 31(ప్రజా జ్యోతి):** మల్కాజిగిరి పార్లమెంటు నియోజక వర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి విజయం ఖాయమని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంప ల్లి హన్మంతరావు ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆది వారం ఆయన, కాంగ్రెస్ మల్కాజిగిరి లోక్ సభ అభ్యర్థిని పట్నం సునీత మహేందర్ రెడ్డి తో కలిసి మౌలాలి డివిజన్ పరిధి లోని సాయినాథాపురం ఆఫీసర్స్ కాలనీలో మార్నింగ్ వాకర్స్ తో ఏర్పాటు చేసిన పరిచయ కార్యక్రమంలోపాల్గొన్నారు. ఈ సందర్భంగా మైనం పల్లి మాట్లాడుతూ... మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పట్నం సునీత మహేందర్ రెడ్డి సుధీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వారని, పాత రంగారెడ్డి జిల్లాలో జిల్లా జడ్పీ చైర్మన్ గా పని చేశారని చెప్పారు. మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రాంతాలకు ఆమె సుపరిచితురాలని, అన్ని నియోజవర్గాలలో ఆమెకు వెన్నుదన్నుగా నిలిచే ప్రజ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికంగాఉన్నారని తెలిపారు., రంగారెడ్డి జిల్లా జెడ్పీ చైర్మన్ గా ఉన్న రోజుల్లో జిల్లాలో ఎన్నో అభివృద్ధి పనులు చేశారని, ప్రజల సమస్యలను పరిష్కరిం చారని తెలిపారు. ప్రజల తో సత్సంబంధాలు, రాజకీయ అనుభవం, నియోజకవర్గాలలో స్థానిక సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న ఆమె, మల్కాజిగిరి లో గెలుపు నల్లేరుపై నడక లాంటిద న్నారు. కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను, రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజయవంతంగా అమలు చేస్తున్నారని చెప్పారు. ఇవన్నీ గమనించి అభి వృద్ధి, సంక్షేమ పథకాలు అమలు కోసం సీఎం రేవం త్ రెడ్డికి మద్దతునిస్తూ ఆయన సిట్టింగ్ స్థానమైన మల్కాజిగిరిని మరో మారు కాంగ్రెస్ పార్టీ కైవ సం చేసుకునేందుకు చేతి గుర్తు కు ఓటు వేసి,మరో మారు మల్కాజిగిరి లో కాంగ్రెస్ ను భారీ మెజారిటీతో గెలిపించి సీఎంకు బహుమానం ఇవ్వాలని కోరారు.కాంగ్రెస్ మల్కాజిగిరి అభ్యర్థిని పట్నం సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెం టీ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి అమలు చేసి చూపించారన్నారు. అర్హు లైన ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు ఎక్కువగా అరు పథకాల ద్వారా లబ్ది చేకూరుతుందని తెలిపా రు. మల్కాజిగిరి నియోజ కవర్గంలోని అందరూ చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే మీకు అందు బాటులో ఉండి మీ సమ స్యలను పరిష్కారం చేస్తా నని తెలిపారు.అనంతరం శ్రీజా హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాయినాథా పురం బస్ స్టాప్ దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన 'ఉచిత బట్టర్ మిల్క్ క్యాంపు' ను మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హన్మంతరావు ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, మౌలాలి డివిజ న్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్, సీనియర్ నాయకులు ఎస్ఆర్ ప్రసా ద్, జీఎన్ వీ సతీష్ కుమా ర్, పిట్టల శ్రీనివాస్, పిట్టల నాగ రాజు, ఫారుక్, సలీ మ్, బాబు, సత్యనారా యణ, సంపత్ రావు, ధరణికుమార్, చుంకు శ్రీనివా స్,వంశీ మోహన్, లోహిత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నిర్వాహకులు సూర్య,మూర్తి, భారతి, జానకి, శ్రీకర్, రమ, శాస్త్రీ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఉద్యమ కారుడిని ఎదుర్కోలేకనే బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు అభ్యర్థులను మార్చాయి: ఈటల రాజేందర్



**మౌలాలి, మార్చి 31, (ప్రజాజ్యోతి):** తెలంగాణ ఉద్యమ నాయకుడినైన తనను ఎదుర్కొనే సత్తా లేకనే బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ లు పదే పదే తమ అభ్యర్థులను మార్చా యని, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గంలో బీజేపీ పార్టీ భారీ మెజారిటీతో గెలవబో తుందని ఆ పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్ ఆశా భావం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన మౌలా లి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ తో కలిసి డివి జన్ పరిధిలోని గీతనగర్ పార్క్ లో మార్నింగ్ వాకర్స్ తో సమావేశమై నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మల్కాజిగిరి లో బీఆర్ ఎస్ వాళ్లు ముగ్గురు అభ్యర్థులను మార్చారు, కాంగ్రెస్ పార్టీ వాళ్లు కూడా ముగ్గురు, నలుగురు అభ్యర్థుల్ని మార్చారు. కేసీఆర్ కి నా మీద కోపం ఉంది.. నీకే ముందని రేవంత్ ని అడి గాను. కాంగ్రెస్ పార్టీ వాళ్ల కి ఈటల రాజేందర్ గెలిస్తే మెడమీద కత్తి ఉన్నట్టే అనుకుంటున్నారు.బీఆర్ ఎస్ వాళ్లు ఏమో, మేము ఎలాగో పోతున్నాం.. బిజెపి ప్రతిపక్ష హోదాకు వస్తే మనల్ని మింగేస్తది, వాళ్లే మళ్లీ అధికారంలోకి వస్తారనుకుంటుంది.ఇద్దరు కలిసి నన్ను తొక్కాల ని ప్రయత్నం చేస్తున్నార ని తెలిపారు. దీనిని కాపా డగలిగే శక్తి మల్కాజిగిరి ప్రజలకు ఉన్నది తప్ప, నాకు ఆ ఆస్కారం లేదన్నారు. ప్రపంచంలో చరిత్ర నిర్మాతలు ప్రజలేనని,ప్రజాస్వామ్య దేశంలో ఎవర్ని ఎన్ను కోవాలో నిర్ణయించే సత్తా వారికే ఉందన్నారు. ఇప్పుడున్న క్రైటీరియాలో ఎట్లా సంపాదించాలో తెలి యదు కానీ, సంపాదిం చాలి, ఖర్చు పెట్టాలి, మళ్ళీ సంపాదించాలి ఇది నేటి రాజకీయమన్నారు. ఊర్లలో సర్పంచిని చేయా లన్న, ఎంపీపీని చేయాల న్న నీ దగ్గర ఎన్ని కోట్లు డబ్బులు ఉన్నాయని అడుగుతున్నారు.. ఆత్మ గౌరవాన్ని వెల కట్టే దుస్థితి ఈ దేశంలో వచ్చిందన్నారు. సాడ్ పార్ట్ ఆఫ్ డెమోక్రసీ, పైసలు ఉంటేనే ఎమ్మెల్యే, కార్పొరేటర్, ఎంపీగా గెలిచే దుస్థితి నెలకొం దన్నారు. పదవి అమ్మ నాన్న ఇస్తే వచ్చేదో కొను క్కుంటే వచ్చేదో కాదు. అన్నిటికీ మెరిట్ ఉండాలి. ఇంజనీరింగ్ కావాలన్నా, డాక్టర్ కావాలన్నా, పొలి టికల్ లీడర్ కావాలన్నా మెరిట్ కావాలని నేను అంటున్నా. కానీ, ఇప్పు దున్న పొలిటికల్ లీడర్ కి మెరిట్ ఏంటంటే, ఎంత డబ్బుంది, ఎంత దాదాగిరీ చేయగలడు...? ఇదే మెరిట్ తప్పు, ప్రజల జీవితాలు ఏంటి ? వారికి మనం ఏం చేయాలి అన్న సోయి లేదు.మోడీకి జనమంతా ఎందుకు జేజేలు కొడుతు న్నారంటే... మోడీకి ఒక విజన్ ఉందన్నారు. ఈ దేశంలో ప్రతి ఆడబిడ్డ చెంబు పట్టుకుని బహిర్భూమికి పోయే దుస్థితి ఉండ కూడదని టాయిలెట్స్ కట్టించిన బిడ్డ మోడీ అన్నారు. మోదీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి కమలం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో నన్ను గెలి పించాలని ఈటల రాజేందర్ కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు గున్నాల చంద్రశేఖర్ యాదవ్ , డివిజన్ అధ్యక్షుడు అనిపెద్ది సాయిబాబు, మేకల మోహన్ యాదవ్, సింగం.లింగారావు తదితరులు పాల్గొన్నారు





## ఘనంగా పోచమ్మతల్లి బోనాల జాతర



**రామకృష్ణాపూర్, మార్చి 31, ప్రజా జ్యోతి** రామకృష్ణాపూర్ పట్టణంలో పోచమ్మ బస్తీ నందు పోచమ్మ తల్లి బోనాలను ఆదివారం ఘనంగ నిర్వహించారు. మంగళ హారతులతో,డప్పు చప్పులతో ప్రతి ఇంటి నుంచి మహిళలు బోనాన్ని ఎత్తుకొని తొట్టెల ఊరేగింపుతో ఆలయానికి బయలుదేరి అమ్మవారికి కొబ్బరికాయలు, నైవేద్యం సమర్పించారు.తమ పిల్ల పాపలని అమ్మవారు చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు.ఆదివారం కావడంతో పోచమ్మ తల్లి ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు.

## సీఎస్ఐ చర్చ్ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**రామకృష్ణాపూర్, మార్చి 31, (ప్రజా జ్యోతి):** యేసు ప్రభువు పునరుద్దాన పండుగను పురస్కరించుకొని ఆదివారం రామకృష్ణాపుర్ పట్టణంలోని సిఎస్ఐ చర్చ్ ద్వారా మంచిర్యాల ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్, గవర్నమెంట్ హాస్పిటల్ లోని పేషంట్ అటెండర్స్కు, మాత శిశు సంక్షేమ హాస్పిటల్ వద్ద అన్నదాన కార్యక్రమని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని సిఎస్ఐ యూత్ ప్రభు దయాల్, మనీ విశాల్ పాల్, వారి బృందం నిర్వర్తించగా, ముడుమాల శరత్ బాబు స్పాన్సర్షిప్ ఇవ్వడం జరిగిందని ఆర్కెపి సిఎస్ఐ కార్యదర్శి డోలకల డేవిడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మానవత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్యే



**నేరడిగొండ మార్చి 31 (ప్రజా జ్యోతి ):** నేరడిగొండ మండలంలోని వాంకిడి నుండి అదిలాబాద్ వైపు బయలుదేరుతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వాంకిడి గ్రామంలోని బ్రిడ్జి వద్ద జరిగిన మహారాష్ట్రకి చెందిన దంపతులు మోటార్ సైకిల్ ప్రమాదంలో గాయాలపాలై రోడ్డుపై వీలపిస్తున్న దృశ్యాన్ని చూసి, తన వాహనాన్ని ఆపి ప్రైవేటు వాహనాన్ని మాట్లాడి నేరడిగొండ ఆస్పత్రికి పంపడం జరిగిందని గ్రామస్తులు పేర్కొన్నారు,ఎమ్మెల్యే స్పందించిన తీరును చూసి అందరూ అభినందించారు, బాధితులుధన్యవాదాలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**నేరడిగొండ మార్చి 31( ప్రజా జ్యోతి):** మండలంలోని వాంకిడి గ్రామానికి చెందిన బండి బక్కన్న ఇటీవలే స్వర్గస్తులైన విషయం తెలుసుకొని ఆదివారం ఆయన స్వగృహానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వారి దుర్భర పరిస్థితిని కల్లారా చూసి రోజువారి ఖర్చుల నిమిత్తం కొంత ఆర్థిక సహాయం చేయడం జరిగింది, కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ మీరు మనో ధైర్యాన్ని కోల్పోకుండా ఎల్లవేళలా మేము అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది అన్నారు, ఆయన వెంట పరామర్శించిన వారిలో స్థానిక బిఆర్ఎస్ మండల నాయకులు తదితరులుఉన్నారు.

## వడ్డెర సోదరులను గుండెల్లో పెట్టి చూసుకుంటాం

### వనపర్తి ఎమ్మెల్యే. తూడి మేఘారెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 31(ప్రజా జ్యోతి): వడ్డెర జాతి కులాస్తులందరినీ గుండెల్లో పెట్టి చూసుకుంటామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.తెలంగాణ వడ్డెర సంఘం చారిటబుల్



ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం వనపర్తి పట్టణంలోని దాచే లక్ష్మయ్య ఫంక్షన్ హాలులో నిర్వహించిన జెరిపేటి జైపాల్ సన్మాన వేడుకలో ఎమ్మెల్యే ,నాగర్కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడ్డెర జాతి కులాస్తులందరినీ గుండెల్లో పెట్టి చూసుకుంటామని, ఎవరు ఎలాంటి ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదన్నారు.వడ్డెర కులాస్తుల కులవృత్తికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని, వడ్డెరలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు తగు చర్యలు చేపడతామని వారు పేర్కొన్నారు.మల్లు రవి మాట్లాడుతూ వడ్డెర కులస్తులకు అధికారం వచ్చిన వేంటనే వారి సమస్యలన్నీ పరిష్కరిస్తా అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి ఐలమల్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తిరి గణేష్ రాష్ట్ర వైస్ చైర్మన్ కుంచపు దేవరాజ్ బాలరాజ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి చెన్నయ్య వనపర్తి పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమరచింతలో ఘనంగా ఈస్టర్ వేడుకలు

ఆత్మకూర్ అమరచింత ప్రజా జ్యోతి 31
అమరచింత పట్టణ కేంద్రంలో ఎం బి కార్మెల్ చర్చ్ ఆధ్వర్యంలో ఆదివారం క్రైస్తవ సోదరులు ఘనంగా ఈస్టర్ వేడుకలు నిర్వహించారు సంఘ కాపరి ఎమ్మెస్ హ్యాపీ పాల్ సంఘ కార్యవర్గం బృందం చే





తెల్లవారుజామున కల్వరి కొండ దగ్గర ప్రత్యేక ఆరాధన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సంఘ కాపరి ఎమ్మెస్ హ్యాపీ పాల్ క్రైస్తవ సోదరుని ఉద్దేశించి మాట్లాడుతూ యేసు క్రీస్తు శిలపై పలికిన ఏడు మాటలు గురించి వివరించారు మానవుల పాప భారం మొసుకొని శిలువపై రక్తం కార్చి మరణించి మూడవ రోజు దినమున తిరిగి లేచిన గొప్ప దేవుడు యేసు క్రీస్తు అని తెలిపారు బైబిల్ లేఖన ప్రకారం నిన్న నేడు నిరంతరం ఉన్న ఏసుక్రీస్తు ప్రభువు తోటి వారిని ప్రేమించాలి అని సూక్తులు అని సంఘ కాపరి తెలిపారు ప్రపంచ దేశాలలో క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ఆరాధన కార్యక్రమంలో ప్రత్యేక ప్రార్థనలు ప్రత్యేక పాటలు వినిపించారు క్రైస్తవ సోదరులు పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి పాటలతో ప్రార్థనలతో ఏసుక్రీస్తును మహిమ పరిచారు ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు యువకులు స్త్రీలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న చేరికలపర్వం

వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 31(ప్రజా జ్యోతి): వనపర్తి నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికల పర్వం కొనసాగుతుంది.వనపర్తి మున్సిపాలిటీ నుంచి 8మంది కౌన్సిలర్లు ఉదయం చేరారు...తాజాగా ఆదివారం వనపర్తి



పట్టణం లోని నంది హిల్స్లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఖిల్లా ఘణపురం మండల సింగిల్ విండో అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, అల్లమాయపల్లి తాజా మాజీ సర్పంచ్ శేషయ్య,బిఆర్ఎస్ పార్టీ గ్రామ మాజీ అధ్యక్షుడు నరసింహులు, సీనియర్ నాయకులు సాయిలు,యాదయ్యలతో పాటు, ప్రముఖ వ్యాపారస్తుడు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్వీ రమేష్ లకు వనపర్తి ఎమ్మెల్యే. మేఘారెడ్డి,నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిల ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికీ కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తాము ఎలాంటి గౌరవం పొందలేదని కేవలం పార్టీ పదవులు అలంకార ప్రయంగానే మిగిలాయి తప్ప అధికారం చేయడానికి ఉపయోగపడలేదని వారు పేర్కొన్నారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులుగా నేడు ఎమ్మెల్యే.తూడి మేఘా రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి,వెంకట్రావు, క్యామవెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి పెద్ద షాక్..?

- 8మంది కౌన్సిలర్లు పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్లో చేరిక
- 17కు చేరిన కాంగ్రెస్ బలం, టిడిపి కౌన్సిలర్ కూడా చేరేందుకు మొగ్గు
- ఏప్రిల్ 6న వనపర్తి పురపాలిక కొత్త పాలకవర్గం ఎన్నిక
- పావులు కదుపుతున్న కాంగ్రెస్ పార్టీ
- చర్చనీయాంశంగా మారిన చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నిక

వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 31(ప్రజా జ్యోతి): జిల్లా కేంద్రమైన వనపర్తి మున్సిపాలిటీపై బిఆర్ఎస్ పన్నిన వ్యూహం బెడిసికొట్టింది.ఎలాగైనా బిఆర్ఎస్ పార్టీకి చెందిన వ్యక్తులు మున్సిపల్ పీఠం దక్కించుకోవాలన్నా మాజీ మంత్రి. నిరంజన్ రెడ్డి వ్యూహం ఫలించలేదు. తాజాగా 8మంది బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు పార్టీకి రాజీనామా చేసి వనపర్తి ఎమ్మెల్యే. మేఘా రెడ్డి, మల్లు రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.దీంతో వనపర్తి మున్సిపాలిటీలో రాజకీయం చర్చనీయంశంగా మారింది.వనపర్తి మున్సిపాలిటీ చైర్మన్ పీఠం దక్కించుకునేందుకు కాంగ్రెస్ పార్టీ తనదైన శైలిలో వ్యూహరచన చేస్తోంది. చైర్మన్ పీఠంపై ఎవరు కూర్చున్నా పర్వాలేదు గాని.. సదరు వ్యక్తి కాంగ్రెస్ పార్టీలో ఉండాలనే ఆలోచనలో ఉంది.అవిశ్వాసానికి ఆస్కారం లేకుండా రాజీనామాలతో కొత్త పాలకవర్గానికి లైన్ క్లియర్ చేయడం.. అధికారులు సైతం నిబంధనల మేరకు తమ



పనులు చకచకా చేసుకుంటూ ముందుకు సాగుతున్న నేపథ్యంలో ఏప్రిల్ 6న మున్సిపాలిటీకి కొత్త చైర్మన్, వైస్ చైర్మన్ రానున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి.

**17 మంది బలం ఉంటే చాలు ..**

వనపర్తి మున్సిపాలిటీలో మొత్తం 33 మంది కౌన్సిలర్లు ఉన్నారు. అందులో 17 మంది ఎన్నిక సమావేశానికి హాజరైతే చాలు.. కోరం ఉన్నట్లుగా భావించి, కలెక్టర్ సమక్షంలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను చేతులెత్తే పద్ధతిలో నిర్వహిస్తారు. గతంలో కాంగ్రెస్ కంట్రోల్‌లో 9మంది ఉండగా, తాజాగా మరో 8మంది కౌన్సిలర్లు పార్టీలో చేరారు.టిడిపి కౌన్సిలర్ ఎర్వుల రవి కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉన్నారని తెలుస్తోంది.బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు గ్రూపులుగా విడిపోవడంతో అవిశ్వాసం, రాజీనామాలు చేసి కాంగ్రెస్ లో చేరే వరకు వచ్చింది. ఈ అవకాశాన్ని కాంగ్రెస్ పార్టీ అందిపుచ్చుకుని, మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ తరహాలోనే తమ ఖాతాలో మున్సిపాలిటీ పీఠం దక్కించుకునే ఆలోచనలో ఉంది.మొదటిసారి కౌన్సిలర్‌గా గెలుపొందిన పుట్టపాగ మహేష్ చైర్మన్ పీఠం కోసం పలువురు కౌన్సిలర్ల మద్దతుతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలుస్తుంది.

**కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న 8 మంది కౌన్సిలర్లు**

స్థానిక ఎమ్మెల్యే. తూడి మేఘారెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి. డాక్టర్ మల్లు రవిల ఆధ్వర్యంలో ఆదివారం 8మంది కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. 13వ వార్డు కౌన్సిలర్ పుట్టపాక మహేష్, 20వ వార్డు కౌన్సిలర్ పాకనాటి కృష్ణ, 7వ వార్డు కౌన్సిలర్ నక్క రాములు, 26వ వార్డు కౌన్సిలర్ జంపన్న యాదవ్,23వ వార్డ్ కౌన్సిలర్ భువనేశ్వరి,19వ వార్డు కౌన్సిలర్ చంద్రకళ,18 వ వార్డు కౌన్సిలర్ సత్యమ్మ,9వ వార్డ్ కౌన్సిలర్ భాష నాయక్ లు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చందర్, కౌన్సిలర్లు వెంకటేష్, విభూది నారాయణ, సత్యం సాగర్, జయసుధ మధు, లక్ష్మీ రవి యాదవ్, సుమిత్ర యాదగిరి, బ్రహ్మం చారి, బండారి రాధాకృష్ణ, నాయకులు లక్కాకుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మిస్టర్ రేవంత్ రెడ్డి ఖబర్దార్..!

### నోటికొచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోను..!!

### నువ్వు సిఎం వా..? ని మాటలెంది..? ని కథ ఏందీ..? నోటికొచ్చినట్లు వ్యక్తిగత విమర్శలు చేస్తే.. చూస్తూ ఊరుకోను

### - పార్లమెంట్ ఎన్నికలకు ముందే రేవంత్ రెడ్డికి ఓటమి భయంపట్టుకుంది

### - రేవంత్ కు తన ప్రభుత్వంపై తనకే అభద్రతాభావం మొదలైంది. డికే అరుణ

మహబూబ్ నగర్ మార్చి 31 ( ప్రజా జ్యోతి బ్యూరో ) జిల్లా నుంచి ముఖ్యమంత్రి అయ్యావని సంతోషపడుతుంటే.. నువ్వుఎం మాట్లాడుతున్నావ్..? కొంచమైనా తెలివి ఉ ండొద్దా..! మీ ఇంట్లో ఆడోళ్ళను ఇలానే దొరసాని అని మాట్లాడుతావా..? అంటూ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బిజెపి జాతీయ ఉ పాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి డికే అరుణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆది వారం జిల్లా కేంద్రంలోని స్వంత నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ బీ.ఆర్.ఎస్, కాంగ్రెస్ కుమ్మక్కయిందని, అదీ గత అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన తప్పుడు ప్రచారం బయటపడిందన్నారు. ఈ విషయంలో బీ ఆర్ ఎస్ తాను తోడుకున్న గుంతలో అదే పడిందన్నారు. రేవంత్ రెడ్డి కి ఓటమి భయం పట్టుకుంది అందుకే తనను రాజకీయంగా ఎదుర్కొలేక వ్యక్తిగత దూషణలు చేస్తున్నారన్నారు. రేవంత్ నన్ను కించపరిచేలా దొరసాని అని మాట్లాడినందుకు బేషరత్తుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఎదిబడితే అది మాట్లాడితే అరుణమ్మ చూస్తూఊరుకోదన్నారు. ఈ జిల్లా ప్రజలు నిన్ను ఎమ్మెల్యే గా ఇన్ని సార్లు గెలిస్తే నువ్ పాలమూరు కోసం ఎం చేసావో చెప్పాలన్నారు. మిస్టర్ రేవంత్ రెడ్డి.. వ్యక్తిగత చిల్లర రాజకీయాలు బంద్ జేసుకో నోటికొచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు. రాజకీయంగా మాట్లాడితే మంచిది.. లేకుంటే ఖాబార్దార్. ఓట్లు నోట్లు కోట్లు అంటున్నవ్ కదా.. ఓటుకు.. నోటు... వ్యవహారం నీకు తెలిసినంతగా ఎవరికీ తెలియదు కదా అని ఎద్దేవ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్ని కోట్లు ఇచ్చి ఓట్లు కొంటున్నావో చెప్పు.. ఎట్లా గెలుస్తావ్.. నీకున్న ఓట్లన్ని..? అని



ప్రశ్నించారు. నువ్ ఎంపీగా ఉండి.. ఈ జిల్లాకు ఎం చేసావో చెప్పు. పాలమూరు ప్రాజెక్ట్ తెచ్చిందే అరుణమ్మ కాదా ఆ నాడు నువ్ ఎటుపోయావ్ ఎక్కడున్నావో నువ్ ఎం చేసావో పాలమూరు ప్రజలకు చెప్పాలన్నారు. పాలమూరులో హైవే లు మేము వేసినవే, రైల్వే లైన్ లు వేసినవే మేము, ముద్ర లోన్స్ ఇచ్చాము, రేషన్ బియ్యం ఇచ్చాము. మరి మీ ఆరు గ్యారంటీలలో ఏ ఒక్కటి అయినా అమలు చేశావా..? పూటకో మాట మాట్లాడటం రేవంత్ కు అలవాటేనన్నారు. మేము అరు గ్యారంటీలు అమలు చేయబోమని రేవంత్ ఒప్పుకున్నాడని, అరుగ్యారంటీలలో ఎన్ని అమలు చేసావో చెప్పు.. మహిళలకు 2500 ఇచ్చావా..? రైతులకు రైతు బంధు ఇచ్చావా..? రుణ మాఫీ ఇచ్చావా..నిరుద్యోగులు కు 4000 భృతి ఇచ్చావా.? 500 లకే గ్యాస్ సిలిండర్ ఇచ్చావా..? ఎం ఇచ్చావని మీకు ఓట్లడుగుతున్నావన్నారు. పాలమూరుకు జాతీయ హోదాపై అరుణమ్మ జాతీయ ఉ పాధ్యక్షురాలిగా ఉంటే జాతీయ హోదా తీసుకొస్తుందా..? జాతీయ ఉపాధ్యక్షురాలి పదవికి కాబినెట్ అధికార పదవులకు తేడా తెలియదా..? ఇలాంటి ముఖ్యమంత్రి మనకు ఉ ండటం దురదృష్టకరమన్నారు. పాలమూరు జాతీయ హోదా గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్ పార్టీ కి లేదన్నారు.ఆ చిత్తశుద్దే ఉంటే విభజన చట్టంలో ఈ అంశాన్ని ఎందుకు పెట్టలేదన్నారు. పాలమూరుకు జాతీయ హోదా హామీ అంటున్నారు కదా.. అప్పటి డిపియార్ ఇప్పుడున్న డిపియార్ ఒకటే నా..? పాలమూరు జూరాల నుంచే ఉండాలని అరుణమ్మ చాలా సార్లు ఒక్కతే ఆనాడు పోరాడిందని గుర్తు చేశారు. మిస్టర్ రేవంత్ నీకు చిత్త శుద్ధి ఉంటే పాత పాలమూరు ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేషన్ అనుమతులు ఇప్పించు జాతీయ హోదా పై అప్పుడు మాట్లాడుతానన్నారు. పాలన చెత్తగాక.. చిల్లర కథలు రాష్ట్రంలో తాగు, సాగు నీటి కష్టాలు మొదలయ్యాయి.. ప్రజా సమస్యలపై ఈ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదన్నారు. దేశంలో కాంగ్రెస్ లేదు అని మీకు ప్రధాని అభ్యర్థి లేదు మరి ఎవర్ని చూసి ఓట్లయాలన్నారు. పాలమూరు ప్రజలు మరోసారి మోసపోవాలా..? రాహుల్ ని ప్రధానిగా మిరే ఒప్పుకోవట్లేదా..? మాకు మా ప్రధానిగా మోదీ ఉన్నాడు.. మరి మీకు ఎవరున్నారు..? అని ప్రశ్నించారు. మహబూబ్ నగర్ లో పెద్ద పెద్ద ఫ్లెక్సీ లు పెట్టారు.... అందులో వాళ్ళు చెప్పుకుంటున్న రాహుల్ గాంధీ ఫోటో లేదు వాళ్ల పార్టీ అధ్యక్షుడి ఫోటో లేదు. అంటే వాళ్ల ప్రధాని ఎవరో వాళ్ళకే క్లారిటీ లేదని సెటైర్ వేశారు. వీళ్ళకు ఢిల్లీ లో లీడరే లేనప్పుడు.. వాళ్లకు ఎందుకు ఓటేయ్యాలి.. మరోసారి మోసపోవడానికా ఒక సారి ప్రజలు ఆలోచించాలన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కి పెద్ద పెద్ద ఫ్లెక్సీ లు, హోర్డింగులు పెట్టుకోవడం కాదు.. కొత్త పార్లమెంట్ కట్టిన సంగతి తెలుసుకోవాలని సూచించారు. ఇలాంటి వ్యక్తి ఢిల్లీకి వారధి అంట.. ప్రజలే అలోచించి ఓటేయ్యాలన్నారు. దేశం కోసం మోదీ.. పాలమూరు కోసం అరుణమ్మను గెలిపించాలని ప్రజలు ఫిక్స్ అయ్యారన్నారు.

## ప్రజలు ధైర్యంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి: ఎస్సై ఎండి అబ్దుల్ ఖాదర్



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,మార్చి 31 (ప్రజా జ్యోతి): పార్లమెంటు ఎలక్షన్లో ప్రజలు ధైర్యంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎస్సై ఎండి అబ్దుల్ ఖాదర్ తెలిపారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా ఆదివారం సాయంత్రం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని మాగనూరు మండల పోలీస్ స్టేషన్ పరిధి గల సమస్యాత్మక గ్రామాలైనా వర్కూర్,కొత్తపల్లి గ్రామాలలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు పోలీసులు,కేంద్ర సాయుధ పోలీసు బలగాలు (ఐటిబిపి) కవాతు నిర్వహించడం జరిగింది



అని ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా మగానూర్ ఎస్సై ఎండి అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు,ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రజలంతా నచ్చిన వ్యక్తికి ఓటు వేసేలా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగే విధంగా చూస్తామని, ప్రజలకు ఎన్నికల పట్ల ఆభద్రత భవం లేకుండా భరోసా కల్పిస్తామని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుధ పోలీస్ బలగాలు, పోలీసులు,తదితరులు పాల్గొన్నారు.

## లోక రక్షకుని బోధనలు సమాజ హితం

మహబూబ్ నగర్ మార్చి 31 ( ప్రజా జ్యోతి బ్యూరో ) లోక రక్షకుడు అయిన యేసు క్రీస్తు ప్రభువు శిలువ వేసిన తర్వాత తిరిగి మళ్లీ మూడు రోజుల అనంతరం లోక కళ్యాణం కోసమే తిరిగి ప్రజలను రక్షించడానికి తిరిగి వచ్చిన ఈ రోజు ఎంతో శుభదినం




అని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈస్టర్ పర్వదినం సందర్భంగా కల్వరీ కొండలో ఆది వారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మానవ జన్మ ఎంతో పవిత్రమైనది అని సన్మార్గంలో మనం జీవించినంత కాలం భగవంతుడు, ప్రకృతి సహకరిస్తాయని , సమాజం బాగున్నప్పుడే అందరూ బాగుంటారని ఆయన చెప్పారు. అందరూ సుఖసంతోషాలతో, కలిసి మెలిసి సోదరి భావంతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. యేసు క్రీస్తు బోధనలు సమాజ హితం అని ఆయన తెలిపారు. సమాజంలో అందరం కలిసి ఈ కల్వరి కొండ చర్చిని ఇంకా అభివృద్ధి చేసుకోవాలని, అన్ని విధాలా అభివృద్ధికి సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపి మన్నె శ్రీనివాస్ రెడ్డి, చల్లా వంశీచంద్ రెడ్డి, డికె అరుణ, టి.పి.సి.సి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సి.జె బెనహర్, డాక్టర్ సామేల్, ఆశీర్వాదం, రివరెండ్ ఎస్ వరప్రసాద్, క్రిస్టియన్ మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## దళిత యువకుడుపై జరిగిన అవమానుష దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



**కొత్తగూడెం మార్చి 31(ప్రజాజ్యోతి ):** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కమిటీ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం సంఘాల నాయకులు ఖండి స్తున్నారు. మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం గుంజేడు గ్రామంలోని చిట్యాల గడ్డ కు చెందిన వంకాయల కార్తిక్ అనే దళిత యువకుడిపై డిజె సామాగ్రి దొంగలించాడనే నెపంతో పొగుల్లపల్లి కి చెందిన గద్ద అశోకు కమ్మ హరీష్ వట్టం నాగరాజు అత్యంత కిరాతకంగా దాడి చేసి గాయాలపై కారంపొడి చల్లుతూ కట్టేసి కొట్టిన దుశ్చర్యను సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పాకాల కొత్తగూడ సబ్ డివిజన్ కమిటీ, అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్, భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు, ప్రజల శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ యొక్క దాడికి పాల్పడ్డ గద్ద అశోకు, కమ్మ హరీష్, వట్టం నాగరాజు, ఈ దాడిలో భాగస్వాములైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేసి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ యొక్క దాడిని కుల సంఘాలు ప్రజలు ప్రజాస్వామికవాదులు ఖండించాలని కోరుతున్నాం.

## సీసీ రోడ్ల నిర్మాణ పనుల్లో క్వాలిటి కంట్రోల్ అధికారుల పర్యవేక్షణ లోపం

✻ తుడుందెబ్బ



**కొత్తగూడ మార్చి 31(ప్రజాజ్యోతి ):** కొత్తగూడ, గంగారం మండలాల్లో గత నెల రోజులుగా వివిధ గ్రామాల్లో పంచాయితీ రాజ్ శాఖ,ద్వారా నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణం లో ఎలాంటి నాణ్యత పాటించకుండా అధికారుల పర్యవేక్షణ లేకుండా ఆయా శాఖ అధికారులు, సదరు కాంట్రాక్టర్లు కుమ్మకై ఏజెన్సీ ప్రాంతం లో ఇష్టా రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా సీసీ రోడ్ల నిర్మాణం చేస్తున్నారని అధికార పార్టీ నాయకులు ఇష్టా రాజ్య దోపిడీ కి పూనుకుంటూ ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని రెడ్ మిక్స్ సరఫరా దారులతో కలసి నాణ్యత లేని మెటీరియల్‌ను అధిక ధరలకు కమీషన్ ద్వారా అభం శుభం తెలియని వారికి పనులు అప్ప చెప్పి అధికార పార్టీ నాయకులు దోపిడీ చేస్తున్నారని ఇట్టి విషయం పై సంబదిత మంత్రి విచారణ చేయాలనీ తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు కుంజ నర్సింగ రావు డిమాండ్ చేశారు కార్యక్రమం లో సిద్దబోయిన లక్ష్మీ నారాయణ, ఈక అశోక్, బుర్కా పవన్, లు పాల్గోన్నారు

## బాలు చౌహాన్ తండ్రికి నివాళి



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 31(ప్రజాజ్యోతి ):** మాహబూబాబాద్ జిల్లా సీరోల్ మండలం వస్రం తండా కు చెందిన మూడు బాలు చౌహాన్ గారి తండ్రి లక్ష్మణ్ నాయక్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఈరోజు వారి ఇంటికి వెళ్ళి వారి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ డా. పాల్వాయి రాంమోహన్ రెడ్డి వారి కుటుంబాని ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈకార్యక్రమంలో మార్నేని రఘు డౌలాగర్ శంకర్ తదితరులు ఉన్నారు.

## యువత ఆర్థిక స్థిరత్వం సాధించాలి

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి**

**మరిపెడ,మార్చి31( ప్రజా జ్యోతి):** నేటి యువత స్వయం ఉపాధి మార్గాలపై దృష్టి సారించాలనీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి అన్నారు.మరిపెడ పట్టణంలో షేక్ ఇమ్రాన్,షేక్ సలీంలు నూతనంగా ఏర్పాటు చేసుకున్న కార్ జోన్ (ఆల్ వెహికల్ అలైన్మెంట్,వాటర్ వాష్, కార్ డెకార్స్ )ను ఆయన ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉపాధి మార్గాలపై దృష్టి సారించాలన్నారు. నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాల కోసంఎదురు చూడకుండా స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని కుటుంబాలకు ఆసరాగా నిలవాలని సూచించారు. చిన్న తరహా పరిశ్రమలను ఏర్పాటు చేసుకుని పలువురికి ఉపాధి కల్పించడంతోపాటు సమాజంలో ఆదర్శంగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధసిరి అంబరీష,పానుగోతు రాంలాల్, మెంచు అశోక్ గౌడ్, అలువాల ఉపేందర్ ప్రజాపతి, గుండగాని సుందర్,ముదిరెడ్డి నరేష్ రెడ్డి,దూగుంట్ల వెంకన్న,సురేష్.



# మాజీ సీఎంకు ఘన స్వాగతం

## • ప్రతిపక్ష నేతగా తొలిసారి జిల్లాల పర్యటన



**లింగాల గణపురం మార్చ్ 31 (ప్రజాజ్యోతి):** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత, కెసిఆర్ కు జనగామ జిల్లా నెల్లుట్ల రహదారి పై బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రతిపక్షనేతగా జిల్లాలో మొదటి పర్యటనలో భాగంగా దేవరుప్పుల మండల ధరావత్ తండాలో ఎండిన పొలాలను చూడడానికి వస్తున్న తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు లింగాల గణపురం మండలంలోని నెల్లుట్ల గ్రామంలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బసవగాని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు కార్యక్రమంలో స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు లింగాల గణపురం మండల ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సేవెల్లి సంపత్, బొల్లంపల్లి నాగేందర్, మహిళా నాయకురాలు లింగాల సింధు , ఉడుగుల భాగ్యలక్ష్మి యూత్ నాయకులు మబ్బు కరుణాకర్ , గట్ల గళ్ళ శ్రీహరి ,నల్ల రాహుల్ , పలు గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలి వచ్చారు.

## కూరగాయల మార్కెట్ సందర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొర్రూరు, మార్చి 31 ( ప్రజా జ్యోతి )** తొర్రూరు డివిజన్ కేంద్రంలోని కూరగాయల మార్కెట్ ను ఆదివారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా కూరగాయ విక్రయ దారులతో కలివిడిగా మాట్లాడి ఎంతో ఆప్యాయతతో వారిని దగ్గరికి తీసుకుని తానే స్వయంగా కూరగాయలు కొని వారికి సంబంధించిన సమస్యలను తెలుసుకున్నారు.తొర్రూర్ లో ఎంత పెద్ద మార్కెట్ ఉన్నప్పటికిని అనుకున్న రీతిలో వారి వ్యాపారం కొనసాగడం లేదని విక్రయదారులు వాపోయారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తప్పకుండా మీ సమస్యల సాధన కోసం కృషి చేస్తానని కూరగాయల వ్యాపారమే జీవనాధారంగా బ్రతుకుతున్న ప్రతి ఒక్కరి కోసం ప్రణాళిక బద్ధంగా ఆలోచించి త్వరలోనే ప్రతి ఒక్కరు సంతోషంగా జీవించేలా నిర్ణయాలు తీసుకుంటానని అన్నారు.పెద్ద మొత్తంలో మార్కెట్ కోసం బడ్జెట్ కేటాయించిన గతంలో దానిని వినియోగించుకోవడంలో విఫలం జరిగిందని భవిష్యత్తులో ఈ మార్కెట్ ను ఇంకా అభివృద్ధి చేయడంతో పాటు మార్కెట్ పై ఆధారపడి జీవిస్తున్న ప్రతి విక్రయదారుడు గర్వంగా జీవించేలా కృషి చేస్తానని అన్నారు.త్వరలోనే నాన్ వెజ్ మార్కెట్ కోసం నిర్మించిన భవనంలోనే మార్కెట్ నియమ నిబంధనలను అనుసరించి అక్కడే మాంసకృతులు విక్రయించేలా చర్యలు చేపట్టి అన్ని రకాల అభివృద్ధికి సహకరిస్తానని అన్నారు.

మార్కెట్కు సంబంధించి టాయిలెట్స్ , మంచినీళ్ల వసతి, లైటింగ్ తదితర అంశాలపై విక్రియదా రులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. ఎమ్మెల్యే స్పందించి తప్పక అన్ని సమస్యలపై దృష్టి సారించి పరిష్క రిస్తానని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారి వెంట పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, మున్సిపల్ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, కౌన్సిలర్లు తునం రోజా ప్రభుదాస్, బుసాని రాము,శంకర్, అనిల్ శ్రావణ్ తోపాటు దాదాపు 100 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అయ్యప్ప సేవారత్న అవార్డుకు కృపాకర్ రాజు ఎంపిక




**తొర్రూరు, మార్చి 31(ప్రజా జ్యోతి)** తెలంగాణా శ్రీ అయ్యప్ప స్వామి సేవార్థి ఐక్యవేదిక హైదరాబాద్ ఆధ్వర్యంలో పుష్పగిరి పీఠాధి పతులు, కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి చేతులమీదుగా తొర్రూర్ పట్టణానికి చెందిన కోనుగంటి కృపాకర్ రాజుకు అయ్యప్ప సేవారత్న అవార్డు అందించి సత్కరించారు. ఈయన గత మూడు దశబ్దాలుగా అయ్యప్ప సేవకునిగా గుర్తింపు పొంది ఉమ్మడి వరంగల్ జిల్లాతోపాటు పలుజిల్లాలలో జరిగే అయ్యప్ప పడిపూజలకు గురుస్వామిగా, గాయకునిగా,వేలాదిమందికి సుపరిచితులు సుమారు 60సార్లు అయ్యప్ప దర్శనార్థమై తాను వెళ్లడమే కాకుండా తన శిష్యబృందాలను దర్శింపజేసి వారిని అయ్యప్ప భక్తులుగా సన్మార్గంలోకి మార్చారు. ఎంతోమంది భక్తులను, వృద్ధులను సైతం ఎంతోఓర్పుతో దైవదర్శనాలకై మణికంఠ టూర్స్ ద్వారా దేశ నలుమూలల యాత్రలు నిర్వహించడం జరుగుతుంది. గతంలో ఈయన సేవను గుర్తించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి ఉత్తమ గురుస్వామి పురస్కారం, నందమూరి తారకరామారావు కళారత్న అవార్డు లు పొందారు. ఈ సందర్భంగా కృపాకర్ రాజు మాట్లాడుతూ ఆ అయ్యప్ప స్వామి సేవకే అంకితమైన తనకు అయ్యప్ప సేవారత్న అవార్డు ప్రకటించిన రాష్ట్ర అయ్యప్ప సేవార్థి నిర్వాహకులకు, సహకరించిన పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పురస్కార కార్యక్రమంలో అబప్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కరా చారి, కుమారస్వామి,బ్రాహ్మం,పాశం రమేష్, సుధాకర్, శ్రీకాంత్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో రాజకీయ జోక్యం వద్దు..




✻ నూతన బొగ్గు గనులు వస్తేనే సింగరేణికి భవిష్యత్తు
✻ ఏఐటీయూసీ గెలిచిన గుర్తింపు పత్రం ఇవ్వని యాజమాన్యం
✻ సింగరేణి ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై పోరాటం..
✻ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కోరిమి రాజ్ కుమార్

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,మార్చి 31** సింగరేణిలో మునుపేన్నడు లేని విధంగా రాజకీయ జోక్యం అవినీతి తారాస్థాయికి చేరుకుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కోరిమి రాజ్ కుమార్ అన్నారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మంజూరు నగర్ లోని ఇల్లందు క్లబ్ హౌస్ లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ లో ఏఐటీయూసీ ట్రేడ్ యూనియన్ శిక్షణ తరగతుల కార్యక్రమంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి లు మాట్లాడుతూ సింగరేణిలో అవినీతి రహిత పాలన కోరుకొని ఏఐటీయూసీని కార్మికులు గుర్తింపు సంఘం గా గెలిపించాలని తెలిపారు.. గత పాలకుల రాజకీయ జోక్యంతో కార్మిక సంఘాలే యాజమాన్యానికి బ్రోకర్లుగా ఏర్పాటు చేసి మెడికల్ దందా నిర్వహించారని విమర్శించారు. సింగరేణి లో నూతన గనులు వస్తేనే భవిష్యత్తు మనుగడ ఉంటుందని కొత్త బావుల ఏర్పాటు కోసం ఏఐటీయూసీ అనేక పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. అట్లాగే సింగరేణిలో సింగరేణి తాడిచెర్ల ఓ సీ2 ఇల్లందు కోయగూడెం ఓసి త్రీ, సత్తుపల్లి శ్రావణిపల్లి కేకే 6 ఇంక్లైన్ బావులను సింగరేణి ఆధ్వర్యంలో బొగ్గు తీయాలని గుర్తింపు సంఘంగా యాజమాన్యాన్ని కోరడం జరిగిందని త్వరలోనే ఈ నూతన బావులు ఏర్పాటు అవుతాయని దీంతో మరో 50 ఏళ్లు సింగరేణి డోకా ఉండదని అన్నారు. సింగరేణిలో క్లరికల్ ఉద్యోగాలు ఇంటర్నల్ సింగరేణిలో పనిచేసే విద్యావంతులకే ఇవ్వాలని దానికోసం 360 పోస్టులు 15 రోజులలో నోటిఫికేషన్ రాబోతుందని తెలిపారు. గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీ గెలిచి సుమారు మూడు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు సింగరేణి యాజమాన్యం రాజకీయాలు చేస్తూ కోడ్ ఆఫ్ కండక్ట్ పేరుతో గుర్తింపు సంఘం పత్రం కూడా ఇవ్వడం లేదని అన్నారు. దీంతో స్ట్రక్చర్ మీటింగ్ లు జరగక కార్మిక సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని అన్నారు. గతంలో హౌసింగ్ లోన్ పెట్టుకున్న వారికి లోన్ మంజూరు కాక ఆపేశారని వారికి కూడా ఇచ్చే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సింగరేణి పాఠశాలలో సిబిఎస్ సిలబస్ అమలు చేసే విధంగా యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. సింగరేణిలో జరిగే మెడికల్ అవినీతిని అరికట్టేందుకు, దరఖాస్తు చేసుకున్న అర్హత కలిగిన ప్రతి కార్మికుని కొడుకులకు డిపెండెంట్ ఉద్యోగాలు ఇవ్వాలని ఆ దిశగా యాజమాన్య దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. కార్మికులు ఏదైతే ఎన్నికల్లో ఏఐటీయూసీ ఇచ్చిన హామీల, ప్రతి సమస్య పరిష్కారం కోసం సింగరేణి కాలర్స్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కార్మికుల పక్షాన నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మిరియాల రంగయ్య, బ్రాంచ్ సెక్రటరీ మోట పలుకుల రమేష్, మాతంగి రామచందర్ గురుజేపల్లి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ చేసిన ఎస్సై అశోక్



**వెంకటాపురం మార్చి 31 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆదివారం తెల్లవారుజామున ఎస్సై ఆర్. అశోక్ సిఆర్పిఎఫ్ సిబ్బందితో కలిసి మండలంలోని కొత్తపల్లి క్రాస్ రోడ్ వద్ద తనిఖీలు నిర్వహించారు.వెంకటాపురం-భద్రాచలం ప్రధాన మార్గంలో వచ్చి పోయే వాహనాలను నిలిపి క్షుణ్ణంగా తనిఖీలు చేశారు.అనుమానిత వ్యక్తుల వద్ద నుండి వివరాలు సేకరించారు.

## ముఖ్యమంత్రిని కలిసిన పోరెడ్డి మల్లారెడ్డి



**లింగాల గణపురం, మార్చి 31 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని హైదరాబాదులోని తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు, దీప్తి గ్రూప్ ఆఫ్ చైర్మన్ పోరెడ్డి మల్లారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు చేస్తున్న తీరుపై ప్రజల స్పందన ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు.

## వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కల్యాణ మహోత్సవం

**ఘనంగా మల్లన్న పట్నాలు**
**మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు**



**లింగాల గణపురం, మార్చి 31 (ప్రజాజ్యోతి):** మండలంలోని కొత్తపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణ మహోత్సవం మల్లన్న పట్నాలు ఆదివారం అంగరంగ వైభవంగా బైండ్ల పూజారులు బండి సత్తయ్య, యాదయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులు పిల్లాపాపల్ని, పాడిపంటలను చల్లగా కాపాడమని వేడుకుంటూ మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో విగ్రహ దాత గుమ్మడి వెల్లి వినోద ఆంజనేయులు దంపతులు, దాసరి నరసింహ, దాసరి శ్రీనివాస్, దాసరి జానీ, దాసరి మల్లయ్య, దాసరి బాబు గ్రామ ప్రజలు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు

**మహాముత్తారం,మార్చి 31. ప్రజాజ్యోతి:** మండలంలోని ములుగుపల్లి జీసస్ పవర్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఆదివారం ఈస్టర్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. మానవాళి కోసం శిలువలో ప్రాణత్యాగం చేసిన యేసుక్రీస్తు చనిపోయి మూడో రోజు సమాధి నుండి సజీవంగా తిరిగిలేచిన సందర్భం ఈస్టర్. క్రీస్తు పుట్టిన రోజయిన క్రిస్మస్ తరువాత అంతటి ప్రాముఖ్యత ఈస్టర్ పండుగకు ఉంది. ఈస్టర్ పండుగకు ముందు 40 రోజుల పాటు క్రైస్తవులు ఉపవాసం ఆచరించడం వందలాది ఏళుగా ఆచారంగా వస్తోంది.ఆ ఉపవాసాలు కూడా ఈస్టర్ రోజు ముగుస్తాయి.యేసు క్రీస్తు చూపిన ప్రేమ కరుణ జాలి అయన నడచిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని క్రైస్తవులను ఉద్దేశించి పాస్టర్లు సందేశం ఇచ్చారు.అనంతరం దేశ ప్రజల కోసం నాయకుల కోసం అధికారుల కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో పాస్టర్లు యోహాన్ సురేష్ సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజా పాలనలో రైతులకు కన్నీళ్లే

✻ రైతులకు న్యాయం జరిగేలా పోరాటం చేద్దాం
✻ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు

**దేవరుప్పుల, మార్చి 31 (ప్రజాజ్యోతి):** మండలంలోని ధరావత్ తండా గ్రామపంచాయతీ పరిధిలో సాగు నీళ్ళు లేక ఎండిపోయిన పంట పొలాలను మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆదివారం పరిశీలించారు. మూడు నెలల నుండి నీళ్ళు లేక పండించిన పంటలు ఎండిపోతున్నాయని, నీళ్ల కోసం బోర్లు వేసి లక్షల రూపాయలు నష్టపోయామని బాధిత రైతులు తమ గోడును మాజీ ముఖ్యమంత్రితో చెప్తూ.. అవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన ప్రతి రైతులకు న్యాయం జరిగేలా పోరాటం చేద్దామని రైతులకు ధైర్యం కల్పించారు. ముమ్మాటికి ఇది ప్రభుత్వ నిర్లక్ష్యమే అని, కాంగ్రెస్ ప్రజా పాలనలో రైతులు కన్నీళ్లు పెడుతున్నారని ఆరోపించారు. గడిచిన నాలుగు నెలల్లోనే ఇంత ఘోరం జరుగుతుందని ఊహించలేదన్నారు. ఇప్పటికైనా ప్రజలు ఆలోచించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, చల్లా ధర్మారెడ్డి, మాలోతు రెడ్యా నాయక్, ఎంపి మాలోతు కవిత, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, తదితర ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## సమాచార హక్కు చట్టం బోర్డులో సరిగా లేని సమాచారం..

**పట్టించుకోని రెవెన్యూ శాఖ అధికారులు... తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న సామాన్య ప్రజలు..**

కొండమల్లేపల్లి మార్చి 31 ప్రజాజ్యోతి: కొండమల్లేపల్లి మండల తహశీల్దార్ కార్యాలయంలో అసంపూర్తిగా సమాచార హక్కు చట్టం బోర్డు, మరియు అధికారుల పేర్లు,ఫోన్ నెంబర్లు




మర్చాని విధంగా దర్శనమిస్తున్నాయి. సమాచార హక్కు చట్టం బోర్డులో ఉన్న నెంబర్లు, అధికారులు సమయనికి స్పందించకపోవడం, ఉన్న నెంబర్లు అధికారుల పేర్లు స్పష్టంగా కనిపించకపోవడం వల్ల ప్రజలు తీవ్ర అసంతృప్తికి లోనవుతున్నారు. ఏదైనా సమాచారం కోసం వస్తే సరిగా స్పందించడం లేదని కనీసం సమాచార హక్కు చట్టం బోర్డుపైన అధికారుల పేర్లు ఫోన్ నెంబర్లు అన్న స్పష్టంగా పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ శాఖ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని సామాన్య ప్రజలు కోరుకుంటున్నారు.

## బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడిగా పల్లేటి వినోద్ కుమార్

నాంపల్లి, మార్చి,31(ప్రజా జ్యోతి): బహుజన్ సమాజ్ పార్టీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులుగా నాంపల్లి మండలం ముల్లపురాజుపల్లి గ్రామానికి చెందిన పల్లేటి వినోద్ కుమార్ ఎన్నికైనారు.ఆదివారం నల్లగొండ జిల్లాలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల



సమావేశంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ ఎన్నిక సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ ...పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. బహుజన రాజ్యాధికారం బీఎస్పి తోనే సాధ్యమన్నారు. తనపై నమ్మకం ఉంచి నియోజకవర్గ అధ్యక్షులుగా నియమించిన రాష్ట్ర నాయకత్వం, జిల్లా నాయకత్వానికి జిల్లా అధ్యక్షులు ఏకుల రాజారావుకి, మునుగోడు నియోజకవర్గ బహుజన బంధువులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ సౌజన్యం తో రంజాన్ తోఫా ఇంతియాజ్ ఆధ్వర్యంలో పంపిణి

భువనగిరి,మార్చ్ 31(ప్రజాజ్యోతి) రంజాన్ మాసం సందర్భంగా మేరాజ్ గ్రూప్,ఆఫ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో నిరుపేద ముస్లిం మైనారిటీ లకు ఆదివారం,రోజున యాదాద్రి భువనగిరి జిల్లా మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఎండీ ఇంతియాజ్



అహ్మద్ ఆధ్వర్యంలో 2,లక్షల రూపాయలు విలువ చేసే నిత్యావసర,సరుకులను భువనగిరి పట్టణం లోని స్థానిక ఇస్లాంపూర మసీద్ వద్ద పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం లాగా ఈసారి కూడ మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ చైర్మన్ నదీమ్ ఖాన్ సౌజన్యంతో నిరుపేద,ముస్లిం మైనారిటీ లకు రెండు లక్షల రూపాయలు విలువ చేసే నిత్యవసర సరుకులను పంపిణి చేయడం జరిగిందని అన్నారు. అలాగే సరుకులు,అందుకున్న నిరుపేద లు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి మాకు మేరాజ్ గ్రూప్ వారు సరుకులు అందిస్తు న్నారని వాటితో మేము మా పిల్లలు హాయిగా రంజాన్ పండుగ జరుపుకుంటున్న మని తెలిపారునదీమ్ ఖాన్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ వెల్ఫర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎండీ ఇస్తియాక్ అహ్మద్,కార్యదర్శి షానూర్ కోశాధికారి,రషీద్, సహాయ కార్యదర్శి,జిలాని,మసీద్ కమెటి సభ్యులు అసద్ సహాబ్ గౌరీ,గయాజ్,సిరాజ్,ఆదిల్ షకీల్,రెయ్యాన్,మొక్తర్ షేఖ్ జిలాని,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలి

అడ్డగూడురు మార్చి 31 ప్రజా జ్యోతి న్యూస్ ం: యాదాద్రి భువనగిరి జిల్లా పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించాలని అడ్డగూడూరు మండలం కంచనపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు వెంకన్న కోరారు, మృదు స్వభావి స్నేహశీలి అంకితభావంతో పనిచేసే తత్వమున్నవాడు సేవ చేసే గుణమున్నవాడు పేద ప్రజలకు పెన్నిధిగా బడుగు బలహీన వర్గాలకు కాబోయే ఆశాజ్యోతి మన తుంగతుర్తి నియోజకవర్గ ముద్దుబిడ్డ కు త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎలక్షన్లలో



మూడు లక్షల ఓట్లమెజార్టీతో గెలిపించాలని యూట్యూబ్ ఛానల్స్ లో చామల కిరణ్ కుమార్ రెడ్డికి వ్యతిరేకంగా వచ్చే వదంతులను నమ్మకూడదని తన గెలుపు తథ్యమని తెలిసి దానినిఓర్వ లేక తప్పుడు కథనాలను ప్రచారం చేస్తున్నారని చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎవరో భువనగిరి ప్రజలకుతెలవదని మాట్లాడడం హాస్యాస్పదం అని మాట్లాడారు పార్లమెంటు సీటును ఆల్ ఇండియన్ కాంగ్రెస్ కమిటీ నిర్ణయిస్తుందని భువనగిరి ప్రజలకు తెలుసని చామల కిరణన్న నుత్వరలో గెలిపించుకోబోతున్నారని మాట్లాడారు వారి వెంట నూకల రాంబాబు సోషల్ మీడియా కోఆర్డినేటర్ చల్ల లింగయ్య యాదవ్, చెడే స్వామి తదితరులు ఉన్నారు

## వైభవంగా శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు

**-బ్రహ్మోత్సవాలకు భారీగా హాజరైన భక్తులు**

నాంపల్లి,మార్చి,31(ప్రజా జ్యోతి): మండలంలోని మహమ్మదాపురం గ్రామంలో ఆదివారం శ్రీ



సీతారామచంద్రస్వామి 99వ (జాతర) బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పూజారులు మంత్రోచ్ఛారణల మధ్యలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి రథోత్సవం చిన్న, పెద్దలు కలిసి లాగారు. ఈ బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎరెడ్ల రఘుపతి రెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ మల్గిరెడ్డి చంద్రారెడ్డి, నాంపల్లి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పూల వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శివారెడ్డి, పెద్దిరెడ్డి రాజు సంజీవరెడ్డి, గట్లమల్లెపల్లి మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి,సుధాకర్ రెడ్డి , నిమ్మల వెంకట్ రెడ్డి, ఎరెడ్ల వెంకట్ రెడ్డి, పాల్గొని స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు



నిర్వహించారు. భక్తులు స్వామికి కట్న కానుకలు సమర్పించారు. అనంతరం స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. స్వామివారినీ పల్లకిలో మోసుకెళ్ళారు. బ్రహ్మోత్సవాలకు భక్తులు చుట్టుపక్కల ప్రాంతాలు చిన్న మహమ్మదాపురం,గట్లమల్లేపల్లి,నాంపల్లి, గానుగుపల్లి, పెద్దాపురం ,చామలపల్లి, పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి బ్రహ్మోత్సవ కార్యక్రమాలు వీక్షించారు.వేసవి కాలం దృష్ట్యా వచ్చిన భక్తులకు అన్ని వసతులు సమకూర్చినట్లు ఆలయ కమిటీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బృందం, స్థానికులు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీ కలు ఇఫ్తార్ విందులు

**ఇఫ్తార్ విందులు పుణ్యకార్యాలు**
**విందుల ఏర్పాటు హిందూ ముస్లిం సోదర భావానికి నిదర్శనం అన్నారు**
**మండువేసవిలో ముస్లిం సోదరుల ఉపవాస దీక్షలు విజయవంతం కావాలి**
**ముస్లిం సోదరులకు రంజాన్ మాస శుభాకాంక్షలు... మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్**

కోదాడ టౌన్ మార్చి 31 (ప్రజా జ్యోతి) మతసామరస్యానికి ప్రతీకలు ఇఫ్తార్ విందులని కోదాడ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణ పరిధిలోని కొమరబండ పదవ వార్డులో మామిడి రామారావు దంపతులు రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షకులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందును ఆమె ప్రారంభించి మాట్లాడారు. మండు వేసవిలో ముస్లిం సోదరులు చేస్తున్న ఉపవాస దీక్షలు ఆటంకం లేకుండా విజయ వంతం కావాలని ఆకాంక్షించారు. విందుల ఏర్పాటు హిందూ ముస్లిం సోదర భావానికి నిదర్శనం అన్నారు. ఇఫ్తార్ విందులు పుణ్య కార్యాలని ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన రామారావు దంపతులను అభినందించారు. ముస్లిం సోదరులకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మామిడి పద్మావతి, వంగవీటి రామారావు, జాన్ మహ్మద్ సర్,మునీర్ సర్, అబ్దుల్, నాగూల్, రఫీ,సీతయ్య, కిట్టు , లక్ష్మి నారాయణ, గోపి తదితరులు పాల్గొన్నారు.



## అక్షయ ఫౌండేషన్ విద్యాలయం వార్షికోత్సవ వేడుకలు

కోదాడ టౌన్ మార్చి 31( ప్రజా జ్యోతి) కోదాడ పట్టణంలోని నయా నగర్ అక్షయ ఐఐటీ ఫౌండేషన్ విద్యాలయం వార్షికోత్సవ వేడుకలు మరియు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం కోదాడ శివారు ప్రాంతమైన



ఏఆర్ ఏఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ బి.యల్ నరసింహారావు అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఎస్. విద్యాసంస్థల సీఈఓ ఎస్ఎస్ రావు ముందుగా విఘ్నేశ్వరుని విగ్రహానికి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం స్కూల్ యాజమాన్యం ఎస్ఎస్ రావును ఘనంగా సన్మానించారు.
వారు మాట్లాడుతూ పిల్లల చదువుల విషయంలో ఉపాధ్యాయుల కంటే తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమైందని, తల్లిదండ్రులు పిల్లల అభిరుచికి అనుగుణంగా వారిని ప్రోత్సహిస్తూ ఉండాలని, వారిని ఒత్తిడికి గురి చెయ్యొద్దని అన్నారు.జీవితాన్ని మలుపు తిప్పేది పదవతరగతి పూర్తి అయినా విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల సలహాలతో ఇష్టమైన కోర్స్ ఎన్నుకొని అనుకున్న లక్ష్యాలు చేరుకోవాలన్నారు. విద్యార్థుల క్రమశిక్షణ పట్ల యస్ యస్ రావు యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను అభినం దించారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన వివిధ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు మెడల్స్ మరియు సర్టిఫికెట్స్ ను ముఖ్యఅతిథి చేతుల మీదుగా అందజేసి వారి తల్లిదండ్రులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థులు అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలాజీ, శిరీష్,ఫాతిమా, సత్యనారాయణ,రాజు, మౌనిక, లావణ్య, కవిత మరియు విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

## దామరచర్ల పి.హెచ్.సి లో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

**వైద్యులు అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహం**

దామరచర్ల, మార్చి 31, (ప్రజా జ్యోతి ) : దామరచర్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆదివారం స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో




వైద్యులు ఇరువురు అందుబాటులో లేకపోవడం తో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రజలు పట్టణాల లోని ఆసుపత్రికి వెళ్లడానికి ఇబ్బంది పడతారని ఉద్దేశంతోటే ప్రభుత్వాలు మండల కేంద్రాలలో, గ్రామాలలో ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేశారని కానీ ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తూ వైద్యులు అందుబాటులో లేకపోవడం తో వైద్య సదుపాయాలు అందటం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా వైద్యులు తమ పద్ధతి మార్చుకోకపోతే ప్రజల్లో ఏ ఒక్కరి నుండి ఫిర్యాదు వచ్చిన ఉన్నతాధికారితో మాట్లాడి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మాజీ సర్పంచ్ బంటు కిరణ్, నాగు నాయక్, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ ఉన్నారు.

## యువత స్వశక్తితో ఎదగాలి: మేడి హరికృష్ణ

నార్కట్ పల్లి మార్చి 31( ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండల కేంద్రంలో యువకుడు ఎం. నవీన్ ఏర్పాటుచేసిన శ్రీ లక్ష్మీ బైక్ మెకానిక్ వర్క్ శాపము ఆసరా స్వచ్ఛంద సేవ సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాలకు ఎదురు చూడకుండా వ్యాపార రంగంలో




రాణించాలని ఆయన కోరారు. తధానంతరం ఆయనను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మచ్చ రాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్యలు సరికాదు: బీజేవైఎం

నాంపల్లి,మార్చి,31(ప్రజా జ్యోతి): బీజేపి ఎమ్మెల్యేలపై రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ తీవ్రంగా ఖండించారు.ఆదివారం నాంపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ....బీజేపీ ఎమ్మెల్యేలు 8 మంది వెంకట్ రెడ్డితో ,కాంగ్రెస్ అధిష్టానంతో అందుబాటులో ఉన్నారని చేసిన అనుచిత వ్యాఖ్యలు వెంటనే వెనక్కి తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి గతంలో డబ్బు అహంకారం చూపిస్తే నల్లగొండ అసెంబ్లీ ప్రజలు గతంలో ఓడించారు. తెలంగాణలో అభివృద్ధి కార్యక్రమాలు పక్కనపెట్టి



నిరుద్యోగుల, విద్యార్థుల సమస్యలు, రైతుల సమస్యలు పక్కనపెట్టి ఇతర పార్టీల మీద మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అందుబాటులో ఉన్నారని విమర్శ చేయడం తగదన్నారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని భారతీయ జనతా యువ మోర్చా నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ ఎమ్మెల్యేల పర్యటనలు అడ్డుకుంటామన్నారు.అర్థంలేని వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని సతీష్ హెచ్చరించారు.

## ఘనంగా ఈస్టర్ వేడుకలు

చిలుకూరు, మార్చి 31 (ప్రజా జ్యోతి): మండల కేంద్రం జెజెనగర్ లోని బీసీఎం చర్చిలో ఆదివారం ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ సుందర్ రావు సందేశం ఇచ్చారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, సునీత, వెంకన్న, సుగుణమ్మ, జాన్ బాబు తదితరులు పాల్గొన్నారు



## కొండమల్లేపల్లి పశువుల సంతను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దూదిపాల శ్రీధర్ రెడ్డి

కొండమల్లేపల్లి మార్చి 31 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి పట్టణంలో నిర్వహిస్తున్న పశువుల సంతను ఆదివారంరోజున కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దూదిపాల శ్రీధర్ రెడ్డి పరిశీలించారు.వ్యాపారస్తులతో , రైతులతో వారు మాట్లాడి సంతలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే





మౌలిక సదుపాయాలైన నీటి సౌకర్యం ఏర్పాటు , ర్యాంపు నిర్మాణం చేస్తానని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్ ,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడవత్ మంగ్య నాయక్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు ఎండి ఖదీర్, సంత కాంట్రాక్టర్ శ్రీనివాస్, రవి నాయక్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లింలకు రంజాన్ కిట్ల పంపిణీ

మిర్యాలగూడ, మార్చి 31, ( ప్రజా జ్యోతి ): పవిత్ర రంజాన్ మాసంలో మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డలో ఆదివారం జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాదాపు 60 ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లు పంపిణీ చేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్ మాట్లాడుతూ



పవిత్ర రంజాన్ మాసంలో పేదలకు సాయం చేసేందుకు తమ ఫౌండేషన్కు సహకరించిన దాతలు డాక్టర్ నాగు నాయక్, దయత కిరణ్, బాలాజీ నాయక్, సోమ శ్రీనివాస్, శోభారాణి, దయాకర్ రెడ్డి, డాక్టర్ వికాస్ తదితరులకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి ఒక్కరు సేవా భావంతో సమాజంలో తమ చుట్టూ ఉన్న పేదలకు సహాయ సహకారాలు అందజేయాలని కోరారు. ఫౌండేషన్ సభ్యురాలు జరినా బేగం మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలు కులమతాలకతీతంగా సేవా కార్యక్రమాలు చేస్తున్న జనయత్రీ ఫౌండేషన్ పనితీరు అభినందనీయమన్నారు
ఈ కార్యక్రమం లో తాజ్ బాబా,పోగుల సందీప్,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీల్లో 1.55 లక్షల నగదు స్వాధీనం

మిర్యాలగూడ, మార్చి 31, ( ప్రజా జ్యోతి ): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని ఫ్లైఓవర్ వద్ద వాహన తనిఖీలలో 1లక్ష 55వేల




రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు టూ టౌన్ సిఐ పి. నాగార్జున తెలిపారు. ఎస్సై కృష్ణయ్య, సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తుండగా బైక్ పై వెళ్తున్న ఒక వ్యక్తిని ఆపి తనిఖీ చేయగా నగదు పట్టుబడిందని, ఎలాంటి ఆధారాలు చూపకపోవడంతో, నగదును స్వాధీనం చేసుకుని జిల్లా ట్రెజరీ కార్యాలయానికి తరలించినట్లు ఆయన తెలిపారు.

## రక్తదానం మహాదానం

**రక్తదానం చేయండి ప్రాణదాతలుగా నిలవండి:ఎంబిఎం ట్రస్ట్**

కోదాడ టౌన్ మార్చి 31 (ప్రజా జ్యోతి) కోదాడ మార్చి 31: రక్తదానం చేయండి మరి ఒకరికి ప్రాణదాతలుగా నిలబడండి అని ఎంబిఎం ట్రస్టు సభ్యులు ఆదివారం హుజూర్ నగర్ విష్ణు హాస్పిటల్ లో తరుణ్ హుజూర్ నగర్ వారికి అత్యవసరంగా ఓ పాజిటివ్ బ్లడ్ అవసరం అని డాక్టర్ చెప్పడంతో తెలుసుకున్న ఎంబిఎం గ్రూప్ సభ్యులైన కోదాడ మండలం తొగర్రాయి గ్రామానికి చెందిన చిన్నపంగు విజయ్ కుమార్ వారి కుమార్తె చిన్నపంగు కాజల్ విజయ్ పుట్టినరోజు సందర్భంగా వారికి బ్లడ్



ఇచ్చారు.ఈ సందర్భంగా గ్రూపు సభ్యులు మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా ఎంతో మందికి రక్తాన్ని అందించి ప్రాణదాతగా నిలుస్తున్నా మని తెలిపారు.రాబోయే రోజులలో ఎంతోమందికి రక్తం అందించడానికి సహకరిస్తున్న గ్రూపు సభ్యులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. చిన్నపంగు విజయ్ కుమార్ గత మూడు సంవత్సరాల నుండి వాళ్ళ పాప పుట్టినరోజుని పురస్కరించుకొని ఎంబీఎం ట్రస్టు ద్వారా బ్లడ్ ఇవ్వడం జరుగుతుంది వారికి ఎంబిఎం ట్రస్టు సభ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంబిఎం ట్రస్ట్ సభ్యులు మాతంగి సురేష్,ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి
# ఉత్సవాలను ఊరూరా ఘనంగా నిర్వహించాలి



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 31.** బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 314 వ వర్ధంతి ఉత్సవాలను ఏప్రిల్ 2వ తేదీన మంగళవారం ఊరూరా ఘనంగా నిర్వహించాలని జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు బంబోతుల లింగా గౌడ్, జిల్లా అధ్యక్షులు మురళి గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్ లు పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జై గౌడ కార్యాలయంలో ఆదివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బహుజనుల ఆరాధ్య దైవం ఛత్రపతి శివాజీ సమకాలికులు, అనాటి నిరంకుశ రాజరికపు పాలకులకు వ్యతిరేకంగా బడుగు, బలహీన వర్గాలను ఏకం చేసి గోల్కొండ కోట తో పాటు తెలంగాణ ప్రాంతంలో సుమారు 32 కోటలను జయించి బడుగు బలహీనవర్గాలకు రాజ్యాధికారాన్నీ అందించిన భారతదేశపు తొలి గొప్ప బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. రవి అస్తమించని ప్రపంచాన్ని పాలించిన అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం చే గొప్పగా కీర్తించబడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్ర మరియు విగ్రహం లండన్ లో ప్రతిష్టాత్మక కేంబ్రిడ్జ్ యూనివర్శిటీ లో భద్రపరచి గౌరవించబడుతున్నదన్నారు. ఏప్రిల్ 2న గ్రామ గ్రామాన గౌడ సామాజిక వర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, గౌడ కులస్తులు పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమం జిల్లా నాయకులు ఎల్లారెడ్డి ప్రశాంత్ గౌడ్, అంకన్న గారి నాగరాజ్ గౌడ్, ఇందూరి సిద్ధా గౌడ్, కరోల శేఖర్ గౌడ్, పెద మల్లారెడ్డి సుదర్శన్ గౌడ్, ఫ్లెక్సీ ప్రశాంత్ గౌడ్, కోనాపూర్ స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చెడుపై మంచి సాధించిన విజయమే ఈస్టర్ డే





**బిచ్కుంద మార్చ్ 31 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో నిర్వహించిన ఈస్టర్ డే ప్రత్యేక ప్రార్థన లో చర్చ్ ఫాదర్ లు శైలేష్ మరియు అమృత్ రాజ్ మాట్లాడుతూ మానవాళిని పాపాల నుంచి విముక్తులను చేసేందుకు తనని తాను త్యాగం చేసుకున్న క్రీస్తు..తిరిగి వచ్చిన రోజు. ఇదే ఏసుని నిజమైన దేవుడిగా గుర్తించిన రోజు. చెడుపై మంచి ఎప్పుడూ విజయం సాధిస్తుందని చెప్పడమే ఈస్టర్ ఆంతర్యం. అందుకే సంబరంగా వేడుకలు జరుపుకుంటారు. ప్రార్థనలు చేస్తారు, అంతా కలసి విందులో పాల్గొంటారు అని అన్నారు. ప్రజలను వారి పాపాల నుండి రక్షించడానికి యేసు సిలువ వేయబడ్డాడు. ఆ రోజును గుడ్ ఫ్రైడేగా జరుపుకుంటారు. తాను సమాధి నుండి మూడవ రోజు పునరుత్థానంగా తిరిగి వస్తానని ప్రజలకి చెప్తాడు. యేసు పునరుత్థాన దినాన్ని ఈస్టర్‌గా జరుపుకుంటారు. ఈ సంవత్సరం మార్చి 31 న ఈస్టర్ వచ్చింది. క్రైస్తవులకు అత్యంత ముఖ్యమైన పండగలలో ఇది కూడా ఒకటి. యేసు మనుష్యకుమారునిగా జన్మించి మరణాన్ని ఓడించి సమాధి నుండి లేచిన రోజు ఆదివారం. అందుకే ఆదివారం ఈస్టర్ పండుగను జరుపుకుంటారు అని అన్నారు. ఈస్టర్ ఉదయం అందరూ స్మశానవాటికకు వెళ్లి క్రైస్తవ నాయకులతో కలిసి ప్రార్థనలు చేస్తారు. కుటుంబాలు తమ వారి సమాధిని శుభ్రం చేసి పువ్వులతో అలంకరిస్తారు. పునరుత్థానుడైన యేసు తమ వారిని క్షమించి స్వర్గానికి తీసుకువెళ్లాలని ప్రార్థిస్తారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ లతో పాటు భక్తులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటిన ఆటో డ్రైవర్ బద్దం నిశాంత్ రెడ్డి

- సకాలంలో ఓ నెగిటివ్ రక్తం అందజేత
- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 31.** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో రక్తహీనతతో బాధపడుతున్న నరసవ్వ అనే మహిళకు ఓనెగిటివ్ రక్తం అత్యవసరంగా కావడంతో వారికి కావలసిన రక్త నిలువలు రక్తనిధి కేంద్రంలో లభించకపోవడంతో ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు సహకారంతో భిక్కనూరు మండలం లక్ష్మీదేవిలపల్లి గ్రామానికి చెందిన బద్దం నిశాంత్ రెడ్డికి తెలియజేయడంతో వెంటనే స్పందించి కేబిఎస్ రక్తనిధి కేంద్రంలో సకాలంలో రక్తదానాన్ని చేసి ప్రాణాలను కాపాడడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ గా వృత్తిని నిర్వహిస్తూ ఎవరికైనా అత్యవసరంగా రక్తం కావాలని తెలియజేస్తే వెనువెంటనే స్పందించి ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తూ నేటి సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని,నేటి సమాజంలో చాలామంది దగ్గర సహాయం చేయడానికి కావలసిన డబ్బు, అవకాశాలు ఉన్నప్పటికీ స్పందించడం కరువైందని,ఎవరికి ఏమైతే మాకేంటి మాకు ఎలాంటి మాకు ఎలాంటి ఇబ్బందులు లేవు కదా అనే భావనలో ఉన్నారని,ఎలాంటి బంధుత్వం లేకున్నా ఆపదలో ఉన్నారంటే రక్తాన్ని ఇస్తున్న బద్దం నిశాంత్ రెడ్డికి ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలియజేశారు.

# సదాశివనగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ నియామకం



**సదాశివనగర్,మార్చి 31(ప్రజాజ్యోతి)** ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు సదాశివనగర్ మండల అధ్యక్షుడు జూకంటి సంగారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ అధ్యక్షుడు,ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ యూత్ ప్రెసిడెంట్లను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు ఎస్సీ విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు మద్దెల బాగయ్య తెలిపారు. గ్రామ అధ్యక్షుడుగా చిందం రాజయ్య, ఉపాధ్యక్షుడు నల్ల గంగారెడ్డి,కొరి అనిల్, కార్యదర్శి పి బాలాజీ, కార్యదర్శి నర్సయ్య, కోశాధికారి నారాయణ, గ్రామయూత్ అధ్యక్షుడు కోతి మహేందర్ రెడ్డి, యూత్ ఉపాధ్యక్షుడు సంపత్,అర్జున్,ప్రధాన కార్యదర్శి పోసాని భరత్, కార్యదర్శి టి శ్యాం ప్రసాద్, సోషల్ మీడియా వై సతీష్, గ్రామ బీసీ సెల్ అధ్యక్షుడు పోసాని శ్రీను, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి డి బాలకృష్ణ,గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సింగరాయపల్లి రాజేందర్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కొమ్ము సాయిలు, ఎస్సీ సెల్ గ్రామ జనరల్ సెక్రెటరీ జగ్గ రాజేందర్,గ్రామ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఫయాజ్, గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మండల అధ్యక్షులు సంగారెడ్డితో పాటు సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గాదరి శ్రీనివాస్ రెడ్డి, మండల జనరల్ సెక్రెటరీ లక్ష్మీపతి, మండల యూత్ అధ్యక్షుడు అన్వేష్ గౌడ్, ఎస్సీ విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడుమధ్యలో బాగయ్య, సీనియర్ నాయకులు కోతి లింభారెడ్డి, నల్ల మహిపాల్ రెడ్డి, నా రెడ్డి విట్టల్ రెడ్డి, జగ్గ బాలరాజ్, కోతి పెద్ద దేవరెడ్డి, ఆసరాజు, కోతి రఘుపతి రెడ్డి, బండభాగి రాజు, సంపత్ రాజయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ ఒక్కటో తేదీని ఫూల్స్ డేగా ఎందుకు పిలుస్తారు?

- కవి లెక్చరర్ ఉమా శేషారావు వైద్య






**కామారెడ్డిజిల్లా దోమకొండ, 31 మార్చి (ప్రజాజ్యోతి).** నవ్వడం ఒకభోగం,నవ్వకపోవడం ఒక రోగం .సరదా కోసం సృష్టించబడింది ఏప్రిల్ 1 ఒకటో తేదీ వస్తుందంటే చాలు చాలా మంది మిత్రులను శ్రేయోభిలాషులను ఫూల్స్ చేయాలనే ప్రణాళికతో బిజీ బిజీగా గడిపేస్తారు. వారు అప్రమత్తంగా లేని సమయంలో నీ వెనకాల ఏదో ఏదో ఉంది అని, లేదా ఏదైనా అబద్ధం చెప్పి నమ్మించడం చేసి ఫూల్ చేసే ప్రయత్నం చేస్తారు. ఇలాంటి సరదాలు కాసేపు హాస్యంగా నవ్వుకునేందుకు దోహదం చేస్తాయి. కలవరాన్ని దూరం చెయడానికి కూడా ఒక మందు ఏప్రిల్ ఒకటవ తేదీనే దీన్ని ఎందుకు నిర్వహిస్తారు? అనేదానికి ప్రత్యేకమైన ఆధారాలు లేవు. అయితే ప్రాచీన కాలం నుంచి ఈ రోజును సరదాదినంగా పాటించే సాంప్రదాయం ఉన్నట్లు తెలిసింది. ఇతరులను ఆటపట్టించి ఫూల్స్ చేయడం ద్వారా హాస్యాన్ని ఆస్వాదించడం కోసం అలా చేసేవారట ఈ సాంప్రదాయం జూలియన్ క్యాలెండర్ నుంచి మొదలైనట్లు చెబుతుంటారు. ఫ్రాన్స్ లో 11వ పోప్ చార్లెస్ పాత క్యాలెండర్ స్థానంలో రోమన్ క్యాలెండర్ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా అప్పట్లో ఏప్రిల్ 1వ తేదీని నూతన సంవత్సరంగా జరుపుకునేవారు. అయితే 1582 నుంచి జనవరి నెలలో కొత్త సంవత్సరాన్ని నిర్వహించడం మొదలుపెట్టారని ,ఎవరైనా ఏప్రిల్ 1న న్యూ ఇయర్ శుభా కాంక్షలు చెప్పినట్లయితే వారిని ఫూల్స్ గా భావించే వారని సమాచారం. వారిని ఏప్రిల్ ఫూల్స్ అని పిలిచే వారట అది క్రమేనా ఏప్రిల్ ఒకటి ఫూల్స్ డే గా మారినట్లు చరిత్రకారులు చెబుతుంటారు.ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ఏప్రిల్ ఒకటవ తేదీన ఫూల్స్ డేగా జరుపుకుంతారు. వాస్తవానికి ఈరోజును 1381లో మొదటిసారి జరుపుకున్నారు. ఇంగ్లాండ్ రాజు రిచర్డ్ 2 బొహేమియా రాణి అన్నే నిశ్చితార్థాన్ని ప్రకటించారు. అయితే ఈ ఎంగేజ్మెంట్ అని మార్చి 32వ తేదీగా ప్రకటించారు. అయితే తర్వాత తేరుకొని సరదా కోసం ఈ విధంగా చేశారని ప్రతితి. ఈ రోజున జోక్స్ వేయడం ఫన్నీ సన్నివేశాలతో ఏప్రిల్ ఫూల్ అనే అరుస్తూ హర్షం వ్యక్తం చేస్తారు. ఈ ఏప్రిల్ ఫూల్స్ డే న హని కలిగించని వినోదం కోసం కొంతసేపు నవ్వులు పంచుతూ మీ సృజనాత్మకతను పంచుకోవ ఆపడానికి ఇది ఒక జాలి రోజుగా జరపడం జరిగింది. 1392లో కొన్ని దేశాల్లో ఏప్రిల్ 1వ తేదీ మధ్యాహ్నం ముందు ఏప్రిల్ జోకులు వేయాలని నియమం ఉంది. ఏప్రిల్ ఫూల్ ప్రేమ, నవ్వుకు అంకితం చేయబడిన రోజు వయస్సుతో నిమిత్తం లేకుండా ఒకరిపై ఒకరు చిలిపి మాటలు జోకులు వేసుకుంటారు. .చిలిపి పనులతో సరదాగా తమ వయసుని మరిచి ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక ప్రపంచ సరదా దినం ఏప్రిల్ ఫూల్స్ డే సంతోషంగా ఆనందంగా జీవించే వ్యక్తులు ఎక్కువ కాలం జీవిస్తారని శాస్త్రీయంగా నిరూపించబడింది. ఎల్లప్పుడూ సంతోషంగా ఉండడానికి వేదికగా మారుతుం ది. ఈరోజు. సంతోషం గుండె ఆరోగ్యం,రక్తపోటు వంటి వాటిని నియంత్రిస్తుందని శాస్త్రీయంగా నిరూపితమైంది.కెనడా ఇటలీ, స్విట్జర్లాండ్, బెల్జియం వంటి దేశాల్లో తమ స్నేహితులు లేదా తమ బంధువులు తెలియకుండా' ఐ యాం ఫుల్' అనే కాగితాన్ని అంటించి ఆటపట్టించేవారట. ఈ సాంప్రదాయాన్ని ఇండియాలో కూడా పాటిస్తుంటారు.డెన్మార్క్ లో మే 1న ఫూ ల్స్ డే నిర్వహిస్థారు. .స్పెయిన్ లో ఏప్రిల్ 1వ తేదీన' హోలీ ఇన్నోసెంట్' నిర్వహిస్తారు. ఇరాన్ లో నూతన సంవత్సరం వేడుకల 13వ రోజు 'సిజదా బెదర్' పేరుతో ఫూల్స్ డేను జరుపుకుంటారు. చూశారుగా ఏప్రిల్ ఒకటవ తేదీ ఫూల్స్ డే ప్రత్యేకత. నవ్వించాలి. నవ్వుల పాలుచేయకూడదు. కొన్ని సందర్భాల్లో తప్పుడు సమాచారం ఇచ్చి ఆందోళనకు గురి చేయవద్దు. అలా చేస్తే లేనిపోని చిక్కుల్లో పడతారు. ముఖ్యంగా ఫేక్ మెసేజ్ ల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. నవ్వు నాలుగు క్షణాల ఆయు ష్షు పెంచుతుంది. నవ్వు నాలుగు విధాల చేటు అది శుద్ధ తప్పు.

# ఎంపీ ఎన్నికల్లో మన సత్తా చాటాలి

- ముందు భవిష్యత్తు బీఆర్ఎస్ దే
- కార్యకర్తలు అదేర్యపడవద్దు, అండగా మేము ఉంటాం
- మనపై కేసులు కావడం ఇది కొత్త కాదు



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 31.** జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని కామారెడ్డి అసెంబ్లీ స్థాయి బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయిసమావేశన్ని ఆదివారం సత్య గార్డెన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటాలని అన్నారు. ఈ సమావేశంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి తో పాటు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధనలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 100 రోజుల పాలనలో రైతులు ఆగమవుతున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అధికారి లోకి వచ్చాక పక్కన పెట్టారని ఆరోపించారు. వంద రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయక మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. డిసెంబర్ 9 నుండి 2000 పింఛన్ వృద్ధులకు, ఒంటరి మహిళలకు, 4000 ఇస్తామని, దివ్యాంగులకు 6000 ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి మూడు 100 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు రైతులకు రెండు లక్షల రుణమాఫీ 500 రూపాయల బోనస్ ఇవ్వడం లేదన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటిదాకా 100 రోజుల కాంగ్రెస్ పాలన తెలంగాణ ప్రజలకు ఏమిచ్చిందంటే 280 మంది రైతులు ఆత్మహత్యలు ఇచ్చిందన్నారు. మా బిఆర్ఎస్ నాయకులను కొనగలుగుతావేమో, పెద్ద ఎమ్మెల్యేలను మినిస్టర్లను కొంటావేమో మా కరుడుగట్టిన గులాబి కార్యకర్తలను కొనలేవనీ అన్నారు. మా ఉద్యమకారులను కొనలేవు అని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని కొనలేవనే విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తుపెట్టుకోవాలన్నారు. ప్రజల్లోకి వెళ్లిన తర్వాత మహిళల దగ్గరికి వెళ్ళినప్పుడు మహాలక్ష్మి 2500 వస్తున్నాయని, రైతుల వద్దకు వెళ్ళిన సమయంలో రెండు లక్షల రుణమాఫీ అయిందా అని 500 బోనస్ రూపాయలు ఇచ్చాడాని వారిని అడిగి, ఇవి మీకు రావాలి అంటే వారిని అడిగే దమ్మున్న నాయకులైన బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి జహీరాబాద్ ఎంపి గా గాలి అనిల్ కుమార్ ను గెలిపించి బిఆర్ఎస్ సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్, జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సురేందర్, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్ , బీఆర్ఎస్ నాయకులు.కామారెడ్డి నియోజకవర్గం నలుమూలల నుంచి భారీగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

- జిల్లా ఎస్పీ సిహెచ్ సింధు శర్మ



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి క్రైమ్ ప్రతినిధి మార్చి 31.** కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని ( ఏప్రిల్ 1వ తేది నుండి 07 వ తేదీ వరకు) పాటు జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్.పి. సిహెచ్.సింధు శర్మా ఐ.పి.ఎస్ ఆదివారం నాడు తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు.అలాగే ప్రజాధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి.హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు సహకరించాలని తెలిపిపారు.

## రెండు ఇసుక ట్రాక్టర్లు సీజ్



**పాల్వంచ ప్రజాజ్యోతి మార్చ్ 31.** మండలంలోని భవానిపేట గ్రామం లోని వాగు నుంచి, ఫరీద్ పేట గ్రామంలోని లోట్టి వాగు నుంచి అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను వేర్వేరుగా సీజ్ చేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ట్రాక్టర్ల యజమానులకు సూచించారు. ఎవరైనా ఇసుకను అక్రమంగా తరలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. సీజ్ చేసిన ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.



## సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన రివ్యూ మీటింగ్‌లో పాల్గొన్న రవీందర్ రెడ్డి



**బాన్సువాడ: ప్రజా జ్యోతి: మార్చి 31** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికార నివాసం నందు వారి అధ్యక్షతన జరిగిన జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల రివ్యు సమావేశంలో పాల్గొన్న బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఏనుగు రవీందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వైద్య %a% ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ , జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్ షెట్కార్ , నారాయణ్ ఖడ్ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఏనుగు రవీందర్ రెడ్డి , జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చంద్ర శేఖర్ , సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ పాల్గొన్నారు.

## బిచ్కుందలో గోవుల పట్ల
# జాగ్రత్తలు వహించండి



**బిచ్కుంద మార్చ్ 31 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో గత కొద్ది రోజులుగా ఆవులదొంగలు సంచరిస్తున్నట్లు ఆనవాళ్లు ఉన్నాయి కాబట్టి గోవుల యజమానులు జాగ్రత్తగా ఉండాలని హిందూ సంఘాల సభ్యులు తెలియజేశారు. గత నాలుగు నెలల నుంచి ఇప్పటివరకు 20 ఆవులు చోరీకి గురయ్యాయని ఒకరోజు క్రితం కూడా అవార శ్రీను ఇంటి ముందర కట్టేసిన నాలుగు ఆవులకు మత్తు ఇంజక్షన్ ఇచ్చి వాటిని దొంగిలించుటకు విఫల ప్రయత్నించారు వారి ప్రయత్నం ఫలించకపోవడంతో అక్కడి నుంచి దుండగులు పారిపోయారు. ఇట్టి విషయం అంతా కూడా సిసి రికార్డు నందు నిక్షిప్తమై ఉన్నందున గోవుల యజమానులు మరింత జాగ్రత్తగా ఉండాలని దొంగల పట్ల అప్రమత్తత పాటించాలని అనుమానితంగా ఎవరైనా సంచరించినట్లయితే స్థానిక బిచ్కుంద పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని హిందూ సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బీజేవైఎం యువ నాయకుడు శెట్పల్లి విష్ణు రామాలయం చైర్మన్ హాజీ ,బాల్ రాజ్ మాజీ రామాలయం చైర్మన్ బొమ్మల లక్ష్మణ్, భూమి ఫౌండేషన్ సభ్యులు హుండే బసవరాజ్ మరియు హిందూ సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

## చివరి సంతకం చేస్తా,
# కవయిత్రి: కందాళ పద్మావతి

**కామారెడ్డిజిల్లా దోమకొండ, 31 మార్చి ( ప్రజాజ్యోతి ) .**



రక్తం కారే కన్నుల శకుంతలై శపిస్తున్నా..
రాబందుల కూల్చే పెను గాలినై వీస్తున్నా..
రామబాణమై అక్షరాలనెక్కు పెడుతున్నా..
రావణ కాష్టం తప్పదు మదమెక్కిన మృగ జాతికి..
ప్రేమ రంగు పులుముకున్న రంగులఊసర వెల్లికి ..
సీత కాదు నేటి వనిత అశోక వనిని రోదించగ..
ద్రౌపదిలా కురులు విప్పి కురుక్షేత్ర మొనరిస్తా..
విశ్వారణ్యంలో నరసింహమై ఘర్జిస్తా..
విశ్వం సాక్షిగా విరాడ్రూపమై విజృంభిస్తా..
రాజ్యాంగపు పేజీలో శాసనమై హుంకరిస్తా..
అంపశయ్యపై జీవిత ఖైదునీకు లిఖిస్తా..
కాలే నా గుండెలోన చితిని నీకుపేరుస్తా..
నీ జీవన యవనికపై చివరి సంతకం చేస్తా..

## ఎంపీ బీబీ పాటిల్ పై అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

✻ జహీరాబాద్ బిజెపి మహిళా అధ్యక్షురాలు జ్యోతి పండల్



**జహీరాబాద్, మార్చ్ 31( ప్రజా జ్యోతి న్యూస్ )** ప్రజా ప్రగతి కోసమే ఎంపీ బీబీ పాటిల్ పార్టీ మారారని బిజెపి జహీరాబాద్ అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు జ్యోతి పండల్ అన్నారు. జహీరాబాద్ పార్లమెం ట్ అభివృద్దే లక్ష్యంగా బీబీ పాటిల్ విశేషంగా క్రృషి చేస్తున్నారు అని తెలిపారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటనను విడుదల చేశారు. బీబీ పాటిల్ తన స్వలాభం కోసం పార్టీ మారారని కొందరు పనిగట్టుకుని కా రు కూతలు కూస్తున్నారని, జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తున్న బీబీ పాటిల్ పై అసత్య ఆ రోపణలు మానుకోవాలని హితవు పలికారు. కొన్ని కోట్ల రూపాయలు కేంద్రం నుంచి తెచ్చి జాతీయ రహదారులు, రైల్వే లైన్, విద్యారంగం, తదితర అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, బీబీ పాటిల్ కు జనం నీరాజనం పలుకుతున్నారని అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో మరిన్ని నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేం దుకు జహీరాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## బీజేపీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు



**ఝరాసంగం, మార్చ్ 31( ప్రజా జ్యోతి న్యూస్ )** మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆదివారం నాడు బీజేపీ నాయకులు ఉమాకాంత్ పాటిల్ జోన్నెగవ్ ఎంపిటిసి విజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తన గెలుపుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని పార్టీ శ్రేణులకు బీబీపాటిల్ సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెపా తెలంగాణ సంగారెడ్డి జిల్లా కన్వీనర్గా కరణం వెంకట రవీందర్ ముదిరాజ్

-శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు -సబ్బండవర్గాలు



**పెద్ద శంకరం పేట ప్రజా జ్యోతి;**ఇటీవల హైదరాబాద్ లోని మెపా కేంద్ర కార్యాలయంలో జరిగిన మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సంగారెడ్డి జిల్లా, పఠాన్ చెరువు కు చెందిన కరణం వెంకట రవీందర్ ముదిరాజ్ ను మెపా తెలంగాణ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ గా నియమిస్తూ మేపా రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బొట్లపల్లి సంజీవన్ కుమార్ ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు డా.బోయినీ జగన్ మోహన్ ముదిరాజ్ లు నియామక పత్రాన్ని అందజేశారు. గతంలో రవీందర్ పెద్ద శంకరం పేట లో ఎల్ ఎఫ్ ఎల్ హెడ్ మాస్టర్ గా పని చేశారు. ఈ సందర్భం గా రవీందర్ ముదిరాజ్ కు అయన అభిమానులు, ముదిరాజ్ పెద్దలు, తదితరులు కులాలకు, సంఘాలకు అతీతంగా శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా నరేష్ ముదిరాజ్ మాట్లాడుతూ... జాతి అభివృద్ధి ఐక్యత కోసం అందరినీ కలుపుకుని ముందుకు వెళతామని అలాగే ముదిరాజ్ ల రిజర్వేషన్ సాధన కోసం కలిసి కట్టుగా కృషి చేస్తానని, అందుకోసం ఐక్య ఉద్యమాలు చేస్తాము అని అన్నారు.మెపా అభివృద్ధి కోసం అలాగే ముదిరాజ్ జాతి ఐక్యత కోసం సంగారెడ్డి జిల్లాలో కలిసి ముందుకు వెళతాను అన్నారు. నాపై నమ్మకంతో నాకు ఈ పదవి ఇచ్చినందుకు రాష్ట్ర కమిటీ సభ్యులకు,రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ , ప్రధాన కార్యదర్శి సంజీవన్ కుమార్,గౌరవ అధ్యక్షులు డా. జగన్ మోహన్ ముదిరాజ్ లతో పాటు అన్ని జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు, వివిధ మండలాల,గ్రామాల మెపా బాధ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## రాజ్యాంగ రక్షణ యాత్ర కరపత్రం అవిష్కరణ

**సిద్ధిపేట టౌన్ ప్రజాజ్యోతి :** న్యాయం, స్వేచ్ఛ ,సమానత్వం, సౌభ్రాతృత్వం మూల స్తంభాలుగా భారత రాజ్యాంగాన్ని బాబా సాహెబ్ అంబేద్కర్ రూపొందిస్తే కేంద్ర ప్రభుత్వ పాలనలో రాజ్యాంగంలోని మౌలిక సూత్రాల పునాదులు ధ్వంసం అవుతు న్నాయని జాతీయ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి వెన్న రాజు అన్నారు. రాజ్యాంగ పరిరక్షణకై జాతీయ మాల మహా నాడు ఆధ్వర్యంలో మహనీయుల మహోత్సవంలో భాగంగా రాజ్యాంగ రక్షణ యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ఆదివారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాజ్యాంగ రక్షణ యాత్ర కరపత్రికను సంఘం నాయకులు ఆవిష్కరించారు.సమావేశంలో వారు మా ట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థలను నిర్వీర్యం చేయడం వల్ల దేశ ఆర్థిక స్వావలంబనకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. అంతే కాకుండా కేంద్రంలో ఉన్న బిజె పి ప్రభుత్వం 400 సీట్లు ఇస్తే రాజ్యాంగం మారుస్తాం అని ప్రకటించేంత తెగించిందని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు నాయకులు సత్యనారాయణ, మల్లికార్జున్, దేవయ్య, ర్యాకం శ్రీరాములు, రాజయ్య, యాదగిరి, శ్రీనివాస్, రాజేం దర్, సతీష్, నవీన్, రాజయ్య, రాజు, హరీష్, అరుణ్, రవి, పాల్గొన్నారు.

# ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ కనుమరుగు

✻ మూడోసారి బిజెపి హ్యాట్రిక్ ఖాయం
✻ బిఆర్ఎస్ కాంగ్రెస్ రెండు ఒకటే
✻ బిజెపి మెదక్ ఎంపి అభ్యర్థి రఘునందన్ రావు



**జగదేవపూర్, మార్చి 31(ప్రజాజ్యోతి):** మెదక్ బిజెపి ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. ఆదివారం మండల బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఎస్వి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ మెదక్ జిల్లాలో మాజీ మంత్రి హరీష్ రావు దగ్గర అడుక్కునే నాయకుడు కావాలా లేదా ప్రజల పక్షాన పోరాటం చేసే నాయకుడు కావాలా మెదక్ జిల్లా ప్రజలే నిర్ణయించుకోవాలని కోరారు. 20 ఏళ్ల చరిత్ర కలిగిన బిఆర్ఎస్ కు రాష్ట్రంలో ఎంపీ అభ్యర్థులే కరువయ్యారని టికెట్లు ఇచ్చిన వారు కూడా పార్టీ నుంచి వెళ్లిపోవడం హాస్యస్పదమన్నారు. బిఆర్ఎస్ పై నమ్మకం లేకనే ఆ పార్టీ నేతలు పార్టీ నుంచి వెళ్లిపోవడం జరుగుతుందని ఎద్దేవా చేశారు. మెదక్ జిల్లా జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు లేరా స్థానిక నాయకులకు అవకాశం కల్పించకుండా స్థానికేతరులకు అవకాశం కల్పించడంపై ఏమిటని ప్రశ్నించారు. వెంకట్రామిరెడ్డి జిల్లా కలెక్టర్ గా ఉన్నప్పుడు తన జీవితం సుమారు 30 కోట్ల వరకు ఉంటుందని కానీ నేడు ఎంపీ అభ్యర్థిగా ప్రకటించడంతో 100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేస్తానని తెల్పటంపై ఏమిటని ప్రశ్నించారు. 100 కోట్లు ఏ విధంగా వచ్చాయని ఈ విషయాన్ని మెదక్ జిల్లా ప్రజలకు వెంకట్రామిరెడ్డి చెప్పాలని తెలిపారు. 125 ఏళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ కూడా స్థానిక నేతలు కరువయ్యారని ఆరోపించారు. మాజీ మంత్రి హరీష్ రావు ఆదేశాల మేరకే ఐదుగురు ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారని ఆరోపించారు. లోకసభ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో బిఆర్ఎస్ నామరూపాలు లేకుండా పోతుందని ఎద్దేవా చేశారు. కరోనా సమయంలో 80 కోట్ల ప్రజలకు కరోనా వ్యాక్సిన్ అందించిన ఘనత బిజెపి ప్రభుత్వానికి దక్కిందని ప్రధాని నరేంద్ర మోడీ ముచ్చటగా మూడోసారి గెలుపు ఖాయమని తెలిపారు. 192 ప్రపంచ దేశాల్లో సగం దేశాల్లో వ్యాక్సిన్ అందించిన ఘనత ప్రధాని మోడీకి దక్కిందన్నారు. మెదక్ జిల్లా ప్రజలు బిజెపి సంక్షేమ పథకాలను గుర్తుంచుకొని ఎంపీ అభ్యర్థిగా తమను గెలిపించాలని అభ్యర్థించారు. బిజెపితోనే దేశ భవిష్యత్తు ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రామ్ రెడ్డి, గురువారెడ్డి, ప్రసాద్ రావు, నాయకులు జిల్లా నాయకులు కృష్ణమూర్తి, రాములు, సాయిబాబా, శ్రీధర్, సుధాకర్, వెంకటేష్, మల్లేశం, బిజెపి మండల అధ్యక్షుడు ఐలయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి బాలరాజ్, రజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ నియోజకవర్గంలో భారీ చేరికలు



✻ లింగాయత్ లను ఓబీసీ లోకి చేర్చేందుకు సుముఖం
✻ మోడీ మూడోసారి ప్రధాని అవుతున్నారు
✻ జహీరాబాద్ నియోజకవర్గంలో ఎంపీ బీబీ పాటిల్ పర్యటన

**జహీరాబాద్, మార్చ్ 31( ప్రజా జ్యోతి న్యూస్)** లింగాయత్ లను ఓబీసీలో చేర్చేందుకు అనేక ప్రభుత్వ కార్యాలయాల మెట్లు ఎక్కానని జహీరాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ అన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలో పర్యటించారు. పర్యటనలో భాగం గా మొదటగా జహిరాబాద్ పట్టణంలో అనుభవ మంటపంలో లింగాయత్ ల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఎంపీ బీబీ పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వీర శైవ లింగాయత్ ఫెడరేషన్ చైర్మన్ గా నాకు బాధ్యతలు ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాద ములు అని ఆ బాధ్యతను నెరవేర్చ డానికి అహర్నిశలు కృషి చేశానని తెలిపారు. జాతీయ ఓబీసీ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ మన తెలంగాణ కు చెందిన వారు అయినందున, వారి సహకారంతో ఇప్పుడు లింగాయత్ లను ఓబీసీ లో చేర్చేందుకు సుము ఖంగా ఉన్నారు అని పేర్కొన్నారు. నూటికి నూరుశాతం రానున్నది బిజెపి బిజెపి ప్రభుత్వం అని, మునుపటి కన్నా రెట్టింపుగా కేంద్ర ప్రభుత్వ మద్దతుతో లింగాయ త్ సమాజాన్ని, జహీరాబాద్ నియోజక వర్గానికి సేవ చేస్తానని తెలిపారు. ఎంపీ బీబీ అల్గోల్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం అల్గోల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 70 మంది కార్యకర్తలు ఎంపీ బీబీ పాటిల్ సమక్షంలో బీజేపీ లో చేరారు. జహీరాబాద్ లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జహీరాబాద్, కోహిర్ మండలాలకు చెందిన గ్రామాల నుంచి 300 మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బీబీ పాటిల్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. అనేగుంట గ్రామంలో బీబీ పాటిల్ సమక్షంలో దాదాపు 50 మంది బీబీ పాటిల్ సమక్షంలో బిజెపి లో చేరారు.

## ఘనంగా పాచిబండ్ల ప్రదర్శన

భారీగా తరలివచ్చిన భక్తజనం
హాజరైన మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి



**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 31:** మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయ జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. జాతర ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన ఆదివారం పాచి బండ్ల ప్రదర్శన అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు వివిధ గ్రామాల నుండి వచ్చిన బండ్లు అందంగా ముస్తాబై ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు . జిల్లా నలుమూల వైపు నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు ఆలయ పూజారులు శివప్ప, రాజేష్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. భక్తుల సౌకర్యార్థం ఈవో మోహన్ రెడ్డి సిబ్బంది అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎలాంటి అవంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా స్థానికైతే రంజిత్ రెడ్డి సిబ్బందితో భద్రత కల్పించారు. అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి తునికి నల్ల పోచమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి ,శ్రీకాంత్ రెడ్డి ప్రభాకర్ చారి, రాములు పర్వతాలు, మహేందర్ నాయక్, బిక్షపతి లక్ష్మీనారాయణ గౌడ్ ,సునీత మహేష్, గ్రామ మాజీ సర్పంచ్ సాయిలు మాజీ ఉపసర్పంచ్ కొండర్ రెడ్డి మాజీ ఆలయ కమిటీ చైర్మన్ లు గోపాల్ రెడ్డి, సాయ గౌడ్, గ్రామ పెద్దలు మాజీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ ఎంపీ గెలిపిస్తే 100 కోట్లతో పివిఆర్ ట్రస్ట్



౯ నెలల్లోనే ఏడు ఫంక్షన్ హాల్లనిర్మాణం
ఉచితంగా కోచింగ్ నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తా
నాకు సేవ చేసే భాగ్యం కల్పించండి
ఒక్క రూపాయికి బిఆర్ఎస్ శ్రేణులకు ఫంక్షన్లు అందిస్తాం
భారీ మెజార్టీతో గెలిపించాలని టిఆర్ఎస్ కార్యకర్తలకు పిలుపు
మెదక్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి
హాజరైన ఎమ్మెల్యే సునీత రెడ్డి

**కౌడిపల్లి ప్రజాజ్యోతి మార్చి31** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ l మెదక్ ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపిస్తే 100 కోట్ల రూపాయలతో పివిఆర్ ట్రస్ట్ఏర్పాటు చేసి నిరుపేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఇతర గ్రూప్స్ పరీక్షల కోసం కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని మెదక్ టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి తెలిపారు మండల పరిధిలోని రాయలపూర్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ వచ్చే మెదక్ ఎంపీగా గెలిపిస్తే పివిఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి నిరుపేదలకు ట్రస్టు ద్వారా సేవలందిస్తానని తెలిపారు. పీడిగా, జాయింట్ కలెక్టర్ గా కలెక్టర్గా నిర్వహించిన విధులలో భాగంగా పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలతో అనుబంధం ఉన్నదని తెలిపారు సుదీర్ఘంగా మెదక్ గడ్డపై ఏడు సంవత్సరాలు వివిధ హోదాలలో నిజాయితీగా మచ్చలేని అధికారిగా పనిచేసి దేశంలో ఎక్కడా లేని విధంగా ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయడానికి అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపిస్తే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీమంత్రి హరీష్ రావు ల సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి శాయశక్తుల కృషి చేస్తానన్నారు పివిఆర్ ట్రస్టు ద్వారా లావాదేవీలు ఆన్లైన్ చేసి వెబ్సైట్లో ఉంచడం జరుగుతుందన్నారు విజయం సాధించిన వెంటనే 9 మాసాలలో ఏడు నియోజకవర్గాలలో 7 ఫంక్షన్ హాల్ నిర్మించి కేవలం ఒక్క రూపాయికే టిఆర్ఎస్ శ్రేణులకు సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే సునీత లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా తన గెలుపు కోసం వెంకట్రాంరెడ్డి ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. పరిపాలనపై మంచి అనుభవమున్న వ్యక్తి వెంకటరామిరెడ్డి అని తెలిపారు వెంకట్రాంరెడ్డిని మెదక్ ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించడానికి అందరూ కృషి చేయాలని బిఆర్ఎస్ కార్యకర్తలను ఉద్దేశించి తెలిపారు అనంతరం తునికి గ్రామ శివారులో వెలసిన శ్రీ నల్లపోచమ్మ జాతర ఉత్సవాలలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈవో మోహన్ రెడ్డి పూజారి శివప్ప ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, ఎంపీపీ రాజు నాయక్, వైస్ ఎంపీపీ నవీన్ కుమార్ గుప్తా, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సారా రామా గౌడ్, మండల ఎంపిటిసిల పోరం అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, నాయకులు దుర్గా రెడ్డి మహిపాల్ రెడ్డి ముకుంద రెడ్డి కొల్చారం ఎంపీపీ మంజుల కాశీనాథ్ నియోజకవర్గ టిఆర్ఎస్ ప్రముఖ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## ప్రభుత్వం పెన్షనర్ల హెల్త్ ట్రస్టు ఎర్పాటు చేయాలి

✻ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు గుండం మోహన్ రెడ్డి

**సిద్దిపేట మర్చి31, (ప్రజాజ్యోతి):** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సిద్దిపేట జిల్లా కార్యాలయాన్ని ఆ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండం మోహన్ రెడ్డి ఆదివారం సందర్శించారు.ఈ సందర్భముగా జిల్లా అధ్యకుడు అమ్మన చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండం మోహన్ రెడ్డి మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా అనేక రకాల బకాయిలు రాక విశ్రాంత ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని,వెంటనే అన్నిరకాల బకాయిలను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రోజురోజకీ అగ్గి మండుతున్న నిత్యావసర సరుకుల ధరలు, విశ్రాంత ఉద్యోగుల నిత్య జీవితంలో అనేక రకాల సమస్యలను సృష్టిస్తున్నాయి అని,వెంటనే బకాయి పడ్డ నాల్గు విడుతల కరువుభత్య బకాయిలను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విశ్రాంత ఉద్యోగులకు అన్ని రకాల వ్యాధులకు నాణ్యమైన ఉచిత వైద్యం అందించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వనికి విజ్ఞప్తి చేశారు. వెంటనే పెన్షనర్ల హెల్త్ ట్రస్టు ఎర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అశాస్త్రీయంగా చేస్తున్న కమ్యూటేషన్ వాల్యూ ఆఫ్ పెన్షన్ రికవరీని పన్నెండు సంవత్సరాలకు పరిమితం చేయాలన్నారు.జనవరి 2010 ముందు పదవీ విరమణ పొందిన వారికి జరిగిన న్యాయం తర్వాత ఉద్యోగ విరమణ పొందిన అందరికీ వర్తింప చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఒక రూపాయి కామ్యూట్ చెస్తే అనాడు సుమారు 125రూపాయలు చెల్లించి,దానిని 15సంవత్సారాలు రికవరీ చేశారని, తర్వాత ఉద్యోగ విరమణ పొందిన వారికి ఒక రూపాయి కమ్యూటేషన్ చేస్తే సుమారు 101 రూపాయలను చేయించి 15ఏండ్ల పాటు రికవరీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. వెంటనే.సి.వి.పి. రికవరీ కాలాన్ని 12 సంవత్సరాలకే కుదించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సిద్దిపేట జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ఆర్.రాజి రెడ్డి, జిల్లా ఆర్థిక కార్యదర్శి బాలయ్య, నంగునూర్ మండల శాఖ.అధ్యక్షుడు ఏ .భూం రెడ్డి, సిద్దిపేట మండల కార్యదర్శి రామస్వామి పాల్గొన్నారు.

## నీటిని విడుదల చేయండి



**తొగుట, మార్చి 31(ప్రజాజ్యోతి):** కూడ వెల్లి వాగులోని వాగులోకి నీళ్లను విడుదల చేయాలని కోరుతూ ఆదివారం దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మంత్రులను కలిసి విన్నవించుకున్నారు. రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, మరియు జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ రెడ్డి కలిసి ఎండాకాలం యాసంగి సాగులో దుబ్బాక నియోజకవర్గంలో వరి పంటలకు నీళ్లు అందక ఇబ్బందులు రైతులు పడుతున్నారని వెంటనే వాగులోకి నీళ్లు వదలాలని వారికి విన్నవించారు. వెంటనే మంత్రులు స్పందించి సంబంధిత ప్రిన్సిపాల్ సెక్రటరీ రాహుల్ బోజ గారికి ఆదేశాలు జారీ చేశారు సంబంధిత అధికారులు నీలను విడుదల చేయాలంటూ తెలిపారు. స్పందించిన మంత్రులకు చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మెరీడియన్ స్కూల్లో ఘనంగా కల్చరల్ కార్నివాల్



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** సిద్దిపేట పట్టణంలోని మెరీడి యన్ పాఠశాలలో శనివారం సాయంత్రం ఘనంగా పాఠశాల వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు వేసిన నాటకాలు, రకరకాల వేషధారణలు, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సంవత్సరంలో పిల్లల ప్రగతికి సంబంధించి అకాడమిక్స్ లో భాగంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెరిట్ బహుమతులు అలాగే క్రమశిక్షణకు సంబంధించి మెమెంటోలు అందజేశారు. రకరకాల వేషధారణల తో నృత్యాలు చేసిన విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. చిన్నారులు తల్లిదండ్రుల గొప్పతనం గురించి చేసిన నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.2వ తరగతి చిన్నారులు వారి తండ్రులతో కలిసి చేసిన నృత్యం అందరి మనసును కదిలించింది. పాఠశాల డైరెక్టర్లు పాఠశాల డైరెక్టర్స్ దేవేందర్ రెడ్డి రాజా వెంకట్ రెడ్డి ప్రిన్సిపల్స్ ప్రిన్సిపల్స్ రాజేందర్ రెడ్డి మరియు సౌజన్య మాట్లాడుతూ నాణ్యమైన విద్యను, విద్యతో పాటు విద్యార్థులను ఆటలలో, వివిధ రంగాలలో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్న పాఠశాలగా రాణించేందుకు ప్రోత్సహిస్తున్న అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మెరీడియన్ పాఠశాల వ్యవస్థాపకులు డైరెక్టర్లు,దేవేందర్ రెడ్డి రాజా వెంకట్ రెడ్డి, ప్రిన్సిపల్స్,రాజేందర్ రెడ్డి, సౌజన్య ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తడి పొడి చెత్తను వేరు చేద్దాం

- దోమలు ఈగలను నివారిద్దాం
- బాల గోకులం ఆధ్వర్యంలో ర్యాలీ

తాండూర్ మార్చ్ 31 ప్రజా జ్యోతి :- తాండూర్ పట్టణంలోనీ బాల గోకులం సేవా భారతి ఆధ్వర్యంలో తడి పొడి చెత్త సేకరణ అంశంపై ర్యాలీ నిర్వహించారు. ఆదివారం రోజు పట్టణంలోని ఆదర్శ నగర్,తులసి నగర్ కాలనీలలో చెత్త సేకరణ, ప్లాస్టిక్ వాడకంపై ప్రజలకు అవగాహన కలిగిస్తూ ర్యాలీ నిర్వహించామని ఉపాధ్యాయుడు కొత్త శ్రీనివాస్ చెప్పారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్లలోని తడి పొడి చెత్తను ఎక్కడపడితే అక్కడ పార వేయకుండా పురపాలక సంఘం ద్వారా వచ్చే చెత్త సేకరణ వాహనంలో కార్మికులకు అందజేయాలని పురవీధులలో ర్యాలీ నిర్వహించామని పేర్కొన్నారు. ప్లాస్టిక్ కవర్లు, ఇండ్లలో మిగిలిన



తడి పొడి చెత్త( అన్నము కూరగాయలు) వంటి వాటిని సమీపంలోని మురుగు కలవలలో కానీ నీటి కుంటలలో వేయడం వలన దోమలు, ఈగలు, పందులు అధికంగా చేరడంతో కాలనీవాసులకు అనేక రకాల అనారోగ్యాలకు గురికాక తప్పదని హెచ్చరించారు. ప్రతి అంశం పైన అవగాహన కలిగి ఉంటే అరికెల ను కాపాడుకోవడంతో పాటు కాలనీ సైతం పరిశుభ్రంగా ఉంచగలుగుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాల గోకులం సేవా భారతి ఆశ్రమం మాతాజీలు నిర్మల, లక్ష్మీ, అనసూయ, సంగీత, భారతి , ఉపాధ్యాయులు సుంకరి శంకరప్ప , కొత్త శ్రీనివాస్ మరియు బాలగోకులం కు చెందిన బాల బాలికలు కాలనీవాసులు పాల్గొన్నారు.

## వికారాబాద్లో ఘనంగా ఈస్టర్ వేడుకలు

ఈస్టర్ వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్ ప్రతినిధి, మార్చి 31(ప్రజా జ్యోతి): వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని చర్చిలలో కనుల పండుగగా ఈస్టర్ వేడుకలు జరిగాయి. క్రీస్తు ప్రభువు పునరుత్థానం చేసిన మహోన్నత రోజు ఈస్టర్ అని క్రైస్తవులు పునరుత్తాన శక్తితో





ఆధ్యాత్మికంగా పునీతులు కావాలని క్రైస్తవ పాస్టర్లు ఉద్బోధించారు. గుడ్ ఫ్రైడే రోజు సిలువపై ఆసువులు బాసిన ఏసుప్రభువు మూడవరోజు సమాధి నుంచి తిరిగి లేచిన దినాన్ని క్రైస్తవులు ఈస్టర్ డే గా ఘనంగా జరుపుకుంటారు. ఈస్టర్ను పురస్కరించుకొని ప్రార్థన మందిరాల ప్రాంగణమంతా భక్తులతో కిక్కిరిసిపోయింది. జిల్లా వ్యాప్తంగా ఈస్టర్ వేడుకలను క్రైస్తవులు ఆదివారం ఘనంగా జరుపుకోన్నారు. ముఖ్యంగా జిల్లా కేంద్రంలోని ప్రధాన చర్చిలలో జరిగిన పునరుత్థానం కార్యక్రమంలో పాల్గొన్న పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేసి క్రైస్తవులకు సందేశం అందించారు. లోక రక్షకుడు, మన పాపాలను తన రక్తంతో కడిగారని, ఆ ఏసు ప్రభువు మరణించాక సమాధి చేసిన మూడు రోజుల అనంతరం మళ్లీ తిరిగి లేచాడని వివరించారు. దయామయుడు చల్లని చూపు ప్రజలపై ఉండాలని ప్రార్థించారు. ఏసుక్రీస్తు ప్రజలను కాపాడడానికి భూమి పైకి వచ్చిన రోజునే ఈస్టర్ గా జరుపుకుంటామని చెప్పారు. క్రీస్తు ప్రభువు పట్ల విశ్వాసం కలిగిన వారికి అనుగ్రహం ఎల్లవేళలా ఉంటుందన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈస్టర్ వేడుకలలో పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుప్రభు కృపతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని ఆశించారు.

## ఉపాధి హామీ చట్ట రక్షణకై పోరాటాలకు సిద్ధం కావాలి

**వ్యకాసం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అంజయ్య జగన్**
**ఉపాధి హామీ కూలీలకు రోజు కూలీ రూ. 600 ఇవ్వాలి**

యాచారం, మార్చి 30 (ప్రజాజ్యోతి): తమ్మలోనిగుడలో శనివారం ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు అంజయ్య, కార్యదర్శి జగన్ సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ కూలీలకు క్రమం తప్పకుండా పే స్లిప్పులు ఇవ్వాలన్న నిబంధన ఉన్నా రెండు నెలలుగా కూలీలకు పే స్లిప్పులు ఇవ్వడం లేదన్నారు. గ్రామంలో ఆరు వారాలుగా పనిచేస్తున్న కూలీలకు నేటికీ డబ్బులు రాలేదని డబ్బులు వెంటనే విడుదల చేయాలని అన్నారు. కనీస వేతన చట్టం ప్రకారం కూలీలకు రోజు కూలి రూ. 600లు ఇవ్వకపోగా 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి రూ. 28 పెంచి ఉపాధి కూలీలకు ఏదో ఒరగపెట్టామని కేంద్ర బిజెపి ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని అన్నారు. రెండు పూటలా ఫోటోలు తీయడం ఇతర కొత్త మార్పులతో భవిష్యత్తులో కూలీలకు ఉపాధిని దూరం చేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని తీసివేయడం ఖాయమని ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవడానికి పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని కూలీలకు పిలుపునిచ్చారు.



# పార్లమెంట్ ఎన్నికల్లో రంజిత్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపిద్దాం

- ప్రతి కార్యకర్త విజయం కోసం శ్రమించాలి:ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి
-పరిగి ఎమ్మెల్యే పార్టీ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి

తాండూర్ మార్చి 31 ప్రజాజ్యోతి:- ప్రస్తుతం జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో చెవిలో పార్లమెంటు అభ్యర్థిగా బరిలో ఉంటున్న






గడ్డం రంజిత్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపిద్దామని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిలు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం రోజు తాండూరు పట్టణంలోని క్లాసిక్ గార్డెన్లో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ
శాసనసభ ఎన్నికలలో ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాల హామీలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అప్పట్లో ఎన్ని కల్లబొల్లి మాటలు చెప్పినా కాంగ్రెస్ కార్యకర్తలు ఒకే మాటపై నిలబడి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని గుర్తు చేశారు. ఇప్పుడు జరగనున్న పార్లమెంటు ఎన్నికలలో సైతం అదే తరహాలో మళ్లీ చెప్పడానికి మాయగల్లు వస్తారని ఆ మాటలు వింటే మనం మోసపోతాం అంటూ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

**కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అమలు చేయడంలో న్యాయం చేసే ఏకైక ప్రభుత్వమని వైశ్య కార్పొరేషన్ రాష్ట్ర చైర్పర్సన్ కల్వ సుజాత పేర్కొన్నారు. గత ప్రభుత్వం కాంగ్రెస్ కార్యకర్తలను ఎన్ని ఇబ్బందులకు గురి చేసినప్పటికీ కార్యకర్తలు తిరుగు లేని శక్తిగా ముందుకు వెళ్లారని చెప్పారు. అంతేకాదు కేంద్రంలోని మతోన్మాద బీజేపీ పార్టీని చిత్తుగా ఓడించాలని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర కార్యకర్తలకు మరింత బలాన్ని ఇచ్చిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాం ఇప్పుడు జరగనున్న పార్లమెంటు ఎన్నికలలో కూడ కేంద్రంలో అధికారంలోకి రావడానికి పనిచేద్దామని కార్యకర్తలకు సూచించారు.

**ఎంపిక గెలిపించండి సేవకుడిగా పని చేస్తా**
**కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి**

తనను కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చాను నన్ను గెలిపిస్తే మీకు సేవకుడిగా పని చేస్తానంటూ చెవిలా పార్లమెంటు అభ్యర్థి ఎంపీ రంజిత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలను వంద రోజుల్లో పూర్తి చేశారని చెప్పారు. ప్రస్తుతం పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా ఉన్నాను నన్ను ఆదరించండి నేను మీకు సేవ చేస్తానని చేవెళ్ల పార్లమెంటు యంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి పేర్కొన్నారు. కార్యకర్తలు నమ్మకంతో పని చేయండి మీకు అండగా ఉంటానన్నారు.

## నియోజకవర్గంలో ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు

- మతాలకు అతీతంగా పండుగలు జరుపుకుందాం
-మెథడిస్ట్ సెంట్రల్ చర్చిలో తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూర్ మార్చి 31 ప్రజా జ్యోతి :- తాండూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఈస్టర్ పండుగ వేడుకలు ప్రత్యేక ప్రార్థనల మధ్య భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.





ఆదివారం రోజు తాండ్రు పట్టణంలోని మెథడిస్ట్ సెంటర్ చర్చిలో జరిగిన ప్రత్యేక ఈస్టర్ పండుగ వేడుకలలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొని క్రైస్తవులకు ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా తాండూరు మెథడిస్ట్ సెంట్రల్ చర్చి డివిస్ కోట్రికా జనార్ధన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రార్థన కూటమిలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడ శాంతి మార్గంలో పయనించే విధంగా ఏసుక్రీస్తు ప్రభువు వారు 2024 సంవత్సరాల క్రితం ఈ లోకంలోకి రావడం సన్మార్గంలో నడిపించే విధంగా వేల సంవత్సరాల క్రితం బైబిల్ పఠనం రూపొందించడం సంతోషకరమన్నారు. ప్రతి క్రైస్తవుడు కూడా సన్మార్గంలో నడుస్తూ ప్రశాంతవంతమైన విధంగా కృషి చేయడం అభినందనీయమన్నారు. అదేవిధంగా పట్టణ శివారులోని నజరేతు ప్రేయర్ హాల్ నందు పాస్టర్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈస్టర్ పండుగ వేడుకలలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొని క్రైస్తవులకు శుభాకాంక్షలు చెప్పారు. అలాగే తాండూరు మండలం గ్రామంలో మెథడిస్ట్ చర్చి పాస్టర్ భాస్కర్ ఆధ్వర్యంలో అంతరం గ్రామ శివారులోని ఈస్టర్ గుట్ట వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఇటి కార్యక్రమంలో పలువు క్రైస్తవ సోదరీ సోదరీమణులు భారీగా తరలివచ్చారు.

## ప్రమాదం జరిగితే తప్ప అధికారులు స్పందించరా..?

-ప్రమాదంలో ఉన్న మెయిన్ లైన్ విద్యుత్ స్తంభాలు.
- ప్రణాపయస్థితిలో ఉన్నామంటున్న ప్రజలు.

నవాబుపేట్ మార్చి 31 (ప్రజా జ్యోతి) మెయిన్ లైన్ విద్యుత్ స్తంభాలు నేలకు తాకడానికి ఒరుగుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారని



పూలపల్లి సిద్ధలూరు గ్రామ ప్రజలు అంటున్నారు. ప్రమాదం జరిగితే తప్ప అధికారులు స్పందించే విధంగా లేరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిద్ధలూరు నుండి పూలపల్లి గ్రామానికి కరెంటు సరఫరా మెయిన్ రోడ్డు మార్గంలో ఉన్న విద్యుత్ స్తంభాలు నేలకు తాకడానికి వరుగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక స్తంభం అయితే చెట్టుకు ఆనుకొని ఉండడంతో ఆస్తంభము ఇంక నిలబడి ఉందన్నారు. ఒరిగిన విద్యుత్ స్తంభాలు పంట పొలాలలో పడితే ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని వారు అంటున్నారు. కాంట్రాక్టర్లు స్తంభాల ఏర్పాటుకు ఎక్కువ లోతు గుంత తీసి స్తంభాలను పాత వలసింది పోయి పై పైనే గుంత తీస్తూ పాతడం వల్ల ఈ సమస్యలు తలెత్తుతున్నాయని అంటున్నారు.మెయిన్ లైన్ కావడంతో గాలి దుమారం పెట్టినప్పుడు ఈ స్తంభాలు భూమిపై పడే అవకాశం ఉందని,



అలా జరిగితే ప్రాణ నష్టం భారీ స్థాయిలో జరిగే అవకాశం కూడా ఉందని ప్రజలు అంటున్నారు. కాంట్రాక్టర్లు విద్యుత్ స్తంభాలు పాతేటప్పుడు వాళ్ళు ఏం చేస్తున్నారు ఎలా చేస్తున్నారు కూడా పై అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టుల ఇష్టానుసారంగా పనిచేస్తున్నారు. ఏదైనా ఇబ్బందులు జరిగితే అధికారులు స్పందించడం కాదు సమస్య జరగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు నిర్లక్ష్యం చేస్తే ఏ సమస్య జరుగుతదో తెలియదు కానీ ఉన్నత స్థాయి అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకొని వంగిన స్తంభాలను సరిచేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## వేద పాఠశాల అభివృద్ధికి నా వంతు పూర్తి సహకారం అందిస్తా

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్

నందిగామ, మార్చి 31(ప్రజాజ్యోతి): రంగా రెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం కిషన్ నగర్ గ్రామ శివారులో కాశి వేద పాఠశాలలో కాశీ జగద్గురు చంద్రశేఖర శివచార్య స్వామిని కలసి ఆశీస్సులు తీసుకున్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్, అనంతరం షాద్ నగర్ పట్టణానికి చెందిన దాత సురేష్ కుమార్ ఆధ్వర్యంలో వేద పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు



కాశీ జగద్గురు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశాల విశ్వం దంపతులు, వేద పాఠశాల అభివృద్ధి కమిటీ సజ్జల కాశీనాథ్,అగ్గనూర్ బసవేశ్వర్, భువనేశ్వర్, వేద పాఠశాల అర్చకులు సంగయ్య, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ ఎంపీటీసీ చెంది తిరుపతిరెడ్డి, అగ్గనూర్ నందు, జగదీశ్వర్, రవితేజ మార్గం రాజేష్, మాణిక్య%శీ%, రాఘవేందర్,రాం మోహన్,సురేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చాడయ్యో.. సామి..

అందరివాడై.. అంచనాలకు అందనివాడై..
సామాన్యులను సైతం పలకరిస్తూ..
నేతలకు, కార్యకర్తలకు ప్రాణమిస్తూ..
సీఎంగా రేవంత్ రెడ్డి స్టైలే వేరు..
ప్రతాప్ రెడ్డి మనవడు వేదాన్ష బర్త్ డే కు వచ్చి
ఆశ్చర్యంలో ముంచెత్తిన రేవంత్

కొత్తూరు మార్చి 31 (ప్రజా జ్యోతి)
ఏడు సంవత్సరాల అవతల.. కొండల్లో..కోనల్లో.. మర్రిచెట్టు తొర్రలో.. అంటూ చిన్నప్పుడు అంత అవలీలగా అందని వాటి గురించి కథలుగా చెప్పేవారు.. గత ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి కేసీఆర్ పరిస్థితి కూడా అలాగే ఉండేది.. సామాన్యులను, పార్టీని నమ్ముకున్న నేతలను కార్యకర్తలను పక్కన పెడితే.. కనీసం ఎమ్మెల్యేలు, మంత్రులకు కూడా ఆయన సమయం ఇచ్చేవారు కాదు.. గద్దర్ లాంటి తెలంగాణ యోధుడు కూడా రెండు గంటలు ఆయన కోసం పడి గాపులు పడిన సందర్భం.. కట్ చేస్తే సీను మారింది.. సీఎంగా రేవంత్ స్టైలే వేరు.. నేతలు, కార్యకర్తలు మాత్రమే కాదు.. సామాన్యులు సైతం రేవంతన్న.. అని ప్రేమగా పిలిస్తే చాలు.. వస్తాడు.. పలకరిస్తాడు.. సమస్య చెప్తే వెంటనే పరిష్కరిస్తాడు.. ఇది రేవంత్ రెడ్డి స్టైల్.. ముఖ్యమంత్రిగా కేసిఆర్ కు పూర్తి భిన్నంగా ముందుకు వెళుతున్న రేవంత్ రెడ్డి తీరు అందరినీ ఆకట్టుకుంటుంది. గతంలో ఆసుపత్రిలో ఓ మహిళ పిలిస్తే వెళ్లి వెంటనే సమస్యను పరిష్కరించిన ఉదంతం ఇందుకు ఉదాహరణ. అదేవిధంగా ప్రజా దర్బార్ ను నిర్వహించి సామాన్యలను కలుస్తూ కొత్తగా ముందుకు వెళుతున్నాడు. తాజా వివరాల్లోకి వెళితే..
శుక్రవారం రాత్రి శంషాబాద్ లో క్లాసిక్ గార్డెన్ లో మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి ఇంట్లో ఓ విందు కార్యక్రమం జరిగింది. మాజీ ఎమ్మెల్యే మనవడు వేదాన్ష్ పుట్టినరోజు వేడుక. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరుకావడమే కాకుండా,





ఉమాజీ ఎమ్మెల్యే పిలవగానే ఫంక్షన్ కు వచ్చి మరి పనిలో పనిగా పార్టీ ప్రముఖులను కార్యకర్తలను అందరిని ప్రత్యేకంగా కలిసి అందరితో ఆప్యాయతగా మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి రాక కోసం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మరో సీనియర్ నాయకులు తాంద్ర కాశీనాథ్ రెడ్డి కృషి చేయడం విశేషం. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి కాశీనాథ్ రెడ్డిలు ముఖ్యమంత్రికి స్వాగతం పలకడం విశేషం.
ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో ముఖ్యమంత్రి రేవంత్ ఎప్పుడు కలిసినా చనువుగా మాట్లాడి నియోజకవర్గ సమస్యలు అడిగి తెలుసుకుంటారు. మరోవైపు కాశీనాథ్ రెడ్డి లాంటి నాయకులను కూడా ఎంతో ఆప్యాయంగా పలకరించారు. అక్కడే ఉన్న సామాన్యులతో సైతం మాట్లాడడారు. కాంగ్రెస్ కార్యకర్త ఎండి ఖాదర్ గోరిని సైతం కరాచలనం చేసి సీఎం ఒక సాధారణ వ్యక్తిగా వ్యవహరించారు. ఫోటోలు దిగి వెళ్లిపోయారు. ఏ ముఖ్యమంత్రికైనా ప్రజలు ఇస్తేనే రాజరికం చేతికి వస్తుంది. కానీ సింహాసనం ఎక్కాక తమకు మెట్లుగా ఉపయోగపడిన నాయకులను, కార్యకర్తలను, ఓట్లు వేసిన సామాన్య ప్రజలను మరచిపోతుంటారు. అలా మరిచిపోకుండా ప్రతి ఒక్కరిని గుర్తు పెట్టుకొని ప్రేమను పంచుతూ ముందుకు సాగుతూ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేస్తున్నారు ముఖ్యమంత్రి. దటీజ్ ..రేవంత్ రెడ్డి.. ఇదిలా ఉంటే గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ఇంటికి స్వయంగా వచ్చి పార్టీలోకి ఆహ్వానించడం ఇప్పుడు నియోజకవర్గ ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. రాబోయే రోజుల్లో ప్రతాప్ రెడ్డికి మంచి రాజకీయ భవిష్యత్తు ఉందని పలువురు నియోజకవర్గంలో చర్చించుకుంటున్నారు.

### మోట్లపల్లిలో నూతన ఆలయాల్లో
## గ్రామస్తుల ప్రత్యేక పూజలు



**కాల్వ శ్రీరాంపూర్ ,( ప్రజా జ్యోతి), మార్చి 30 :** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోనిమోట్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయం ఆంజనేయ తదితర దేవాలయాల్లో శనివారం రోజున పురోహితుడు సతీష్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు హెూమం కుంకుమ పూజ తదితర కార్యక్రమాలు చేపట్టి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఎంపీటీసీ బోలమల్ల కౌసల్య శంకరయ్య మాజీ సర్పంచులు గోనే శ్యామ్ తుల మనోహర్ రావు ముద్దసాని రాజయ్యముద్దసాని రవి గాదర్ల వెంకట్రాజం ముద్దసాని సమ్మయ్య దోమటి భాస్కర్ గాదర్ల శ్రీనివాస్ సంగా ప్రభాకర్ రెడ్డిరూపు రెడ్డి మోహన్ రెడ్డి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పణ



**జ్యోతినగర్, (ప్రజా జ్యోతి), మార్చి 31:** పాలకుర్తి మండలం పూట్నూరు గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నాడు పోచమ్మ తల్లికి బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా వారు డప్పు చప్పులతో బైండ్ల వాళ్ళ ఆటలతో గ్రామంలో .. మహిళలు నెత్తిన బోనం ఎత్తుకొని గ్రామంలో ఉన్న అన్ని పోచమ్మ తల్లులకు బోనాలను సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో కొలిపాక గట్టయ్య పొన్నం స్వామి, సిద్ధరాజు చొప్పరి లచ్చయ్య, వేల్పుల పున్నం సాగర్ రాం బాబు, నరసయ్య పోశయ్య, ఓదేలు, సతీష్ తో పాటుగా గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### నూతన వధూవరులను
## ఆశీర్వదించిన కేకే మహేందర్ రెడ్డి



**ముస్తాబాద్ మార్చి 31(ప్రజాజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని గూడెం గ్రామంలో రెండు రోజుల క్రితం కాంగ్రెస్ నాయకులు లింగంపల్లి ఎల్లాగౌడ్ కుమారుడి వివాహం జరుగగా నిన్నటి రోజు గూడెం గ్రామంలో వారి స్వగృహంలో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించిన సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్,ప్యాక్స్ వైస్ చైర్మన్ నిమ్మల రవి,మాజీ ఏఎంసీ చైర్మన్ అంజన్ రావు,ఉచ్చిడి బాల్ రెడ్డి మరియు సీనియర్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఆదివారం కూడా
## విధుల్లో విద్యుత్ అధికారులు

ఇయర్ ఎండింగ్ లెక్కల్లో తల మునకలైన విద్యుత్ సిబ్బంది



**మంథని, మార్చి 31 (ప్రజా జ్యోతి)** ఆదివారం రోజు సెలవు దినమైన మంథని విద్యుత్ కార్యాలయంలోని సిబ్బంది విధులు నిర్వహిస్తుండడం గమనార్హం. కరెంట్ బిల్లు కట్టడానికి వచ్చే వారి సౌకర్యార్థం ఆదివారం కూడా ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు బిల్ కలెక్టర్ ఒకరు మాత్రమే విధులు నిర్వహిస్తారు. కానీ ఇయర్ ఎండింగ్ మార్చ్ 31 కావడంతో విద్యుత్ సిబ్బంది మొత్తం విధుల్లో తలమునకలు కావడం వారి విధి నిర్వహణ కు దర్పణం పడుతుంది. మంథనిలో ఏఈ, మల్లయ్య విద్యుత్ వినియోగదారులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.

## కరెంట్ షాక్‌తో మహిళ మృతి


- తప్పనిసరిగా ఎర్త్ కనెక్షన్ పెట్టుకోవాలి
- విద్యుత్ అధికారుల సూచన

**మంథని, మార్చి 31( ప్రజా జ్యోతి )** మంథని మండలం విలోచవరం గ్రామంలో ఆదివారం ఉదయం విద్యుత్ షాక్ తో బోగిరి లక్ష్మి (45) అనే మహిళ మృతి చెందారు. ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో కూలర్ పక్కకు జరుపుతుండగా ఈ షాక్ జరిగినట్లు తెలుస్తుంది. వేసవి కాలం కావడంతో కూలర్లు, ఏసీ కనెక్షన్లు ఉన్నవారు తప్పనిసరిగా ఎర్త్ కలెక్షన్ ఇచ్చుకోవాలని విద్యుత్ అధికారులు తెలిపారు.



## పట్టణంలోని సీసీరోడ్లపై ప్రయాణం నరకమే..

- మెట్‌పల్లి పట్టణంలో నరకాన్ని తలపిస్తున్న సీసీరోడ్ల దుస్థితి
- రోడ్ల దుస్థితి పై చోద్యం చూస్తున్న అధికారులు నాయకులు
- కొత్త ప్రభుత్వమైన సీసీరోడ్ల దుస్థితిని బాగు చేయాలని ప్రజల విజ్ఞప్తి





**మెట్‌పల్లి ప్రతినిధి మార్చ్ 31 ( ప్రజా జ్యోతి) :** అంగట్లో అన్నీ ఉన్న అల్లుడి నోట్లో శని అన్న చందంగా మెట్ పల్లి పట్టణంలోని సీసీ రోడ్ల పరిస్థితి దయనీయంగా తయారైంది.. పట్టణంలో ఏ సిసి రోడ్లను చూసుకున్నా గుంతల మయంగా మారి బాటసారులను, వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. రోడ్లన్నీ గుంతల మయం కావడం రోడ్లను చూసిన అధికారులు, నాయకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై మెట్ పల్లి పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ పనులను చేపట్టి సీసీ రోడ్ల మరమ్మతులు చేపట్టాలని ఆయా వార్డుల ప్రజలు కోరుతున్నారు..

**వివరాల్లోకి వెళితే**

**మెట్‌పల్లి పట్టణంలో నరకాన్ని తలపిస్తున్న సీసీరోడ్ల దుస్థితి**

మెట్‌పల్లి పట్టణంలో సిసి రోడ్ల దుస్థితి నరకాన్ని తలపిస్తుందని పలువురు పేర్కొంటున్నారు. ఈ రోడ్లపై వాహనదారులు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు నడుస్తున్నప్పుడు గుంతలో పడి గాయాల పాలవుతున్నట్లు గాయాల పాలైన వారు పేర్కొన్నారు. ఆయా వార్డుల్లో ఎక్కువగా గుంతలు ఉండడంతో వాహనాలు చెడిపోతున్నాయని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు రోడ్ల పైన దృష్టి సారించాలన్నారు.

**రోడ్ల దుస్థితి పై చోద్యం చూస్తున్న అధికారులు నాయకులు**

పట్టణంలో రోడ్ల దుస్థితిని అధికారులు నాయకులు చూసి చూడనట్లు వ్యవహరించడంపై పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సుమారుగా మూడు సంవత్సరాల కాలంగా రోడ్ల దుస్థితి ఇదేవిధంగా తయారయింది. ఈ రోడ్ల పైన నడవాలంటే ప్రయాణం చేయాలంటే భయాందోళనకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు నాయకులు సిసి రోడ్ల దుస్థితిని అతి తొందరగా పనులు చేపట్టి ప్రజలకు అంతరాయం కలగకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

కొత్త ప్రభుత్వమైన పట్టణంలోని సీసీ రోడ్ల దుస్థితిని బాగుపరిచి ప్రజలను ఆదుకోవాలని ప్రజల విజ్ఞప్తి. గత ప్రభుత్వ వైఫల్యం కారణంగా సిసి రోడ్ల దుస్థితి దయ నీయంగా మారిందని ఇప్పుడు ఏర్పడిన కొత్త ప్రభుత్వమైన సీసీ రోడ్ల దుస్థితి పై దృష్టి సారించి పలు వార్డుల్లో నెలకొన్న సమస్యలను త్వరితగతిన తీర్చి ప్రజలకు న్యాయం చేయాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, వాహనాలు చెడిపోకుండా చూడాలని కొత్త ప్రభుత్వాన్ని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు..

## డిగ్రీ ఫైనల్ విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సంబరాలు






**మెట్‌పల్లి ప్రతినిధి మార్చ్ 31 ( ప్రజా జ్యోతి) :** మెట్ పల్లి జ్ఞానోదయ డిగ్రీ హ్యాండ్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో ఆదివారం డిగ్రీ కళాశాల ఫైనల్ విద్యార్థులకు వీడ్కోలు సంబరాలు ఘనంగా జరిపారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో గతంలో ఈ కాలేజీలో చదివి ప్రభుత్వ ఉద్యోగం పొందిన విద్యార్థులకు విద్యార్థినులకు జ్ఞానోదయ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ చైర్మన్ ముఖ్య అతిథులు కాలేజీ యజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు .. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదవాలని ఇష్టపడి చదివితే కొద్దిగా కష్టమైన ప్రభుత్వ ప్రైవేటు అయిన ఉద్యోగాలు గ్యారెంటీగా వస్తాయని ఉన్నత శిఖరాలు చేరుకుంటారని తల్లిదండ్రుల కష్టానికి ఫలితాలు సాధిస్తారని అన్నారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు రవీంద్ర కరస్పాండెంట్ రాజేశ్వర్ గౌడ్, సంకల్ప కాలేజ్ కరస్పాండెంట్ విజయేంద్ర, అహ్మద్ , కళాశాల చైర్మన్ మహాజన్ నర్సింలు, కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ డైరెక్టర్స్ దొంతుల శివకుమార్, ప్రిన్సిపాల్ కెవి సంతోష్ , కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాజు అధ్యాపక బృందంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే పంటలకు సాగునీరందించాలి

- జెడ్పీ చైర్మన్ దావా వసంత



**కథలాపూర్, మార్చి 31(ప్రజాజ్యోతి):** తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం పంటలకు సాగునీరందించాలి దేశానికి అన్నం పెట్టే రైతు ఏడ్చిన రాజ్యం ఎక్కడ ముందు పడలేదని జెడ్పీ చైర్మన్ దావా వసంత అన్నారు. ఆదివారం మండలంలోని భూషణ్రావుపేటలో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన నిర్లక్ష్యం వల్లనే వ్యవసాయం సంక్షోభంలోకి వెళ్ళిందన్నారు. ఎండిపోయిన పంట పొలాలను ఏ ఒక్క మంత్రి, ఎమ్మెల్యే వెళ్లి పరిశీలించాలన్న సోయి కూడా లేదన్నారు. ప్రకృతి తెచ్చిన కరువు కంటే కూడా పాలకుల నిర్లక్ష్యం, అవగాహనరాహిత్యం వల్లనే ఎక్కడికి అక్కడ పంటలు ఎండిపోయాయన్నారు. నేడు ఏ గ్రామానికి వెళ్లిన ఎండిపోయిన పంట పొలాలు, చెరువులు, కుంటలు కనిపిస్తున్నాయని కేసీఆర్ మీద కోపంతో రైతులకు శిక్ష వేశారని ఆరోపించారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం క్వింటాలుకు 500 బోనస్ ఇచ్చి వారి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రైతులను రారాజు చేసిన ఘనత కేసీఆర్ గారిదేనని అన్నారు. జెడ్పిటిసి నాగం భూమయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్స్ నాగేశ్వర్ రావు, చెల్లపెల్లి అంజయ్య, వైస్ చైర్మెన్స్ నాంపెల్లి లింబాద్రి, సోమా దేవేందర్, సర్పంచుల ఫోరమ్ మాజీ అధ్యక్షులు మిట్టపెల్లి గంగారెడ్డి, ఎంపీటీసీ గంగం దేవేంద్ర గంగారెడ్డి, కో ఆప్షన్ రఫీ, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

### ఆస్తీ పన్ను వసూళ్లలో
## రాష్ట్రంలోనే అగ్రగామిగా రాజన్న సిరిసిల్ల జిల్లా

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి
- 98.19 శాతం ఆస్తి పన్ను వసూలు

**రాజన్న సిరిసిల్ల, మార్చి31, (ప్రజాజ్యోతి):** గ్రామ పంచాయతీలలో ఆస్తి పన్ను వసూళ్ల అంశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిచిందని, దీనికి కృషి చేసిన పంచాయతీ శాఖ అధికారులు సిబ్బంది సహకరించిన ప్రజలను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 30 ,2024 నాటికి వసూలు చేసిన ఆస్తి పన్ను వివరాల నివేదిక ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న 255 గ్రామ పంచాయతీల పరిధిలో 7 కోట్ల 5 లక్షల రూపాయల ఆస్తి పను వసూలుకు గాను 6 కోట్ల 92 లక్షల రూపాయల వసూలు చేసి 98.19 శాతం ఆస్తి పన్ను వసూలు చేయడం జరిగింది. రాష్ట్రంలోనే అత్యధిక శాతం ఆస్తిపన్ను వసూలు చేసిన జిల్లాగా రాజన్న సిరిసిల్ల జిల్లా మొదటి స్థానం లో ఉన్నదని, పెండింగ్ లో ఉన్న 13 లక్షల ఆస్తిపన్ను వసూలు చేయడానికి రాష్ట్రంలోనే అత్యధిక శాతం ఆస్తిపన్ను వసూలు చేసిన జిల్లాగా రాజన్న సిరిసిల్ల జిల్లా మొదటి స్థానం లో ఉన్నదని, పెండింగ్ లో ఉన్న 13 లక్షల ఆస్తిపన్ను వసూలు చేయడానికి అధికారులు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని, ఇదే స్ఫూర్తి రాబోయే సంవత్సరంలో సైతం చూపాలని , ప్రజలు సకాలంలో ఆస్తిపన్ను చెల్లించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మా పోరాటాలతోనే కార్మిక సమస్యలు పరిష్కారం

- సీఐటీయు రాష్ట్ర అధ్యక్షుడు రాజారెడ్డి



**గోదావరిఖని, మార్చి 31 (ప్రజా జ్యోతి)** సింగరేణి కాంగ్రెస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు తోనే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజిరెడ్డి అన్నారు. ఆదివారం గోదావరిఖని యూనియన్ ఆర్ జీవన్ జిడి కే 2అండ్ 2ఏ ఇంక్లైన్ పిట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గుర్తింపు సంఘం ఎన్నికల నుంచి అనేక పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు. యాజమాన్యం సీబీఎస్ఈ స్కూళ్లు ప్రారంభించడానికి కార్యరూపంలో తీసుకురావడం కోసం ప్రయత్నాలకు కొనసాగుతున్నాయని,కారుణ్య నియామకాలలో యువ కార్మికుల సంఖ్య పెరుగుతుందని, వారి పిల్లల చదువుల కోసం సింగరేణి స్కూల్స్ అన్నిటిని సీబీఎస్ఈ గా మార్చడం యాజమాన్యం సీబీఎస్ఈ సిలబస్ ప్రారంభించడానికి కార్మికుల అభిప్రాయాలను కోరడం అభినందనీయమన్నారు. మంచినీటి సమస్య పరిష్కారం కోసం ఇప్పటికే గ్రావిటీ ఫిల్టర్ బెడ్ నిర్మాణం కోసం జీడీకే 1అండ్3 ఇంక్లైన్ దగ్గర ప్రారంభించినప్పటికి వెంటనే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సింగరేణి హాస్పిటల్ మెరుగుపరచాలని స్పెషలిస్ట్ డాక్టర్లను రిక్రూమెంట్ చేయాలనే డిమాండ్ మేరకు డాక్టర్ల రిక్రూట్మెంట్ హాస్పటల్ సదుపాయాలు మెరుగుపరిచేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయని తెలిపారు. కార్మికుల చిరకాల కోరిక సొంతిల్లు కార్మికులందరికీ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం యజమాన్యం కలిసి కసరత్తు ప్రారంభించాయని తెలుస్తుందని, తక్షణమే కార్మికుల సొంతిల్లు అమలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సొంత ఇల్లు అమలు అయ్యేంతవరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు.బ్రాంచి ఉపాధ్యక్షులు ఆసరి మహేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అర్జి1 కార్యదర్శి మెండె శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఆరేపల్లి రాజమౌళి, అసరి మహేష్, ఏ శంకర్, వంగల శివరాం రెడ్డి, విజయ్ కుమార్, తిప్పారపు రాజు, బొంకురి సురేష్, యం సుభాష్ పాల్గొన్నారు.

### ఎన్ఐఎన్ పరిశోధన సంస్థను
## సందర్శించిన కిమ్స్ న్యూట్రిషన్ విద్యార్థులు



**కరీంనగర్, మార్చి 31, (ప్రజాజ్యోతి):** కిమ్స్ డిగ్రీ, పీజీ కళాశాల న్యూట్రిషన్ విద్యార్థులు హైదరాబాద్ లోని దేశంలోనే అతిపెద్ద పరిశోధన సంస్థ ఐన నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్)ని సందర్శించారని కిమ్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ పెరియాల సాకేత్ రామారావు తెలిపారు. ఎన్ఐఎన్ పరిశోధన సంస్థలో విద్యార్థులు వివిధ రకాల ఆహార పదార్థాల నాణ్యత పరీక్షలు, పోషకాహార విలువలు, ఉన్నత విద్య అవకాశాలు, ఉద్యోగ అవకాశాల గురించి అక్కడి అధికారుల ద్వారా తెలుసుకున్నారు. కిమ్స్ విద్య సంస్థల వైస్ చైర్మన్ పెరియాల సాకేత్ రామారావు మాట్లాడుతూ పరిశ్రమల సందర్శనలు, పరిశోధన సంస్థల సందర్శనలు ఫుడ్ సైన్స్, న్యూట్రిషన్, మైక్రోబయాలజీ, బోటనీ, జువాలజీ విద్యార్థులకు ప్రతి నెల నిర్వహిస్తున్నామని తెలుపుతూ పరిశోధన సంస్థ సందర్శన విజయవంతం అయినందుకు విద్యార్థులను అభినందించారు. ఇలాంటి సందర్శనలు విద్యార్థులు వారి ఉద్యోగ గమ్యం చేరుకోవటంలో ఉపయోగపడతాయని కిమ్స్ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ బి అర్జున్ రావు తెలిపారు. ఈ సందర్శనలో విభాగాధిపతి ఎన్ మహేష్, అధ్యాపకులు మహేశ్వరి, ప్రణయ, దీపిక, అంజలి విద్యార్థులు పాల్గొన్నారు.

### సి-విజిల్ యాప్ ద్వారా
## ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయాలి

- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి



**రాజన్న సిరిసిల్ల, మార్చి 31, (ప్రజాజ్యోతి):** సి-విజిల్ యాప్ ద్వారా ప్రజలు తమ దృష్టికి వచ్చిన ఎన్నికల కోడ్ ఉల్లంఘనల పై ఫిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్ లను మభ్య పెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడే వాటిని లైవ్ ఫోటోలు, లైవ్ వీడియోలను సి - విజిల్ యాప్ ద్వారా తీసి పంపాలని తెలిపారు. సి-విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదు లపై వంద నిమిషాలలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని, లైవ్ ఫోటోలు, వీడియోలను తీసేటప్పుడు, అప్లోడ్ చేసే సమయంలో జి.పి.ఎస్. ఆన్ లో ఉంచాలని, జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ ద్వారా లోకేషన్ నమోదు అవుతుందని, సభలు, సమావేశాల్లో విద్వేషపూరిత కామెంట్స్ చేసిన, పార్టీ అభ్యర్థులు పంచే డబ్బులు, మద్యం, బహుమతులు లాంటి వివరాలను, అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించిన, ఇతర ఎన్నికల ఉల్లంఘనలపై లైవ్ ఫోటోలు, వీడియోలు సి - విజిల్ యాప్ ద్వారా పంపాలని సూచించారు. ప్రజలు సి-విజిల్ యాప్ ను తమ ఫోన్ లలో ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకొని తమ చుట్టుపక్కల జరుగుతున్న ఎన్నికల కోడ్ ఉల్లంఘనలను అప్లోడ్ చేసి తమ దృష్టికి తీసుకుని రావాలని, అదే విధంగా 1950 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా ఫిర్యాదులు చేయ వచ్చని, 24 గంటలు కలెక్టరేట్ కార్యాలయంలో సి-విజిల్ యాప్ ఫిర్యాదుల పై పర్యవేక్షణ చేయడం జరుగుతున్నదని, ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నెంబర్ లను గోప్యంగా ఉంచనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి ఈ ప్రకటనలో తెలిపారు.

## మాలలపై విషప్రచారం మానుకోవాలి

- మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం

**గంభీరావుపేట మార్చి 31 (ప్రజా జ్యోతి):** ప్రస్తుతం తెలంగాణలో ఒక మాల ఎంపీ కూడా లేదని గత పది సంవత్సరాల నుంచి కూడా పార్లమెంటులో తెలంగాణ నుంచి మాలల ప్రాతినిథ్యం లేదని ఇప్పుడు కాంగ్రెస్ రెండు సీట్లు ఇస్తే మాదిగ సంఘాలు విమర్శించడం తగదని మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు అన్నారు. ఈ సందర్భంగా దోసల చంద్రం మాట్లాడుతూ. మాదిగ సంఘాలు గతం నుంచి ప్రస్తుతం వరకు తెలుగుదేశం టిఆర్ఎస్ బిజెపి లకు మద్దతు ఇచ్చి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీని సీట్లు అడగడం విడ్డూరంగా ఉందన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు అన్ని రాజకీయ పార్టీలు మాదిగలగే ఎక్కువ సీట్లు ఇస్తూ వచ్చారని అయినా మాలలు ఏ రోజు విమర్శించలేదన్నారు కానీ ఏలాంటి జనాభా లెక్కలు లేకుండా ఆధారాలు లేకుండా మాదిగలు ఎక్కువ ఉన్నారని మాలలు తక్కువగా ఉన్నట్లు ప్రచారం చేయడం సరికాదన్నారు పెద్దపల్లి లో మాలలు ఉపకులాల జనాభా మాదిగల కంటే ఎక్కువగా ఉంటుందన్నారు అలాగే నాగర్ కర్నూల్ లో కూడా సమానంగా ఉంటారన్నారు అలాంటిది ఆ సీట్లు మాదిగలకు ఇవ్వమనడం సరికాదన్నారు. గత పదేళ్లుగా వార్డు మెంబర్లు మొదలుకొని ఎంపీటీసీలు జడ్పిటిసిలు సర్పంచులు కౌన్సిలర్లు ఎమ్మెల్యే ఎమ్మెల్సీ కార్పొరేషన్ చైర్మన్ ల పదవుల్లో అన్ని రకాలుగా లబ్ది పొందిన విషయం వాస్తవం కాద అని ప్రశ్నించారు.

## రాష్ట్రంలో 2వ స్థానంలో నిలిచిన మున్సిపాలిటీ

ఇల్లందు, మార్చి 31, ప్రజాజ్యోతి:



ప్రాపర్టీ టాక్స్ వసూల్ లో సిడియంఏ విధుల చేసిన జాబితాలో ఇల్లందు మున్సిపాలిటీ తెలంగాణ రాష్ట్రంలో 94.82 శాతంతో 2వ స్థానంలో నిలిచిందని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. ఆదివారం జరిగిన సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ 100 శాతం ప్రాపర్టీ టాక్స్ వసూలు చేసేందుకు పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు. పంపు బిల్లులు కూడా ఆన్లైన్ చేసి ప్రతినెల బిల్లులు వచ్చే విధంగా కూడా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పంపు బిల్లులు కూడా సకాలంలో చెల్లించి మున్సిపాలిటీకి సహకరించాలన్నారు. నిర్బద్ధతో పనిచేసి టాక్స్ వసూలు చేసిన బిల్ కలెక్టర్లు, అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు.

## డాక్టర్ తిరుపతిరావు సేవలు మరువలేనివి

మణుగూరు, మార్చి 31, ప్రజాజ్యోతి

డాక్టర్ తిరుపతిరావు చనిపోయిన ప్రజల హృదయాల్లో ఎప్పుడూ నిలిచి ఉంటారని, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ తిరుపతిరావు సంతాప సభను కిన్నెర కల్యాణ మండపంలో నెల్లూరి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బి అయోధ్య మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో డాక్టర్ గా



విశిష్ట సేవలు అందించారని, వైద్యం అందించే వారిని, రాత్రి వేళలో అప్పట్లో ప్రజలకు వైద్యం అందించే వారిని, ప్రజలకు అందుబాటులో ఉండేవారని, చిన్న వయసులో వారు మరణించడం దురదృష్టకరమని అన్నారు. ఎక్కడున్నా వారి ఆత్మ శాంతి చేకూరాలని, కుటుంబసభ్యులు ధైర్యంగా ఉండాలని వారికి అండగా మేము ఉంటామని వారు భరోసా కల్పించారు. అనంతరం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్న లక్ష్మీకుమారి, సిపిఐ పినపాక నియోజకవర్గం కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి ఆర్ లక్ష్మీనారాయణ, సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్, మాజీ ఎంపీపీ ఎడారి రమేష్ ఎంపీటీసీ కామిశెట్టి రామారావు, గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సోందే కుటుంబరావు, జక్కుల రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధిలో గురువు పాత్ర కీలకం

బూర్గంపహాడ్ మార్చి 31 ప్రజాజ్యోతి

మొరంపల్లి బంజర జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెచ్ఎం కొండ్రు వెంకటేశ్వర్లు పదవి విరమణ సన్మాన సభ లో ఆదివారం దంపతులను జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత శాలువాతో ఘనంగా సన్మానించి మెమొంటోను



సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజాన్ని తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు, అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి చాలా బాధ్యత కలిగిందని అన్నారు, ఉపాధ్యాయుడు ఎన్ని కష్ట నష్టాలు వచ్చినా వృత్తి నిర్వహణలో రాజీ లేకుండా పనిచేస్తాడని తెలిపారు, ఎవరికైనా వారు అందించిన సేవలు గుర్తింపు నిస్తాయన్నారు పదవి విరమణ అనంతరం వారి జీవితం సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉంటూ భగవంతుడు ఆశీస్సులు ఉండాలని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేడగం లక్ష్మీనారాయణ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు బత్తుల రామకొండారెడ్డి గంగుల చంద్రశేఖర్ రెడ్డి మూల వెంకటరెడ్డి దుగ్గిరెడ్డి బాల నారాయణ రెడ్డి ,నేస్తం ట్రస్ట్ సభ్యులు సంకా సురేష్ స్థానిక గ్రామస్తులు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఆర్ అండ్ బి స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### వామపక్ష నేతల డిమాండ్

ములకలపల్లి, మార్చి 31, ప్రజాజ్యోతి:

మండల కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా ఆర్ అండ్ బి రోడ్డుకు ఇరువైపులా ఉన్న స్థలాన్ని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని వామపక్ష నేతలు



ముదిగొండ రాంబాబు, నుపా భాస్కర్, నరాటి రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వామపక్ష పార్టీల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా ఆర్ అండ్ బి రోడ్డుకు ఇరువైపులా ఉన్న స్థలాలను ఆక్రమించి, భావనాలు నిర్మించారని, ఆక్రమణదారులు చిరు వ్యాపారుల పేరుతో రోడ్డు విస్తీరణ పనులకు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. అభివృద్ధికి పాటు పడాలని కోరిన వామపక్ష నేతల మాటలను వక్రీకరించి, అభివృద్ధికి ఆటంకంగా మారి, కబ్జా దారులకు మద్దతిస్తున్న రాజకీయ మేధావుల తీరును వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. అభివృద్ధిని కాదని ఆక్రమణదారులకు మద్దతిస్తున్న వారి వైఖరిని ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని పిలుపునిచ్చారు. ఒకరి ప్రయోజనాల కోసం ప్రజా ప్రయోజనాలను తాకట్టుపెట్టడం తగదన్నారు. నిబందనల ప్రకారం ఆర్ అండ్ బి అధికారులు నిస్వార్ధంగా పనిచేసి ఆర్ అండ్ బి స్థలాలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ జిల్లా నాయకులు కల్లూరి కిషోర్, సిపిఎం నాయకులు వుకంటి రవికుమార్, అనుమాల సాయి, నిమ్మల మధు, గడ్డం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బ్రిలియంట్ లో ఘనంగా వార్షికోత్సవ సంబరాలు

బూర్గంపహాడ్, మార్చి 31, ప్రజాజ్యోతి:

స్థానిక సారపాక బ్రిలియంట్ స్కూల్, కాలేజ్ నందు 19వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఎంతో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు , ఐ ఎన్ టి యు సీ లీడర్ మారం వెంకటేశ్వర రెడ్డి, స్థానిక కాంగ్రెస్ లీడర్లు మరియు సీనియర్ జర్నలిస్ట్ నెహ్రూ కప్ ఫౌండర్ శ్రీ వెంకట బాలయోగి, సంఘ సేవకులు గాదె మాధవ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా పాఠశాల యాజమాన్యం మరియు ముఖ్య అతిధులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఇటీవల రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి, ఒలంపియాడ్ , ఎస్ఎఫ్ఐ చెకుముకి వంటి పోటీ పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులకు ఎమ్మెల్యే గారిచే సన్మానం చేపించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు పిల్లల్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు మంచి నడవడి తో విద్యనభ్యసించి తల్లిదండ్రులకు పాఠశాలకు దేశానికి మంచి పేరు తేవాలని కోరారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను గుర్తించి వారిని అత్యున్నత




స్థాయికి తీసుకువెళ్లాలని అనునిత్యం బి ఎన్ ఆర్ కృషి చేస్తూనే వారిని సంస్కృతి సంప్రదాయాలకు తగినట్టుగా తయారు చేయడంలో ముందుంటారన్నారు. పిల్లలు క్రమశిక్షణతో చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని పేర్కొన్నారు కెరీర్లో సక్సెస్ అవ్వాలంటే విలువలతో కూడిన విద్య ఎంతో అవసరం అందుకు బ్రిలియంట్ విద్యాసంస్థ విభిన్నమైన పోటీ పరీక్షలకు విద్యార్థులను తయారు చేస్తూ వారిని యూనివర్సిటీ స్థాయిలో ప్లేస్మెంట్ ఉన్న కాలేజీలో ను సీట్లు సాధించేలా చేయడం మనందరం గర్వించ దగ్గ మరో గొప్ప విషయంగా చెప్పుకోవాలి.

మన ఏజెన్సీలో విద్యార్థులకు ఇలాంటి గొప్ప అవకాశాలు కల్పిస్తూ వారిని అన్ని రకాలుగా ప్రోత్సహిస్తున్నందుకు గర్వంగా ఉందంటూ బి ఎన్ ఆర్ ని ఎంతగానో ప్రశంసించారు . ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పాయం. వెంకటేశ్వర్లు గారు, ఐ ఎన్ టి య సీ లీడర్ మారం వెంకటేశ్వర్ రెడ్డి , స్థానిక కాంగ్రెస్ లీడర్లు ,సంఘ సేవకులు గాదె మాధవ రెడ్డి , సీనియర్ జర్నలిస్ట్ శ్రీ వెంకట బాలయోగి , ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాల్గొన్నారు.

# ఖమ్మంలో కమలం వికసించడం ఖాయం

### బీజేపీ సంఘటన మంత్రి చంద్రశేఖర్.

ఖమ్మం ప్రతినిధి మార్చి 31 ప్రజాజ్యోతి.

భారతీయ జనతా పార్టీ ఖమ్మంలో విజయకేతనం ఎగరవేసి చరిత్ర సృష్టించబోతోందని ఆదివారం పట్టణంలో జరిగిన పార్టీ ముఖ్యనాయకుల మరియు కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న వక్తలు ధీమా వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా బిజెపి గెలిచే 400 లకు పైగా స్థానాల్లో ఖమ్మం కూడా ఉండేందుకు ప్రతి కార్యకర్తా శక్తివంచన






లేకుండా కృషిచేయాలని వారు పిలుపునిచ్చారు. :ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి శ్రీ చంద్రశేఖర్ మాట్లాడుతూ. ... దేశంలో మూడోసారి కూడా మోడీ సర్కారేనని. కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు విశదీకరించేందుకు కృషి చేయాలని ఆయన నాయకులకు, కార్యకర్తల కు సూచించారు. " ఈ ఎన్నికల్లో మోడీ ఖమ్మంలో... పోటీ చేస్తున్నారన్న భావనతో పనిచేయాలన్నారు. ఈ ఎన్నికల్లో దేశంలో బీజేపీ 370, ఎన్డీఏ కూటమి 400 పైగా స్థానాల్లో గెలుస్తాయని అందులో ఖమ్మం సీటు కూడా ఉంటుందని వారు ధీమా వ్యక్తం చేశారు. :ఖమ్మం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ... తనకు ఒక్క అవకాశం కల్పిస్తే ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

ప్రధాని నరేంద్ర మోడీ ద్వారా జిల్లాకు ఎన్నో పథకాలు తీసుకుని వస్తానని తెలిపారు. ఇక్కడికి వచ్చిన ప్రతి కార్యకర్తా తానే ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి అనే విధంగా ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కోరారు. బూత్ లెవల్ లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఇప్పుడున్న సంక్షేమ పథకాలతో పాటు మరెన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తామని అన్నారు. "ఓటర్లు గతంలో కాంగ్రెస్ కు అవకాశం ఇచ్చారని, బీఆర్ఎస్ కు అవకాశం ఇచ్చారని, కమ్యూనిస్ట్ లకు అవకాశం ఇచ్చారని. ఈ ఒక్క అవకాశం నాకు ఇస్తారన్న నమ్మకం నాకు ఉందని, వినోద్ రావు అన్నారు. :బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి మాట్లాడుతూ.... ఖమ్మం జిల్లా చరిత్రలో మొదటి సారి బీజేపీ ఎంపీ సీటు గెలవబోతుందన్నారు. గడిచిన 60 ఏళ్లలో కాంగ్రెస్ , బీఆర్ ఎస్ పార్టీలు జిల్లా ప్రజలకు చేసింది ఏమి లేదన్నారు. ఈ ఎన్నికలు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు మధ్యనో, బీజేపీ, కాంగ్రెస్ మధ్యనో జరగడం లేదని , బీజేపీ పార్టీకి, కుటుంబ పార్టీల మధ్య ఎన్నిక జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీలను, గ్యారెంటీలను అన్నింటినీ విస్మరించిందన్నారు. క్లస్టర్ ఇన్చార్జ్ మార్తినేని ధర్మారావు మాట్లాడుతూ... పార్టీ విజయమే ధ్యేయంగా అహర్నిశం అవిశ్రాంతంగా కృషిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ప్రభారీ శ్రీకాంత్ , ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీ గల్లా సత్యనారాయణ , ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ శ్రీ నంబూరి రామలింగేశ్వర రావు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు శ్రీ రంగా కిరణ్ మరియు జిల్లా నాయకులు జిల్లా పదాధికారులు పాల్గొన్నారు.

## కెఓసి లారీలు, టిప్పర్ల సమస్యలను పరిష్కరించాలి

టేకులపల్లి, మార్చి31, ప్రజాజ్యోతి:

కేఓసీ ప్రభావిత ప్రాంతాల లారీలు, టిప్పర్ల సమస్యలపై సింగరేణి సీఎండీ దృష్టి సారించి సమస్యను పరిష్కారించాలని కోయగూడెం లారీ, టిప్పర్ల అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్. నరసింహారావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోయగూడెం ఉపరితల గని ఏర్పడిన నాటి నుంచి భూనిర్వాసితులు, ప్రభావిత ప్రాంతాల ప్రజలు, ఇల్లందుకు చెందిన సింగరేణి ఉద్యోగుల పిల్లలు కోయగూడెం నుంచి



వివిధ ప్రాంతాలకు బొగ్గు రవాణా కోసం లారీలు, టిప్పర్లను కొనుగోలు చేయడం వల్ల వందలాది కుటుంబాలు జీవనాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కేఓసీ నుంచి ఇల్లందు బొగ్గు రవాణా కోసం సింగరేణి యాజమాన్యం గ్లోబల్ టెండర్ల పేరుతో నిర్దిష్ట ధరను విదించి టెండర్లను పిలువగా కార్పోరేట్ కాంట్రాకర్ తక్కువ దరకు టెండర్ ను చేజిక్కించుకోవడం వలన కెఓసిని నమ్ముకున్న వందల కుటుంబాలకు తీవ్ర నష్టం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బాడి లారీ రాష్ట్ర యూనియన్ సెక్రటరీ మౌలానా, టిప్పర్ లారీ యూనియన్ నాయకులు వెంకట్, చిట్టి బాబు, గుర్రం రామారావు, లక్కీనేని శ్యామ్ బాబు, శ్రీను, సురేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనలో ఎండాకాలం కూడా చెరువులు, కుంటలు నీళ్లతో నిండుగా ఉండేవి: ఎంపీ రవిచంద్ర

రేవంత్ పాలనలో కరెంట్,సాగు,తాగునీళ్లు లేక ప్రజలు,రైతులు అల్లాడుతున్నరు: ఎంపీ రవిచంద్ర

ఎండిన పంటలకు ఎకరాకు 25వేల చొప్పున నష్టపరిహారం అందించాలి: ఎంపీ రవిచంద్ర

కష్టకాలంలో కేకే పార్టీని వీడివెళ్లడం విచారకరం: ఎంపీ రవిచంద్ర

గత ప్రభుత్వ హయాంలో ఖమ్మం జిల్లా గొప్పగా అభివృద్ధి చెందింది: ఎంపీ రవిచంద్ర

బిఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు ప్రెస్ మీట్.

ఖమ్మం ప్రతినిధి మార్చి 31 ప్రజా జ్యోతి.

తెలంగాణ కోసం పోరాడిన నామను భారీ ఓట్ల మెజారిటీతో గెలిపిద్దాం: ఎంపీ రవిచంద్ర తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పదేళ్ల పాలనలో చెరువులు,



కుంటలు,వాగులు,వంకలు నిండుగా నీళ్లతో కళకళలాడేవని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.పాలేరు రిజర్వాయర్ ను తాను 1993నుంచి చూస్తున్నానని,ఇప్పటి మాదిరిగా ఎప్పుడు కూడా ఎండిపోలేదన్నారు.కేసీఆర్ పాలనలో ఎండాకాలం కూడా చెరువులు,కుంటలు మత్తళ్లు దూకేవని పేర్కొన్నారు.ఎంపీ రవిచంద్ర లోకసభలో బీఆర్ఎస్ పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు,సండ్ర వెంకటవీరయ్య,బానోతు మదన్ లాల్,మెచ్చా నాగేశ్వరరావు, చంద్రావతి, జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్,మేయర్ నీరజ,డీసీసీబీ మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం తదితర ప్రముఖులతో కలిసి ఆదివారం ఖమ్మం తెలంగాణ భవన్ లో విలేఖరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ,నీళ్లు లేక ఎండిపోతున్న పాలేరు రిజర్వాయర్, నేలకొండపల్లిలో సాగునీళ్లు అందుక ఎండిన పంట పొలాలను చూసి వచ్చామని,రైతన్నల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.కేసీఆర్ పదేళ్ల పాలనకు భిన్నంగా రేవంత్ పరిపాలన కొనసాగుతున్నది,ఆ పదేళ్లు రైతులు,ప్రజలు కరెంట్,సాగు,తాగునీళ్లు పుష్కలంగా అందుబాటులో ఉండి సంతోషిస్తే, ఇప్పుడు విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని వ్యాఖ్యానించారు.పంటలు ఎండిపోయి విలపిస్తున్న రైతున్నలకు ఎకరాకు 25వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ఎంపీ రవిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అధికారంలో ఉన్నప్పుడు గౌరవ మర్యాదలు అందుకున్న నాయకులు ఈ కష్టకాలంలో పార్టీని వీడివెళ్లడం సమంజసం కాదన్నారు.బీఆర్ఎస్ సెక్రటరీ జనరల్ పార్టీని వీడివెళ్లడం తీవ్ర విచారకరమన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం లోకసభ లోపల,బయట అలుపెరగని పోరాటం చేసిన,ప్రజల గొంతుకను వినిపించిన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావును నాయకులు,కార్యకర్తలు కష్టపడి బడుగు బలహీన వర్గాల వారిని ఏకోన్ముఖుల్ని చేసి భారీ ఓట్ల మెజారిటీతో గెలిపించుకుంటామని వద్దిరాజు ధీమాగా చెప్పారు.

## మాకూ బాధగానే ఉంది...

**రైతుల అవస్థలకు కారణం బిఆరెస్సే...**

**వర్షాకాలమూ నీళ్ళియ్యకుండా, ఎన్నికల వేళ ముసలి కన్నీరెందుకు..**

**పిసిసి సభ్యులు రాయల..**

పాలేరు, 31 మార్చి(ప్రజాజ్యోతి)

ఎన్నికల వేళ ముసలి కన్నీరు కార్చి లబ్దిపొందాలనే బిఆరెస్ రైతుల అవస్థలంటూ సుడిగాలి పర్యటనలు చేస్తున్నారని, 5యేళ్ళు ఎంపీ గా ఉండి ఏనాడైనా కర్షకుల బాధలను, ఇబ్బందులను పట్టించుకున్నారా అని ప్రశ్నించారు టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు ... నేలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన పాల్గొన్నారు... బిఆరెస్ ఖమ్మం ఎంపి, లోక్ సభాపక్షనేత నామా, ఆ పార్టీ ప్రతినిధి బృందం తో నిర్వహించిన పొలంబాటపై ఆయన విమర్శనాస్త్రాలు సంధించారు... ఖమ్మం జిల్లాలో రైతుల స్థితిగతులపై ఏనాడైనా నామా నాగేశ్వరరావు అప్పటి ముఖ్యమంత్రి దృష్టి కి తీసుకెళ్ళారా అని ప్రశ్నించారు... వానాకాలం లోనే పంటలకు నీళ్ళియ్యని బిఆరెస్, ఇప్పుడు రైతుల పై వల్లమాలిన ప్రేమ చూపిస్తుందన్నారు... దేశవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొనటం వలననే ఈ ఇబ్బందులు కలిగాయని, దానికి మేమూ బాధపడ్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు... అయినా జిల్లా మంత్రులు ప్రత్యేక సమీక్షలు



నిర్వహించి జిల్లా త్రాగునీటి అవసరాలను తీర్చేందుకై రేపు సాగర్ జలాలు విడుదల చేస్తున్నా, కేవలం రాజకీయ లబ్ధి పొందాలనే దురుద్దేశ్యం తోనే పర్యటనలు చేస్తున్నారన్నారు.. ప్రజలు ప్రతి విషయాన్ని గమనిస్తున్నారని, రైతులకు మేలు చేసినది ఎవరో వారికి తెలుసునని అన్నారు.. స్వతహాగా చక్కెర పరిశ్రమ నిర్వహిస్తున్న నామా నాగేశ్వరరావు కాని, మీ ప్రభుత్వం కాని ఎన్నడైనా ఈ ప్రాంత రైతుల వద్దకు వచ్చారా అని ఎద్దేవా చేశారు.. 5 యేళ్ళు ఎంపి గా నిన్ను లోక్సభకు పంపిస్తే జిల్లా కు ఒరిగిందేమిటో చెప్పాలన్నారు.. గతంలో రైతులు వివిధ పరిస్థితులలో నష్టపోయినా ఎన్నడైనా నష్టపరిహారం ఇచ్చారా అని ప్రశ్నించారు రాయల... తప్పుడు ఆరోపణలు చేసే ముందు మీకు మీరు ప్రశ్నించుకోవాలన్నారు... ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేశ్, వెన్నపూసల సీతారాములు తొ పాటు ఎంపీటీసిలు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

# అసత్యం పై సత్యం, చీకటి పై వెలుగు విజయమే ఈస్టర్

### పాస్టర్ రెవరెండ్ ఎస్ జార్జి

తిరుమలాయపాలెం, మార్చి 31, ప్రజా జ్యోతి :

అసత్యం పై సత్యం, చీకటిపై వెలుగు విజయమే ఈస్టర్ అని సి ఎస్ ఐ పాస్టర్ రెవరెండ్ ఎస్ జార్జి అన్నారు ఆదివారం తెల్లవారుజామున తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు, సుబ్లేడు, మాధురిపురం, బీరోలు, కాకరవాయి, ఏలూవారి గూడెం, గోపాలపురం, మేడిదపల్లి, పలు గ్రామాల్లో, సిఎస్ఐ, ఆర్ సి ఎం, మేడగది, బేతేలు ప్రార్థన మందిరాలలో ఘనంగా ఈస్టర్ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సి ఎస్ ఐ పరిశుద్ధ సిలువ దేవాలయంలో రెవరెండ్ జార్జి మాట్లాడుతూ యేసుక్రీస్తు సమస్త మానవాళి పాప



విముక్తులను చేయడం కోసం గుడ్ ఫ్రైడే రోజున మరణించి మూడవ రోజైన ఆదివారం రోజున మరణాన్ని గెలిచి తిరిగి లేచిన రోజే ఈస్టర్ పర్వదినం అని మానవాళి కోసం తన ప్రాణం పెట్టి సమాధి గెలిచి తిరిగి లేచిన ఏకైక దేవుడు యేసుక్రీస్తు ప్రభువు మాత్రమేనని హింస, ద్వేషాలు మరణాన్ని మాత్రమే ఇస్తాయి, ప్రేమ, క్షమాపణలు జీవితానికి నూతనత్వాన్ని ఇస్తాయి. ఇది నిరూపించడానికే సమాధి నుండి సజీవుడై తిరిగి లేచిన క్రీస్తును ప్రజలందరూ ఆదర్శంగా తీసుకొని ప్రేమ, క్షమ, సమానత్వం అనే క్రీస్తు బోధలను అనుసరించాలని, యేసుక్రీస్తు బోధనలు ద్వేషాలు, విద్వేషాలు లేని ప్రేమ, శాంతి, సమానత్వం గల సమాజ నిర్మాణం కోసం ఉపయోగపడతాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఫాస్టేట్ సెక్రెటరీ పదముత్తం కిరణ్ కుమార్, ట్రెజరర్ కొప్పుల రాజేష్, జమ్మి జైపాల్, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, కోట దాస్, ఉబ్బన సుందర్, చిన్ని, ఉండేటి ధర్మరాజు, ఆనందరావు, పూజ సురేష్, వెంకటరత్నం, రాజేంద్రప్రసాద్, పెరుమళ్లపల్లి సునీల్, జగదీష్, ఏగూరి దాస్, ప్రమోద్, తూమాటి అజరయ్య, పదముత్తం సామెల్, నూకతోట్టి సాల్మన్, అధిక సంఖ్యలో మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## గుంటి మల్లేశ్వర స్వామిని దర్శించుకున్న బిజెపి మంత్రి చంద్రశేఖర్

ఖమ్మం మార్చి 31 ప్రజా జ్యోతి.

చారిత్రక ప్రాశస్త్యం కలిగిన గుంటి మల్లేశ్వరస్వామి ఆలయాన్ని ఆదివారం ఉదయం తెలంగాణ రాష్ట్ర సంఘటన మంత్రి శ్రీ చంద్రశేఖర్ తో కలిసి ఖమ్మం పార్లమెంట్ బిజెపి అభ్యర్ధి తాండ్ర వినోద్ రావు సందర్శించారు. ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికారు.ఆలయంలో



శ్రీ భ్రమరాంబ సమేత గుంటు మల్లేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ అర్చకులు వారిని పూలమాలతో సత్కరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి , పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి మారుతినేని ధర్మారావు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ , ఖమ్మం నియోజవర్గ ప్రబారి శ్రీకాంత్ , రాష్ట్ర నాయకులు తక్కలపల్లి నరేందర్, అల్లిక అంజయ్య , నున్న రవి శ్యామ్ రాథోడ్, గంటెల విద్యాసాగర్, చావ కిరణ్, రవీందర్, ఏపూరి నాగేశ్వర్, ససనాల సాయిరాం, కోనేటి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మెరీడియన్ స్కూల్ లో ఘనంగా కల్చరల్ కార్నివాల్

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :

సిద్దిపేట పట్టణంలోని మెరీడియన్ పాఠశాలలో శనివారం సాయంత్రం ఘనంగా పాఠశాల వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు వేసిన నాటకాలు, రకరకాల వేషధారణలు, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సంవత్సరంలో పిల్లల ప్రగతికి సంబంధించి అకాడమిక్స్ లో భాగంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెరిట్ బహుమతులు అలాగే క్రమశిక్షణకు సంబంధించి మెమెంటోలు అందజేశారు. రకరకాల వేషధారణల తో నృత్యాలు చేసిన విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. చిన్నారులు తల్లిదండ్రుల గొప్పతనం గురించి చేసిన







నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 2వ తరగతి చిన్నారులు వారి తండ్రులతో కలిసి చేసిన నృత్యం అందరి మనసును కదిలించింది. పాఠశాల డైరెక్టర్లు పాఠశాల డైరెక్టర్స్ దేవేందర్ రెడ్డి రాజా వెంకట్ రెడ్డి ప్రిన్సిపల్స్ ప్రిన్సిపల్స్ రాజేందర్ రెడ్డి మరియు సౌజన్య మాట్లాడుతూ నాణ్యమైన విద్యను, విద్యతో పాటు విద్యార్థులను ఆటలలో, వివిధ రంగాలలో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్న పాఠశాలగా రాణించేందుకు ప్రోత్సహిస్తున్న అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మెరీడియన్ పాఠశాల వ్యవస్థాపకులు డైరెక్టర్లు,దేవేందర్ రెడ్డి రాజా వెంకట్ రెడ్డి, ప్రిన్సిపల్స్,రాజేందర్ రెడ్డి, సౌజన్య ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# హస్తం పార్టీలో చేరిన కడియం

మొదటిపేజీ తరువాయి..

అయ్యారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో పార్టీ మారడం తప్ప మరో ఛాన్స్ లేదని చెప్పడంతో కార్యకర్తలు ఆయన మద్దతు ఇచ్చారు. ఆదివారం ఉదయం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు ఎమ్మెల్యే కడియం. దీంతో బీఆర్ఎస్ కీలక నేతలంతా దాదాపుగా కాంగ్రెస్‌లోకి వచ్చేశారు. మహా అంటే ముగ్గురు లేదా నలుగురు నేతలు ఆ పార్టీలో ఉండవచ్చని చెబుతున్నారు. ఇప్పటికే రాజ్యసభ ఎంపీ కే. కేశవరావు, ఆయన కూతురు, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి కూడా కాంగ్రెస్ గూటికి చేరిపోయారు. ఇదిలాఉంటే.. సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం ఢిల్లీకి వెళ్లనున్నారు. ఢిల్లీలో ఇవాళ చర్చల తర్వాత పెండింగ్ 4 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థుల్ని ప్రకటించనున్నారు. అందులో వరంగల్ అభ్యర్థిగా కావ్య పేరు ఫైనల్ అవ్వొచ్చంటున్నారు. కడియం ఫ్యామిలీని కాంగ్రెస్‌లోకి తీసుకోవడంపై స్థానికంగా వరంగల్ నేతల నుంచి నిరసన వ్యక్తమైనా.. హైకమాండ్ అందరికీ సర్ది చెప్పింది. పార్టీ బలోపేతం కోసం తీసుకున్న నిర్ణయాల్ని గౌరవించాలని వారికి చెప్పారు.

# కాంగ్రెస్ పాలన ప్రజల ఆధార అభిమానాలు చురగొన్నది

## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్,మార్చి 31 ప్రజా జ్యోతి:

వందరోజుల కాంగ్రెస్ ప్రజా పాలన తెలంగాణ ప్రజల ఆధార అభిమానాలు చురగొన్నదని వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలోని ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత సాయి సమావేశం టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాస్కి గౌడ్ గారి ఆధ్వర్యంలో ఆదివారం కర్మన్ఘాట్ లోని కొత్త కాపు యాదవ రెడ్డి గార్డెన్స్ లో జరిగినది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు, ఎమ్మెల్సీ, మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి గారు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గారు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి గారు, రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రామ్ రెడ్డి రాంరెడ్డి, టిపిసిసి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ.. గత పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీగా రేవంత్ రెడ్డిని ఘన విజయంతో గెలిపించినట్లుగానే ప్రస్తుత కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్



రెడ్డి ని కూడా గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. అసెంబ్లీ ఎన్నికలలో తుక్కుగూడలో నిర్వహించిన సోనియా గాంధీ సభతో తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ మీద అభిమానంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని పేర్కొన్నారు. అదే తుక్కుగూడలోని రాజీవ్ గాంధీ ప్రాంగణంలో మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీతో నిర్వహిస్తున్న భారీ బహిరంగ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ లో జరుగుతున్న అభివృద్ధి మోడల్ దేశమంతటికి ఆదర్శం గా నిలుస్తుందన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా అమలు కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నాయన్నారు. వందరోజుల కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన నీతి నియమాలతో ముందుకెళ్తుందని ఆయన పేర్కొన్నారు. బూత్ స్థాయి నుంచి పార్టీ ని బలోపేతం చేయాలని పేర్కొన్నారు. డివిజన్ స్థాయి లో సమావేశాలు నిర్వహించాలన్నారు. సమన్వయం లోపాలు లేకుండా కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేసి పార్టీ అభ్యర్థి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని పేర్కొన్నారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడం ద్వారా పార్లమెంట్ పరిధిలో ని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమగ్ర అభివృద్ధి జరుతుందన్నారు. మూసీని ప్రక్షాళన, సమగ్ర అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ను సుసంపన్న రాష్ట్రం గా తీర్చదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

మధుయాస్కి గారు మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ దుర్మార్గ పాలన.. వంద రోజుల ప్రజాపాలన తేడాను ప్రజలు గమనిస్తున్నారన్నారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి లో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని వెళ్తుందన్నారు. ఎల్. బి. నగర్ నియోజకవర్గం లో ప్రజా సమస్య లను తమ ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తన ఆస్తులు, చేసిన కబ్జాలను కాపాడుకోవటం కోసం మళ్ళీ కాంగ్రెస్ లోకి రావాలని ప్రయత్నిస్తున్నాడని, ఆయన్ను కాంగ్రెస్ లోకి రానిచ్చే ప్రసక్తే లేదన్నారు. మల్కాజిగిరి లో ఎంపీగా గెలిపించి ప్రజలు ఇచ్చిన ఆత్మస్థైర్యం తో రేవంత్ రెడ్డి సీఎం వరకు ఎదిగారని పేర్కొన్నారు. కార్యకర్తలు అంతా పట్టుదలతో పని చేసి పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని పేర్కొన్నారు. అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తనను గెలిపిస్తే నియోజకవర్గం లోని ప్రజా సమస్య లు సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లో ప్రధానంగా వరద నీటి, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని వాటిది ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు అమలు జరిగే విధంగా కృషి చేస్తానన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూపాయలు 500 కే గ్యాస్



సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు తదితర పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయన్నారు. ఇల్లు లేని వారికి కూడా త్వరలో ఇందిరమ్మ ఇల్లు రానున్నాయని పేర్కొన్నారు . తమ కుటుంబం సేవలు ఉమ్మడి రంగారెడ్డిజిల్లా అంతా ఉన్నాయన్నారు. పట్నం మహేందర్ రెడ్డి రెండుసార్లు జిల్లా మంత్రిగా పనిచేసే ఎల్బీనగర్ నియోజకవర్గం తన సేవలందించారనిపేర్కొన్నారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మైనంపల్లి హనుమంతరావు, మల్రెడ్డి రాంరెడ్డి, చల్లా నరసింహారెడ్డి, జక్కిడి ప్రభాకర్ రెడ్డి తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ నాయకులు లింగాల నాగేశ్వరరావు గారు మంత్రి తుమ్మల నాగేశ్వరావు గారు , మధు యాస్కి గౌడ్ గారి సమక్షంలో సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు కార్యక్రమంలో కూకట్పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్, మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు హరి వర్ధన్ రెడ్డి, టిపిసిసి ప్రతినిధులు గజ్జి భాస్కర్ యాదవ్, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు జయమ్మ, మాజీ అధ్యక్షురాలు కళ్లెం సుజాత రెడ్డి,కార్పొరేటర్ సుజాత నాయక్, మాజీ కార్పొరేటర్లు వజీర్ ప్రకాష్ గౌడ్ , సామ రమణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఈశ్వరమ్మ యాదవ్, మల్లారపు శాలిని, ప్రేమ్నాథ్ గౌడ్, ఉమా శ్రీనివాస్, నాయకులు జిట్టా సురేందర్ రెడ్డి, కృష్ణ ప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రవికాంత్ గౌడ్, ఆయా డివిజన్ల అధ్యక్షులు కుట్ల నరసింహ యాదవ్, లింగాల కిషోర్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, సదాశివుడు, బుద్ద సత్యనారాయణ, వేణుగోపాల్, సురేందర్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, శశిధర్ రెడ్డి, మల్లారపు శ్రీనివాస్, మంజుల తదితర నాయకులు హాజరయ్యారు.

# కాంగ్రెస్‌కు ఐటీ మరో నోటీసు..

మొదటిపేజీ తరువాయి..

టాపిక్ గా మారింది. అయితే ఇప్పటికే(రెండ్రోజుల క్రితం) రూ. 1,823 కోట్లు చెల్లించాలని కోరుతూ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి వేల కోట్లు చెల్లించాలంటూ నోటీసులు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. 2014-15, 2016-17 సంవత్సరాలకు సంబంధించి రూ. 1,745 కోట్లు చెల్లించాలని ఐటీ శాఖ తమకు నోటీసులు జారీ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు స్పష్టం చేశాయి. మొత్తం రూ. 3,567 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఈ మొత్తాన్ని చెల్లించాలని కోరుతూ మరో నోటీసులు ఇచ్చినట్లు తెలిపింది. 2017-18, 2020-21 సంవత్సరాలకు సంబంధించి వడ్డీతో సహా రూ. 1823 కోట్లు చెల్లించాలని ఐటీ శాఖ స్పష్టం చేసింది. అయితే ఐటీ శాఖ నోటీసులను సవాలు చేస్తూ కాంగ్రెస్ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఐటీ శాఖ చేపట్టిన ఈ విధానాన్ని నిలిపివేయాలని కోరుతూ కాంగ్రెస్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన మరుసటి రోజే నోటీసులు రావడం గమనార్హం. ఈ ప్రక్రియ కోసం అవసరమైన ఆధారాలు తమ వద్ద ఉన్నట్లు ఐటీ శాఖ స్పష్టం చేసింది. దీంతో ఈ విషయంతో జోక్యం చేసుకోలేమని కోర్టు తెలిపింది. ఢిల్లీ హైకోర్టు పిటిషన్ తిరస్కరించడంతో కాంగ్రెస్ సుప్రీం కోర్టును ఆశ్రయించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సార్వత్రిక ఎన్నికల వేళ నిధుల కొరత ఏర్పడిందని ఇప్పటికే హైకోర్టులో దాఖలు చేసిన తన పిటిషన్‌లో కాంగ్రెస్ పేర్కొంది. ఈ మేరకు రేపు అత్యున్నత న్యాయస్థాన్ని ఆశ్రయించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.


పోటీ పరీక్షల ప్రత్యేకం...

# జాతీయ విద్యా విధానం యొక్క విద్యా లక్ష్యాలు 2020: 5ం3ం3ం4

నాంపల్లి, మార్చి,31(ప్రజా జ్యోతి):

1986 జాతీయ విద్యా విధానం స్థానంలో 2020 జూలై 29న నూతన జాతీయ విద్యా విధానాన్ని కేంద్ర మంత్రిమండలి ఆమోదించింది. అందరికీ నాణ్యమైన విద్యను అందించడం ద్వారా సుస్థిరమైన, శక్తివంతమైన, జ్ఞాన నిర్మాణం చేయడం కోసం భవిష్యత్ ను ఊహించి కేంద్రీకృత విద్యా విధానాన్ని రూపొందించడమే 2020 నూతన జాతీయ విద్యా విధానంగా పేర్కొంటారు.

జాతీయ విద్యా విధానం యొక్క విద్యా లక్ష్యాలు: 2020 జాతీయ విద్యా విధానం ప్రధానంగా మూడు విద్య లక్ష్యాలను రూపొందించింది. 1) 21వ శతాబ్దంలో కావలసిన నైపుణ్యాలు పెంపొందించడం, 2) విద్యలో నాణ్యత, సమానత్వం కల్పించడం.




3)రాజ్యాంగ హక్కులు, విధులు, రాజ్యాంగ విలువలపై గౌరవాన్ని కలిగించి సుస్థిరాభివృద్ధి సాధించడం.

విద్యా స్వరూపం: విద్యా స్వరూపంలో 5ం3ం3ం4అనగా 15 సంవత్సరాల నూతన జాతీయ విద్యా విధానాన్ని సూచించింది. 5)ను పునాది దశగా సూచించారు. (3-8 సంవత్సరాల మధ్య) 1,2 తరగతులు, ప్రాథమిక విద్యను పాఠశాల విద్యలో విలీనం. 3)8-11 సంవత్సరాలు వయసు గల పిల్లలు సన్నాహాక దశ 3,4,5 తరగతులుగా పిలిచింది. 3)మధ్యస్థాయి 11-14 సంవత్సరాల వయసుగల పిల్లలు ఆరు, ఏడు, ఎనిమిది తరగతులుగా పిలిచింది. 4)సెకండరీ స్థాయి 14-18 సంవత్సరాలు (9,10,11,12) ఇంటర్మీడియట్ విద్యను సెకండ్ విద్యలో విలీనం చేసింది. నూతన జాతీయ విద్యా విధానం ఇంటర్మీడియట్ విధానాన్ని రద్దుపరిచింది. 2020 నూతన జాతీయ విద్యా విధానం బాలిక సంవత్సరంగా (3-18) నిర్ధారించింది.

ప్రచురణకర్త:
రవీందర్ గాదేపాక, నాంపల్లి..9652700324

# అమెరికా నుంచి వస్తున్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ..!

మొదటిపేజీ తరువాయి..

మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కీలక నిందితుడిగా ఉన్నారు. ఆయన కేంద్రంగా ఈ వ్యవహారం సాగిందనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. సోమవారం ఆయన హైదరాబాద్ వస్తున్నారని తెలుస్తోంది. ప్రభాకర్ రావును ప్రశ్నిస్తే కీలక అంశాలు వెలుగులోకి వస్తాయని పోలీసులు భావిస్తున్నారు. ఆయన వెల్లడించే సమాచారం ఆధారంగా బీఆర్ఎస్ నాయకులు నోటీసులు ఇస్తారని తెలుస్తోంది. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్ ఉన్న సమంయలో రాజకీయ, వ్యాపార ప్రముఖుల ఫోన్లు ట్యాప్ చేయించారని ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే అడిషనల్ ఎస్పీలు తిరుపతన్న, భుజంగరావు ఇప్పటికే అరెస్ట్ అయ్యారు. వారు పోలీసు కస్టడీలో ఉన్నారు. అలాగే టాస్క్ ఫోర్స్ మాజీ ఓఎస్డీ రాధా కిషన్ రావుకు న్యాయస్థానం 14 రోజుల జ్యూడీషియల్ రిమాండ్ విధించింది. రాధా కిషన్ రావు, భుజంగరావు, తిరుపతన్నలను సిట్ అధికారులు ప్రశ్నించారు. ప్రభాకర్ రావు ఎలాంటి ఆదేశాలిచ్చేవారనే వివరాలు సేకరించారు. డీఎస్పీ ప్రణీత్ రావు.. విపక్ష నేతల , ప్రముఖుల ఫోన్లు ట్యాప్ చేసి వ్యక్తిగత విషయాలు తెలుసుకున్నారని ఆరోపణలు వచ్చాయి. వాటిపైనా సిట్ ప్రశ్నించింది. ఫోన్ ట్యాపింగ్ నేపథ్యంలోనే బీఆర్ఎస్ కు చాలా మంది ప్రముఖులు విరాళాలు ఇచ్చారని సిట్అ ధికారులు గుర్తించారు. ప్రభాకర్‌రావు, రాధా కిషన్‌రావుకు చాలా మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు, జ్యువెలరీ షాపుల యజమానులు లంచాలు ఇచ్చారని సిట్ అనుమానాలు వ్యక్తం చేస్తోంది. రాచకొండ ఐటీ సెల్ ఇన్‌స్పెక్టర్ గట్టు మల్లును రాధాకిషన్‌రావుతో కలిపి ఇప్పటికే ప్రశ్నించారు. ఎస్ఐబీ, టాస్క్‌ఫోర్స్‌ల్లో విధులు నిర్వహించిన అధికారులు, సిబ్బందినీ సిట్ విచారిస్తోంది. మొత్తం 47 మంది నుంచి వివరాలు సేకరించింది. రాధాకిషన్ రావు, భుజంగరావు, తిరుపతన్నకు భారీ అక్రమ ఆస్తులు ఉన్నాయని తెలుస్తోంది. ఇప్పటికే ప్రాథమికంగా సిట్ అధికారులు ఆధారాలు సేకరించారని తెలుస్తోంది. ఈ విషయంపై ఏసీబీకి సమాచారం ఇవ్వాలని సిట్ భావిస్తోందని సమాచారం. భుజంగ రావు తన సర్వీసులో అనేక ఆరోపణలు ఎదుర్కొన్నారు. 2013లో రాధా కిషన్‌రావు ఉప్పల్ ఏసీపీగా ఉన్నారు. ఆ సమయంలో యాంజాల్ శ్రీధర్‌రెడ్డి అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ కేసుపైనా సిట్ అధికారులు దృష్టిపెట్టారు. హత్య కేసులో నిందితుడిగా ఉన్న శ్రీధర్ రెడ్డిని రాధాకిషన్ రావు వేధించారని ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే శ్రీధర్ రెడ్డి ఆత్మహత్య చేసుకున్నారని అనుమానాలున్నాయి.



# లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ మ్యాచ్ ఫిక్సింగ్..

మొదటిపేజీ తరువాయి..

ఇది వేదిక అని అన్నారు. మన భిన్నత్వంలో ఏకత్వం ఉంది, అందుకే ఈ ర్యాలీని నిర్వహించాం. దీని కోసం నేను మా భాగస్వాములందరికీ ధన్యవాదాలు. ఈ సమావేశానికి ఒకే ఒక లక్ష్యం ఉంది, అది ప్రతిపక్షాలను ఏకం చేయడమ అని ఖర్గే వెల్లడించారు. ఆమ్ ఆద్మీ పార్టీని బెదిరించేందుకు మోదీ ప్రభుత్వ సంస్థలను వినియోగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీలను, నాయకులను బెదిరించి రాష్ట్రాల్లో బీజేపీ ప్రభుత్వాలను ఏర్పాటు చేసేందుకు ప్రధాని మోదీ సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని ఖర్గే మోదీపై ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ మోదీ లోక్ సభ ఎన్నికల్లో మ్యాచ్ ఫిక్సింగ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన అకౌంట్లను ఫ్రీజ్ చేశారని తెలిపారు. అలాగే నాయకులను అరెస్ట్ చేయడం ద్వారా ఎన్నికల్లో గెలవడానికి చూస్తున్నారని విమర్శించారు. మోదీ ఒక్కరే ఈ నిర్ణయం తీసుకోరు అని.. తన ఐదుగురు ధనిక మిత్రులతో కలిసి ఈ నిర్ణయం తీసుకుంటారని ఫైర్ అయ్యారు.రాజ్యాంగాన్ని కాపడడం కోసమే తాము పోరాటం చేస్తున్నామని అన్నారు. బీజేపీ పాలనలో ధనికులు.. ధనికులు గానే, పేదవారు.. పేదవారిగానే ఉంటున్నారని మండిపడ్డారు. మోదీకి దేశంలో 180 సీట్లు కూడా రావు. మోదీ మాత్రం 400 సీట్లు వస్తాయని ప్రచారం చేస్తున్నారు. ఇది ఓ రకంగా మ్యాచ్ ఫిక్సింగ్ లాంటిదే. ఈడీ, సీబీఐ, ఐటీ వంటి ప్రభుత్వ సంస్థలను మోదీ అడ్డం పెట్టుకున్నారని అన్నారు.మ్యాచ్ ఫిక్సింగ్ లేకుండా బీజేపీ చెబుతున్నా 400 సీట్లు సాధ్యమా..? అని ప్రశ్నించారు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ. 400 సీట్లు సాధించేందుకు ప్రధాని 'అంపైర్లను' ఎంచుకున్నారని ఆరోపించారు. ఈవీఎంలు, మ్యాచ్ ఫిక్సింగ్, సోషల్ మీడియా, మీడియాపై ఒత్తిడి లేకుండా వారు(బీజేపీ) 180 సీట్ల కంటే ఎక్కువ గెలవలేరని అన్నారు. "ప్రస్తుతం ఐపీఎల్ మ్యాచులు జరుగుతున్నాయి. అంపైర్లను ఒత్తిడి చేసి, ఆటగాళ్లను కొనుగోలు చేసి, కెప్టెన్లను బెదిరించి మ్యాచుల గెలవడాన్ని క్రికెట్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ అంటారు. మన ముందు లోక్‌సభ ఎన్నికలు ఉన్నాయి, అంపైర్లను ప్రధాని మోడీ ఎన్నుకున్నారు. మ్యాచ్‌కి ముందే మా జట్టు ఆటగాళ్లను ఇద్దర్ని అరెస్ట్ చేశారు' అని కేజ్రీవాల్, హేమంత్ సోరెన్‌ల గురించి రాహుల్ గాంధీ అన్నారు."కాంగ్రెస్ అతిపెద్ద ప్రతిపక్షం, ఎన్నికల మధ్యలో మా బ్యాంకు ఖాతాలన్నీ మూసివేయబడ్డాయి. మేము ప్రచారాలు నిర్వహించాలి, కార్యకర్తలను రాష్ట్రాలకు పంపాలి, పోస్టరు వేయాలి, కానీ మా బ్యాంకు ఖాతాలన్ని మూసివేయబడ్డాయి. ఇవి ఎలాంటి ఎన్నికలు..?" అని ప్రశ్నించారు. పేదల నుంచి రాజ్యాంగం లాక్కోవడానికి ప్రధాని 3-4 మంది క్రోనీ క్యాపిటలిస్టులు మ్యాచ్ ఫిక్సింగ్ చేస్తున్నారని ఆరోపించారు."ఈ ఎన్నికలు సాధారణం కాదు, దేశాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు పూర్తిస్థాయిలో ఓటేయకపోతే వారి ఫిక్సింగ్ ఫలిస్తుంది. ఇదే జరిగితే రాజ్యాంగం ధ్వంసమవుతుంది. రాజ్యాంగం ప్రజల గొంతుక. ఆ రోజు దేశం అంతమవుతుంది" అని రాహుల్ గాంధీ అన్నారు. 400 సీట్లు వస్తే దేశ రాజ్యాంగాన్ని మారుస్తామని బీజేపీ ఎంపీ ఒకరు చెప్పారని, ఇది వారి ఆలోచన అని బీజేపీని దుయ్యబట్టారు. ఈ సమావేశంలో మాట్లాడిన ప్రియాంక గాంధీ వాద్రా.. ఇండియా కూటమికి 5 ప్రత్యేక డిమాండ్లు ఉన్నాయన్నారు. దేశవ్యాప్తంగా కేజ్రీవాల్ 6 హామీలు అమలు చేస్తాం: సునీతా వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వస్తే కేజ్రీవాల్ తీసుకువచ్చిన ఆరు హామీలను అమలు చేస్తామని సునీతా కేజ్రావాల్ అన్నారు. దేశవ్యాప్తంగా 24 గంటల విద్యుత్, దేశంలో పేదలకు ఉచిత విద్యుత్, ప్రతి గ్రామానికి ప్రభుత్వ పాఠశాల, వైద్య క్లినిక్ లు, స్వామినాథన్ కమిటీ నివేదిక ప్రకారం రైతులకు మద్దతు ధర అందిస్తామని కేజ్రీవాల్ ఇచ్చిన హామీలను ఆమె వెల్లడించారు. 75 ఏళ్లలో ఎన్నిడూ లేని విధంగా ఢిల్లీ ప్రజలు అన్యాయాన్ని ఎదుర్కొంటున్నారని అన్నారు. తాము ఓట్లు అడగడం లేదని నవ భారత నిర్మాణం కోసం 140 కోట్ల మంది భారతీయులను తాము ఆహ్వానిస్తున్నామన్నారు. తాము అధికారంలోకి వస్తే ఢిల్లీని పూర్తి స్థాయి రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం అని తెలిపారు.

# నేడు రైతు సమస్యలపై బండి సంజయ్ దీక్ష

మొదటిపేజీ తరువాయి..

భాగంగా నేడు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో అధికారులకు వినతి పత్రాలు అందజేయనున్నారు. ఎల్లుండి కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ కేంద్రం వద్ద 'రైతు దీక్ష' చేయనున్నారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించే ఈ దీక్షలో బండి సంజయ్ కుమార్ సహా పలువురు బీజేపీ నేతలు పాల్గొంటారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకిచ్చిన హామీల అమలుతోపాటు యుద్ధ ప్రాతిపదికన నష్ట పరిహారం అందజేయాలని, వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వాలనే ప్రధాన డిమాండ్లతో 'బండి' ఉద్యమ సైరన్ ను మోగించారు. దీంతోపాటు ఏప్రిల్ తొలి వారం నుండి వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులు పండించిన ప్రతి వడ్ల గింజను ప్రభుత్వం కొనుగోలు చేయించడంతోపాటు తాలు, తేమ పేరుతో వడ్ల తరుగు లేకుండా రైతుల నుండి పూర్తిస్థాయిలో వడ్లు కొనుగోలు చ్లేయించడమే లక్ష్యంగా బండి సంజయ్ కుమార్ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు.. వడ్ల కల్లాల వద్ద రైతులు పడుతున్న బాధలను, తాలు, తేమ, తరుగు పేరుతో రైతులు ఏ విధంగా నష్టపోతున్నారనే విషయాన్ని ప్రభుత్వానికి తెలియజేసేందుకు అవసరమైతే వడ్ల కల్లాల దగ్గర బండి సంజయ్ బస చేయాలని యోచిస్తున్నారు. దీంతోపాటు వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించేందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ రైతుల పక్షాన ఎల్లుండి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో చేపట్టే 'దీక్ష'కు అన్ని వర్గాలు మద్దతివ్వాలని కోరారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967